తెలంగాణ

# తెలుగు-వెలుగు

తెలుగు జాతీయ దినపత్రిక

ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి :02, సంచిక : 302 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, ఆదివారం ఫిబ్రవరి 09, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur









# ఢిల్లీ పీఠంపై కమలదళం

- ☛ఇక డబుల్ ఇంజిన్ సర్కార్‌కు రంగం సిద్ధం
- ☛ఆప్‌ను ఊడ్చి పారేసిన రాజధాని ఢిల్లీ ప్రజలు
- ☛జైలుకెళ్లిన ఆప్ నేతలంతా ఓటమి
- ☛పర్వేశ్ సింగ్ వర్మ చేతిలో కేజ్రీవాల్ పరాజయం
- ☛చివరి రౌండులో బయటపడ్డ సిఎం అతిషి
- ☛ఖాతా కూడా తెరవని కాంగ్రెస్ పార్టీ



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి8 (తెలంగాణ తెలుగు):** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఘోర పరాజయం పాలైంది. రెండున్నర దశాబ్దాల సుదీర్ఘ విరామం తరవాత బిజెపి అక్కడ అధికారం చేపట్టబోతోంది. అవినతిని ఏద్చేస్తానంటూ గద్దెనెక్కిన ఆప్‌ను ప్రజలు ఊడ్చి అవతల పడేశారు. ఈ నెల 5న జరిగిన ఎన్నికలకు సంబంధించి శనివారం ఓట్ల లెక్కింపు జరిగింది. 70 సీట్లకు గాను బిజెపి మ్యాజిక్ ఫిగర్‌ను దాటి 47 సీట్లలో ఆధిక్యం ప్రదర్శించింది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలే కౌంటింగ్‌లో కనిపించాయి. కాంగ్రెస్ ఎక్కడా ఖాతా తెరవలేదు. పోటీ బిజెపి, ఆప్ మద్యే జరిగినట్లు ఫలితాలు వెల్లడించాయి. మొత్తంగా వివరాలు 2లో

## ఢిల్లీ ప్రజల తీర్పును గౌరవిస్తున్నాం

- •అవినీతిపై తమ పోరాటం కొనసాగుతుందన్న రాహుల్



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి8 (తెలంగాణ తెలుగు):**ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ స్పందించారు. ప్రజల తీర్పును గౌరవిస్తామని చెప్పారు. ఢిల్లీ ప్రజల హక్కులు,అభివృద్ధి కోసం కాంగ్రెస్ పోరాడుతుందన్నారు. ఢిల్లీ కాలుష్యం,ధరల పెరుగుదల, అవినీతిపై తమ పోరాటం కొనసాగుందని ట్వీట్ చేశారు. కాంగ్రెస్ పార్టీ వివరాలు 2లో

## మా రాష్ట్ర నిధులను విడుదల చేయండి

- ☛పెండింగ్‌లో ఉన్న రూ.408.40 కోట్లు చెల్లించండి
- ☛ఆర్థికమంత్రి నిర్మలా సీతారమన్‌కు భట్టి వినతి



**న్యూఢిల్లీ, 8 (తెలంగాణ తెలుగు):** తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులను వెంటనే విడుదల చేయాలని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ను భట్టి విక్రమార్క మర్యాదపూర్వకంగా కలిశారు. కేంద్ర ఆర్థికమంత్రిని ఢిల్లీ సప్దర్ జంగ్ రోడ్డులోని ఆమె అధికారిక నివాసంలో డిప్యూటీ సీఎం కలిశారు. గతంలోనూ ఈ అంశాలకు సంబంధించి కేంద్రానికి రాసిన లేఖలను సైతం నిర్మలా సీతారామన్‌కు అందజేశారు.అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని పలు అంశాలపైనా చర్చ జరిగింది. వివిధ కార్పొరేషన్ల ఋణ పునర్వ్యవస్థీకరణపై ఆర్థిక సంస్థలకు మార్గదర్శకాలు జారీ చేయాల్సిందిగా కేంద్ర మంత్రి నిర్మలా వివరాలు 2లో



## స్థానిక ఎన్నికలకు స్పీడ్ పెంచిన ఎన్నికల సంఘం

- ☛జిల్లాకు పది మంది చొప్పున మాస్టర్ ఆఫ్ ట్రైనర్స్, స్టేట్ రిసోర్స్ పర్సన్‌ల ఎంపిక

**హైదరాబాద్,8 (తెలంగాణ తెలుగు):** స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే క్రమంలో ఎన్నికల సంఘం స్పీడ్‌ను పెంచింది. ఎన్నికల నిర్వహణ కోసం జిల్లాకు పది మంది చొప్పున మాస్టర్ ఆఫ్ ట్రైనర్స్, స్టేట్ రిసోర్స్ పర్సన్‌లను ఎంపిక చేసింది. ఎంపీటీసీ, జెడ్పీటీసీ పంచాయతీ ఎన్నికల్లో పాల్గొనే అధికారులకు రాష్ట్ర ఎన్నికల సంఘం శిక్షణ వివరాలు 2లో

## కాగజ్‌నగర్‌ను మహారాష్ట్రలో కలపాలా?

- ☛బిజెపి ఎమ్మెల్యే వ్యాఖ్యలు దారుణం
- ☛క్షేత్రస్థాయిలో స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి
- ☛ఆర్ఎస్ ప్రవీణ్ కష్టకాలంలో మనతో కలిశారు
- ☛తెలంగాణ భవన్‌లో కాగజ్‌నగర్ కార్యకర్తల భేటీలో కెటిఆర్



**హైదరాబాద్,8 (తెలంగాణ తెలుగు):** సిర్పూర్ కాగజ్ నగర్‌ను మహారాష్ట్రలో కలపమని అక్కడి బీజేపీ ఎమ్మెల్యే సోయిలేకుండా మాట్లాడుతున్నాడని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. కాగజ్ నగర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల మనసులో ఉన్న మాట తనకు అర్థమైందని.. ఇదే విషయాన్ని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పై ఉన్న వ్యతిరేకతను ఉపయోగించుకొని వచ్చే వివరాలు 2లో

## ఠాగూర్ సినిమాను తలదన్నేలా శవాన్నికి మూడు రోజులుగా వైద్యం ...

● మియాపూర్ సిద్ధార్థ న్యూరో హాస్పిటల్ వైద్యులు... ● నాకు ముఖ్యమంత్రి తెలుసు. ఎవరికీ చెప్పకుంటారో చెప్పుకోండి ● సిద్ధార్థ హాస్పిటల్ యాజమాన్యం... ● తమాషాలు చేస్తున్నారా రౌడీలను రప్పిస్తా అంటూ బెదిరింపు








హాస్పిటల్ ఎండి సిద్ధార్థ రెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు, శేరిలింగంపల్లి :** ఠాగూర్ సినిమా దర్శకుడు వి.వి వినాయక్ ప్రైవేటు ఆసు పత్రులలో జరుగుతున్న దోపి డీలను యాజమాన్య నిర్వా హక ము డాక్టర్లు చేస్తున్న వ్యవహా రము ఆనాడే తన చాకచక్యంతో ప్రజలకు కళ్లకు కట్టి నట్లు సినిమాను చూపించాడు కానీ సినిమాల్లో కథ సన్నివేశాలు మామూ లే కదా.. అందరూ వివరాలు 2లో

## అవినీతిని సహించేది లేదన్న ఢిల్లీ ప్రజలు

- ఆప్ ఓటమికి అవినీతే కారణమన్న కిషన్ రెడ్డి





## త్వరలోనే పట్టాలకెక్కనున్న వందేభారత్ స్లీపర్ రైళ్లు

- కసరత్తు చేస్తున్న భారతీయ రైల్వే శాఖ

**న్యూఢిల్లీ,8 (తెలంగాణ తెలుగు):** భారతీయ రైల్వే ప్రతిష్టాత్మకంగా వందే భారత్ రైళ్లను ప్రవేశ ెపెడుతున్నది. ఇప్పటికే పలుమార్గాల్లో సెమీ హైస్పీడ్ రైళ్లు పరుగులుపెడుతున్నాయి. త్వర లోనే వందే భారత్ స్లీపర్ రైలు పట్టా లెక్కించేందుకు రైల్వేశాఖ కసరత్తు చేస్తున్నది. సుదూర ప్రయాణాల్లో విప్లవాత్మక మార్పులను వందే భారత్ స్లీపర్ రైలు తీసుకువస్తుందని రైల్వేశాఖ పేర్కొంది. రీసెర్చ్ డిజైన్ అండ్ స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్ తొలి వందే భారత్ స్లీపర్ ముంబయి- అహ్మదాబాద్ మార్గంలో 540 కిలోమీటర్ల దూరం ట్రయల్ రన్‌ను విజయవంతంగా నిర్వహించింది. 16 కోచ్‌లతో రైలు పరుగులు తీసింది. త్వరలోనే తొలి వందే భారత్ స్లీపర్ రైలును ప్రారంభించేందుకు రైల్వేశాఖ కసరత్తు చేస్తున్నది. ట్రయల్ రన్‌కు సంబంధించిన డేటాను విశ్లేషించిన అనంతరం ఆర్‌డీఎస్ఓ్గ ÷నైల్ ధ్రువీకరణ పత్రం జారీ చేయనున్నది. రైల్వే సేఫ్టీ కమిషనర్ రైలును గరిష్ఠ వేగాన్ని పరిశీలించనున్నారు. ఈ ఏడాది వివరాలు 2లో

## ఢిల్లీ ప్రజల తీర్పును గౌరవిస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

కార్యకర్తలకు, మద్దతుగా నిలిచిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు . 70 అసెంబ్లీ సీట్లున్న ఢిల్లీలో బీజేపీ 48 సీట్లు గెలుచుకోగా..ఆప్ 22 స్థానాలతో సరిపెట్టుకుంది. కాంగ్రెస్ ఒక్క సీ టు కూ డా గెలవలేదు. కాంగ్రెస్ వరుసగా 2015, 2020 , 2025లో జరిగిన మూడు ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలవ లేదు. ఢిల్లీలో ఆప్,కాంగ్రెస్ విడిగా పోటీచేయడం వల్లే ప్రతిప క్షాల ఓట్లు చీలి బీజేపీ గెలిచిందనే చర్చ కూడా జరుగుతోంది. 11 స్థానాల్లో బీజేపీ అభ్యర్థుల ఆధిక్యం కంటే కాంగ్రెస్ అభ్యర్థు లకు ఎక్కువ ఓట్లు వచ్చాయి. దీన్ని బట్టి రెండు పార్టీలు కలిసి పోటీ చేస్తేఫలితం బీజేపీకి వ్యతిరేకంగా ఉండేదనే వాదన వినిపిస్తోంది.

## స్థానిక ఎన్నికలకు స్పీడ్ పెంచిన ఎన్నికల సంఘం

(మొదటి పేజీ తరువాయి)

ఇవ్వనుంది. ఇప్పటికే మాస్టర్ ఆఫ్ ట్రైనర్స్, స్టేట్ రిసోర్స్ పర్సన్‌లకు ఎంసీహెచ్ఆర్డీలో ఎన్నికల సంఘం ట్రైనింగ్ ఇచ్చింది. జిల్లా కలెక్టర్లకు తెలంగాణ ఎలక్షన్ కమిషన్, కీలక ఆదేశాలు జారీ చేసింది. మండల, జిల్లా పరిషత్, పంచాయతీ రిటర్నింగ్ అధికారులను ఫిబ్రవరి 10వ తేదీ లోపు ఎంపిక పూర్తి చేయాలని ఆదేశించింది. పంచాయితీలు, మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికల కోసం ఎంపిక చేసిన రిటర్నింగ్ అధికారులకు ఫిబ్రవరి 12లోపు శిక్షణ పూర్తి కావాలని తెలిపింది. పోలింగ్ ఆఫీసర్స్, అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్లకు ఈ నెల 15లోపు శిక్షణ పూర్తి చేయాలని సూచించింది. పోలింగ్ సిబ్బందికి మాస్టర్ ఆఫ్ ట్రైనర్స్‌తో శిక్షణ పూర్తి చేయాలని తెలంగాణ ఎలక్షన్ కమిషన్ ఆదేశించింది.

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డికి అల్వాల్ పోలీసులు నోటీసులు

**హైదరాబాద్,8 (తెలంగాణ తెలుగు):** మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డికి అల్వాల్ పోలీసులు ఇండియన్ కోడ్ సెక్షన్ 35(3) ప్రకారం శుక్రవారం నోటీసులు జారీ చేశారు. గతేడాది మార్చిలో జీహెచ్ఎంసీ అల్వాల్ సర్కిల్ కార్యాలయంలోకి విధుల నిర్వహణకు డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరెడ్డి వెళ్తుండగా ఎమ్మెల్యే, ఆయన అనుచరులు అడ్డుకుని విధులకు ఆటంకం కలిగించారని డీసీ అల్వాల్ పోలీసులకు 6 మార్చి, 2024లో ఫిర్యాదు చేశారు. డిప్యూటీ కమిషనర్‌పై ఎమ్మెల్యే ఆయన అనుచరులు భౌతికదాడికి ప్రయత్నించడంతో పాటు అసభ్యంగా మాట్లాడారని, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి ఆయన అనుచ రులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డీసీ లిఖిత పూర్వ కంగా పోలీసులను కోరారు. దీంతో దర్యాప్తు చేపట్టిన అల్వాల్ పోలీ సులు ఎమ్మెల్యేతో పాటు మరో ఇద్దరికి నోటీసులను పంపారు.

## అవినీతిని సహించేది లేదన్న ఢిల్లీ ప్రజలు

- ఆప్ ఓటమికి అవినీతే కారణమన్న కిషన్ రెడ్డి



**హైదరాబాద్,ఫిబ్రవరి8 (తెలంగాణ తెలుగు):** అవినీతికి వ్యతిరేకంగా పోరాడుతామని రాజకీయాల్లోకి వచ్చిన ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్.. చివరికి ఆయనే అవినీతికి చిరునామాగా మారి పోయారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. అవినీతిలో మునిగిన కారణంగానే ఢిల్లీ ప్రజలు తిరస్కరించి ఓడించారని అన్నారు. చివరకు లిక్కర్ స్కామ్‌లో కూడా తేలియాడారని అన్నారు. హైదరాబాద్‌లోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అవినీతిలో కూరుకుపోతే ఏం జరుగుతుందో దిల్లీ ఫలితాలు ఉదాహరణ అని పేర్కొన్నారు. 'కేజ్రీవాల్, సిసోదియా లాంటి నేతలను దిల్లీ ప్రజలు ఓడించారు. కాంగ్రెస్ దీనస్థితి చూస్తే అందరికీ జాలి కలుగుతోంది. రాహుల్‌గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్‌కు ఇది ఎన్నో ఓటమో లెక్కపెట్టాలి. దిల్లీలో వరుసగా 3 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ డకౌట్ అయ్యింది. అసలు గెలవాలనే ఆలోచన కాంగ్రెస్‌కు ఎప్పుడూ ఉండదు. మోదీని, భాజపాను ఓడించాలని మాత్రమే రాహుల్‌గాంధీ ఆలోచిస్తారు. రాజ్యాం గం చేతిలో పట్టుకుని తిరగటం కాదు.. రాజ్యాంగ విలువలు పాటించాలి. కేజ్రీవాల్ నాయకత్వంలోనే దిల్లీలో లిక్కర్ స్కామ్ జరిగిందని ప్రజలు నమ్మారు. లిక్కర్ స్కామ్‌పై దిల్లీ ప్రజలు తీర్పు ఇచ్చారు.. ఇక కోర్టు తీర్పు రావాల్సి ఉంది. ఎన్ని ఉచితాలు ఇస్తామన్నా కేజ్రీవాల్‌ను ప్రజలు నమ్మలేదు. జైలు నుంచే పరిపాలన చేసిన కేజ్రీవాల్ డ్రామాలను ప్రజలు తిప్పికొట్టారు. పదేళ్లుగా అభివృద్ధికి నోచుకోని దిల్లీలో ఇకపై అభివృద్ధి జరగనుంది' అని కిషన్‌రెడ్డి అన్నారు. దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపాకు భారీ విజయాన్ని కట్టబెట్టినందుకు అక్కడి ప్రజలకు ఎంపీ ఈటల రాజేందర్ అభినందనలు తెలిపారు. కేజ్రీవాల్ పాలనలో దిల్లీ ప్రజల జీవన ప్రమాణాలు ఏమాత్రం బాగుపడలేదన్నారు. లిక్కర్ స్కామ్‌లో కేజ్రీవాల్ ఇరుక్కుపోయి దిల్లీ ప్రజల పరువు తీశారన్నారు. కేజ్రీవాల్ విధానాలను దిల్లీ ప్రజలు తిరస్కరించారనే దానికి ఈ ఫలితాలే నిదర్శనమన్నారు. కాంగ్రెస్ పార్టీపైన దేశ ప్రజలకు నమ్మకం లేదన్నారు. మోదీ పాలన వల్లే దేశం సమగ్రంగా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. రాబోయే కాలంలో తెలంగాణలో కాషాయ జెండాను ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

# ఠాగూర్ సినిమాను తలదన్నేలా శవాన్నికి మూడు రోజులుగా వైద్యం ...

(మొదటి పేజీ తరువాయి)

అనుకున్నారు కానీ దానిని తలదన్నే విధంగా మియాపూర్ సిద్ధార్థ న్యూరో హాస్పిటల్ యాజమాన్యం సాక్షాత్తుగా మూడు రోజులపాటు చనిపోయిన శవానికే వైద్యం చేయడం ప్రజలను ఆశ్చర్యానికి గురిచేసింది.మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సిద్ధార్థ న్యూరో ఆస్పత్రిలో మరోసారి ఠాగూర్ సినిమాలోని సన్నివేశాలు మైమరిపించే విధంగా ఉంది... మియాపూర్ సిద్ధార్థ న్యూరో హాస్పిటల్ యాజమాన్యం, డాక్టర్ల వైద్యం... న్యూరో సమస్యతో బాధపడుతూ ఆస్పత్రికి వచ్చిన రోగి చనిపోయిన మూడు, రోజుల తర్వాత కూడా వైద్యము చేసి లక్షల్లో బిల్లు కాజేసి చివరికి శవాన్ని అప్పగించారంటూ బాధితులు మదీనగూడ సిద్దార్థ్ న్యూరో ఆస్పత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. కడప జిల్లా నందునూరు గ్రామానికి చెందిన జి. సుహాసిని (26) డిగ్రీ పూర్తిచేసుకుని ఇంటి దగ్గరే ఉండేది. అయితే గత నెల 10వ తేదీన ఆమె కళ్లు తిరిగి పడిపోయింది. వారి బంధువులు వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అక్కడ సరైన వైద్యం అందడం లేదని, పరిస్థితి క్రిటికల్ గా ఉందని చెప్పడంతో వారు అక్కడి డాక్టర్ ను సంప్రదించగా చెన్నైకి కానీ లేదా హైదరాబాద్ కు కానీ తరలించాలని సూచించారు. దాంతో మృతురాలిని నగరంలోని మియాపూర్ సిద్దార్థ్ న్యూరో ఆస్పత్రికి తరలించారు. అప్పటి నుండి సిద్దార్థ్ న్యూరో ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. ఇప్పటి



సీఈవో వెంకటేష్ సిద్ధార్థ హాస్పిటల్

వరకు ఆమెకు వైద్యానికి అయిన రూ.13 లక్షలను బాధితులు ఆస్పత్రికి చెల్లించారు.మరో రూ.5 లక్షలు కట్టాల్సి ఉంది. అయితే శుక్రవారం అర్ధరాత్రి ఆస్పత్రి యాజమాన్యం మృతురాలి బంధువులకు కాల్ చేసి యువతి సీరియస్ గా ఉందని డబ్బులు కట్టి వెంటనే ఇక్కడి నుండి తరలించాలని లేదంటే తామే మాస్క్ తీసేస్తామని హెచ్చరించారు. దీంతో భయపడిన బాధితులు యువతిని అంబులెన్స్ ద్వారా నిమ్స్ ఆస్పత్రికి తరలించేందుకు ప్రయత్నించారు. అయితే అంబులెన్స్ లో పేషెంట్ ను తీసుకువెళ్తుండగా అందులో వెళ్తున్న ఆస్పత్రి అటెండర్ మధ్యలోనే వదిలేసి వెళ్లాడని, అక్కడ మరో వ్యక్తి తమతో పాటు నిమ్స్ ఆస్పత్రికి వచ్చాడని తెలిపారు. ఆస్పత్రికి వెళ్లి డాక్టర్ కు చూపించగా పేషెంట్ చనిపోయిందని అక్కడి డాక్టర్లు తెలిపారు. దీంతో మృతురాలి బంధువులు మృతదేహాన్ని తిరిగి మదీనగూడ సిద్దార్థ్ న్యూరో ఆసుపత్రికి తీసుకువచ్చి తమకు న్యాయం చేయాలంటూ ఆస్పత్రి ఎదుట ఆందోళనకు దిగారు. ఇదే విషయం పై సిద్దార్థ్ న్యూరో ఆస్పత్రి సీఈఓ డాక్టర్ వెంకటేష్ ను వివరణ కోరగా న్యాయపరమైన నోటీసు తీసుకుని వస్తే మాట్లాడుతా లేదంటే మాట్లాడను అంటూ మీడియా ప్రతినిధుల పై చిరుబోరు చేశారు. నా ఛాంబర్ లోకి ఎందుకు వచ్చారు. మీకేం పని ఎవరు రమ్మన్నారు అంటూ దురుసుగా వ్యవహరించారు.సిద్దార్థ్ న్యూరో ఆస్పత్రి సిబ్బంది సైతం తమ పై భౌతిక దాడికి యత్నించారని బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు. మృతురాలి

### చనిపోయిన నా చెలేలుకు 3 రోజులుగా వైద్యం చేశారు: కార్తీక్

గత నెల 11న మా చెల్లి కళ్లు తిరిగి పడిపోతే కడప నుండి ఇక్కడికి తీసుకువచ్చాం. అప్పటి నుండి ఇక్కడ వైద్యం చేపిస్తున్నాం. ఇప్పటికి రూ.13 లక్షలు చెల్లించాం. ప్రతీరోజు కోలుకుంటుందని చెప్పారు. తీరా ఇప్పుడు చనిపోయిందని శవాన్ని అప్పగించారు. మూడు రోజుల క్రితమే చనిపోయినా మాకు ఇప్పటి వరకు చెప్పలేదు. మాకు న్యాయం చేయాలంటూ కుటుంబ సభ్యులు కోరారు.

### ముఖ్యమంత్రి తెలుసు.. అవసరం అయితే రౌడీలను దింపుతా: డాక్టర్ సిద్దార్థ్ రెడ్డి

బాధితుల ఆందోళన పై సిద్దార్థ్ న్యూరో ఆస్పత్రి ఎండీ డాక్టర్ సిద్దార్థ్ రెడ్డి ను మీడియా ప్రతినిధులు సంప్రదించగా ఎవరేం చేసుకుంటారో చేసుకోండి. ఏం రాసుకుంటారు .. రాసుకోండి. నాకు సీఎం తెలుసు ఆయనకు ట్విట్టర్ ( ( ఎక్స్ )చేశా, నేను ఫోన్ కొడితే రాయలసీమ నుండి వందల మంది రౌడీలు దిగుతారు. నా సంగతి మీకు తెలియదు అంటూ మీడియా ప్రతినిధులను సైతం డాక్టర్ సిద్దార్థ్ రెడ్డి బెదిరించారు.

## ఢిల్లీ పీఠంపై కమలదళం

(మొదటి పేజీ తరువాయి)

డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పడబోతోంది. ఫలితాలపై బిజెపి హర్షం వ్యక్తం చేయగా, ప్రజల తీర్పును స్వాగతిస్తున్నట్లు అరవింద్ కేజ్రీవాల్ప్రకటించారు. ఇకపోతే ఫలితాల తీరును గమనిస్తే..ముఖ్యంగా ఢిల్లీ లిక్కర్ స్కామ్ ఎఫెక్ట్ ఈ ఎన్నికల్లో స్పష్టంగా కనిపించింది. ఆప్ కీలక నేతలంతా ఒక్కొక్కరుగా ఓటమి పాలయ్యారు. ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ సహా మనీష్ సిసోడియా, సత్యేందర్ జైన్, సోమనాథ్ భారతి వంటి కీలక నేతలు ఓడిపోయారు. లిక్కర్ స్కామ్‌లో జైలుకెళ్లిని కేజ్రీవాల్, సిసోడియా, సత్యేందర్ జైన్ ఓడిపోవడం గమనార్హం. సాధారణంగా జైలుకు వెళ్లి వచ్చిన ఏ నాయకుడికైనా సానుభూతి వస్తుంది, అయితే ఢిల్లీ ఓటర్లు మాత్రం లిక్కర్ స్కామ్‌లో వీరి హస్తం ఉందని భావించినట్లు ఉన్నారు. అందుకే ముగ్గురిని కూడా చావుదెబ్బ తీశారు. తనను కావాలనే బీజేపీ టార్గెట్ చేస్తోందని కేజ్రీవాల్ పదేపదే ఆరోపించినప్పటికీ ఢిల్లీ ఓటర్లు నమ్మలేదు. లిక్కర్ స్కామ్‌కి తోడు శీష్ మహల్, ప్రభుత్వ వ్యతిరేకత, మధ్య తరగతి వర్గాలు బీజేపీ వైపు వెళ్లడం ఇవన్నీ ఆప్ ఓటమికి కారణమని చెప్పవచ్చు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌ని విచారిస్తున్న సీబీఐ, ఈడీలు ఈ కేసులో ఆప్ నేతల్ని అరెస్ట్ చేశారు. బెయిల్‌పై బయటకు వచ్చిన కేజ్రీవాల్ తన పదవికి రాజీనామా చేసి, అతిశీ మార్లెనాకు ఢిల్లీ పగ్గాలు అప్పగించి, అనధికార సీఎంగా పనిచేశారనే వాదనలు ఉన్నాయి. అయితే, తన నిజాయితీని ఢిల్లీ ప్రజలు నమ్ముతారని, మళ్లీ తననే అధికారంలోకి తీసుకువస్తారని కేజ్రీవాల్ భావించారు. తన నిజాయితీకి అసెంబ్లీ ఎన్నికలు రెఫరెండం అని, తనను కాపాడే బాధ్యత ఢిల్లీ ఓటర్లదే అని సెంటిమెంట్ కామెంట్స్ చేశారు. అయినా కూడా జైలుకు వెళ్లి వచ్చిన ముగ్గురు నేతలకు ఓటమి తప్పలేదు. ఇకపోతే కేజ్రీవాల్‌ను మాజీ సిఎం సాహిబ్‌సింగ్ వర్మ కుమారుడు బీజేపీ అభ్యర్థి పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ ఓడించి సంచలనం సృష్టించారు. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను నిజం చేస్తూ అసెంబ్లీ ఎన్నికల్లో దిల్లీ ఓటర్లు భాజపాకు పట్టం కట్టారు. ఘన విజయాన్ని అందించారు. కమలదళం హోరులో.. గత మూడు పర్యాయాలు అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ కొట్టుకుపోయింది. శనివారం వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో భాజపా మ్యాజిక్ ఫిగర్ (36)ను దాటి 43 స్థానాల్లో విజయం సాధించింది. మరో 5 చోట్ల ఆధిక్యంలో కొనసాగుతోంది. అంటే 48 స్థానాల్లో కమలం హవా కనబర్చింది. వరుసగా నాలుగోసారి అధికారంలోకి రావాలనుకున్న ఆమ్ ఆద్మీ పార్టీ ఆశలకు భాజపా గండికొట్టింది. అంతేకాదు.. ఆప్ అధినేత కేజ్రీవాల్ సహా పలువురు పార్టీ పెద్దలకూ ఓటమి తప్పలేదు. ఫలితాల్లో ఆప్ 19 చోట్ల విజయం సాధించింది. మరో 3 చోట్ల ఆధిక్యంలో కొనసాగుతోంది. మొత్తంగా 22 స్థానాలకు పరిమితమైంది. ఇక, కాంగ్రెస్ ఈ ఎన్నికల్లోనూ ఏ మాత్రం ప్రభావం చూపించలేక పోయింది. కనీసం ఒక్క స్థానంలోనూ ఆధిక్యం సాధించలేకపోయింది. దిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆప్ జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్ న్యూదిల్లీ స్థానం నుంచి ఓటమి చవిచూశారు. భాజపా అభ్యర్థి పర్వేశ్ వర్మ చేతిలో 4,089 ఓట్ల తేడాతో పరాజయం పాలయ్యారు. ఇదే స్థానంలో పోటీ చేసిన మాజీ సీఎం షీలా దీక్షిత్ తనయుడు సందీప్ దీక్షిత్‌కు 4,568 ఓట్లు రావడం గమనార్హం. దిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి, ఆప్ సీనియర్ నేత మనీశ్ సిసోదియా జంగ్‌పురాలో విజయం దక్కలేదు. తన సమీప భాజపా అభ్యర్థి తర్వీందర్ సింగ్ చేతిలో కేవలం 675 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. దిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ.. కాల్‌కాజీ నియోజకవర్గం నుంచి విజయం సాధించారు. ఆది నుంచి వెనుకంజలో ఉన్న ఆమె చివరి రౌండ్లలో అనూహ్యంగా పుంజుకున్నారు. భాజపా అభ్యర్థి రమేశ్ బిధూరిపై 3,521 ఓట్ల తేడాతో గెలుపొందారు. ఆప్ సీనియర్ నేత సత్యేంద్ర జైన్ షాకూరి బస్తీలో ఓటమిపాలయ్యారు. ఇక్కడ భాజపా అభ్యర్థి కర్నాల్ సింగ్ 20,998 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. ఆప్ నేత సౌరభ్ భరద్వాజ్ గ్రేటర్ కైలాష్ స్థానంలో పరాజయం పాలయ్యారు. ఈ స్థానంలో భాజపా నాయకురాలు శిఖా రాయ్ 3,188 ఓట్ల తేడాతో నెగ్గారు. బిజ్వాసన్ నియోజకవర్గం నుంచి భాజపా నేత కైలాశ్ గెహ్లోత్ విజయం సాధించారు. తన సమీప ఆప్ అభ్యర్థి సురేందర్ భరద్వాజ్‌పై 9,833 ఓట్లతో గెలుపొందారు. భాజపా నేత అర్విందర్ సింగ్ లవ్లీ గాంధీ నగర్‌లో విజయం సాధించారు. ఆప్ అభ్యర్థిపై 12,748 ఓట్ల మెజార్టీతో నెగ్గారు.


## మా రాష్ట్ర నిధులను విడుదల చేయండి

(మొదటి పేజీ తరువాయి)

సీతారామన్‌ని భట్టి కోరారు. తెలంగాణ ప్రభుత్వానికి ఏపీ ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.408.40 కోట్లు తిరిగి చెల్లించేలా పనులు వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 విభాగం 94(2) ప్రకారం, వెనకబాటు జిల్లాల కోసం తెలంగాణకు ప్రత్యేక సహాయ నిధి విడుదల చేయాలని భట్టి కోరారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014లోని విభాగం 56(2) ప్రకారం, రూ.208.24 కోట్లు తెలంగాణకు తిరిగి చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ పవర్ ÷నాన్స్ కార్పొరేషన్ నుంచి తెలంగాణ పవర్ ÷నాన్స్ కార్పొరేషన్‌కు కేటాయించిన అదనపు బాధ్యత మేరకు రావాల్సిన మొత్తానికి సంబంధించిన అంశంపైనా చర్చ సాగింది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 కింద నిధుల బదిలీ కోరుతూ కేంద్రమంత్రికి డిప్యూటీ సీఎం విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పవర్ యుటిలిటీల మధ్య పెండింగ్‌లో ఉన్న బకాయిల పరిష్కారం చేయాలని కోరారు. 2014-15 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్రం నుంచి ప్రాయోజిత పథకాల నిధుల విడుదలలో జరిగిన కేటాయింపు పొరపాటును సరిచేయాలని విజ్ఞప్తి చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెంట స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్, ఎంపీలు మల్లు రవి, చామల, బలరాం నాయక్ తదితరులు ఉన్నారు.

## త్వరలోనే పట్టాలకెక్కనున్న వందేభారత్ స్లీపర్ రైళ్లు

(మొదటి పేజీ తరువాయి)



జనవరి తొలివారం రైలు కోటాలో 30-40 కిలోమీటర్ల స్వల్ప దూరంలో ట్రయల్ రన్ నిర్వహించారు. ఈ సమయంలో రైలు 180 కిలోమీటర్ల వేగంతో దూసుకుని వెళ్లింది. వందే భారత్ స్లీపర్ రైళ్లు రాబోయే కాలంలో రాత్రి ప్రయాణాన్ని పునర్నిర్వహించబోతున్నాయని మంత్రిత్వ శాఖ పేర్కొంది. ప్రోటోటైప్ విజయవంతమైన ట్రయల్ రన్ పూర్తి చేసిందని మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ ఏడాది మరో తొమ్మిది వందే భారత్ ట్రైన్ సెట్స్‌ను ఉత్పత్తి చేయాలని రైల్వేశాఖ భావిస్తుంది. ఏప్రిల్, డిసెంబర్ మధ్య ఐసీఎఫ్ డెలివరీ చేయనున్నది. ఈ రైలులో మూడు కేటగిరిలు అందుబాటులో ఉంటాయి. ఇందులో ఏపీ ఫస్ట్ క్లాస్, సెకండ్ క్లాస్ ఏసీ, ఏసీ త్రీ టైర్ అందుబాటులో ఉంటాయి. మొత్తం 1,128 బెర్తులు ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయి. గత నెలలో భారతీయ రైల్వేశాఖ 24 వందే భారత్ స్లీపర్ రైలు 50 రేకుల కోసం ఆర్డర్ వచ్చింది. రాబోయే రెండేళ్లలో సిద్ధమయ్యే అవకాశం ఉంది. 2026-27 సంవత్సరంలో 24 సెట్స్ ఉత్పత్తి కానున్నాయి. ఇది రైల్వే టెక్నాలజీలో భారత్ స్వావలంభనను మరింత బలోపేతం చేస్తుందని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

## కాగజ్‌నగర్‌ను మహారాష్ట్రలో కలపాలా?

(మొదటి పేజీ తరువాయి)

స్థానిక సంస్థలు ఎన్నికల్లో ఆ పార్టీని ఓడించాలని పిలుపుని చ్చారు. బీఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్క కార్యకర్త శక్తివంచన లేకుండా పనిచేయా లన్నారు. ప్రతిపక్షంలో ఉన్న మనపార్టీతో కలిసి నడిచేందుకు ముందుకు వచ్చిన నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అని కేటీఆర్ అన్నారు. తెలంగాణ సమాజం గురించి.. తెలంగాణ అభివృద్ధి గురించి భవిష్యత్తు తెలంగాణ గురించి ప్రవీణ్ కుమార్ ఆలోచనలు నా ఆలోచనలు దాదాపు ఒకే రకంగా ఉన్నాయని తెలిపారు. సిర్పూర్ కాగజ్ నగర్‌తో తనకు వ్యక్తిగతంగా అనుబంధం ఉన్నదని కేటీఆర్ తెలిపారు. 2006 నుంచి 2009 వరకు అక్కడ పార్టీ బలోపేతం కోసం పని చేశానని గుర్తుచేశారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో శనివారం జరిగిన సిర్పూర్ కాగజ్‌నగర్ బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశం కోసం 400 కిలోమీటర్లు ప్రయాణం చేసి వచ్చిన పార్టీ కార్యకర్తలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని తెలిపారు. అధికారం లేకున్నా.. అర్ధ రూపాయి డబ్బులు ఇవ్వకున్నా.. కేసీఆర్ మీద ప్రేమతో 400 కిలోమీటర్లు ప్రయాణించి హైదరాబాద్ వచ్చిన ప్రతి ఒక్క సోదర సోదరీమణునికి ఏమిచ్చి రుణం తీర్చుకోగలుగుతామని అన్నారు. అందరికీ వెలుగునిచ్చే సూర్యుడు కూడా అప్పుడప్పుడు మబ్బుల చాటుకు వెళ్లొస్తాడని.. అలాగే కేసీఆర్ కూడా ప్రజల ఆశీర్వాదంతో తిరిగి అధికారంలోకి వస్తారని ధీమా వ్యక్తం చేశారు. సిర్పూర్ కాగజ్ నగర్‌తో తనకు వ్యక్తిగతంగా అనుబంధం ఉన్నదని కేటీఆర్ తెలిపారు. 2006 నుంచి 2009 వరకు అక్కడ పార్టీ బలోపేతం కోసం పని చేశానని గుర్తుచేశారు. 2009లో శాసనసభ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా పది సీట్లు మాత్రమే గెలిచినా సిర్పూర్ కాగజ్ నగర్ లో కూడా గులాబీ జెండా ఎగిరిందని అన్నారు. కాగజ్ నగర్ లో ఉన్న ప్రత్యేకమైన ప్రేమతో అక్కడ ఉన్న ఏకైక పరిశ్రమ కాగజ్‌నగర్ పేపర్ మిల్లును తెరిపించేందుకు అన్ని రకాలుగా ప్రయత్నం చేశానని చెప్పారు. పేపర్ మిల్లును ఓపెన్ చేసేందుకు ముంబై, కలకత్తా వంటి అనేక ప్రాంతాల్లో పర్యటించి అనేక కంపెనీలను కలిసి జేకేతో మాట్లాడి పేపర్ మిల్లును తిరిగి ఓపెన్ చేయించానని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్న మన పార్టీతో కలిసి నడిచేందుకు ముందుకు వచ్చిన నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అని కేటీఆర్ అన్నారు. తెలంగాణ సమాజం గురించి.. తెలంగాణ అభివృద్ధి గురించి భవిష్యత్తు తెలంగాణ గురించి ప్రవీణ్ కుమార్ గారి ఆలోచనలు నా ఆలోచనలు దాదాపు ఒకే రకంగా ఉన్నాయని తెలిపారు. అధికారంలో ఉన్న రేవంత్ రెడ్డి ఇచ్చిన అనేక అవకాశాలను, పదవులను వదులుకొని బహుజన అభివృద్ధి కోసం మన పార్టీలో ఆయన చేరారని పేర్కొన్నారు. కేసీఆర్‌తోనే బహుజనుల అభివృద్ధి జరుగుతుందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నమ్మారని అన్నారు.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో సిర్పూర్ కాగజ్ నగర్ కార్యకర్తలు పనిచేసి అద్భుతమైన ఫలితాలను సాధించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. కాగజ్ నగర్ లో కమిట్మెంట్ ఉన్న నాయకులు చాలామంది ఉన్నారని తెలిపారు. కాగజ్ నగర్ నియోజకవర్గంలో ఉన్న ఏడు మండలాల్లో గులాబీ జెండా ఎగరాలని ధీమా వ్యక్తం చేశారు.

# శేరిలింగంపల్లి జర్నలిస్టుల ఇళ్ల కోసం కేటాయించిన భూమిని పరిశీలించిన జర్నలిస్టు నాయకులు

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి:** శేరిలింగంపల్లి మండల పరిధిలోని జర్నలిస్టుల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం కేటాయించిన భూమిని శనివారం టీయూడబ్ల్యూజే శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టు నాయకులు పరిశీలించారు. జర్నలిస్టులకు కేటాయించిన ఇంటి స్థలంలో కొంతమంది అక్రమంగా ప్రవేశించి గది నిర్మాణం చేపడుతున్నారని తెలుసుకున్న జర్నలిస్టు నాయకులు శనివారం సదరు భూమిని పరిశీలించారు. శేరిలింగంపల్లి మండల పరిధిలో దశాబ్దాలుగా పనిచేస్తున్న జర్నలిస్టుల సొంతింటి కలను సాకారం చేసేందుకు శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ గారి కృషితో చందానగర్ లోని సర్వే నెంబరు 174 లో ఒక ఎకరా స్థలాన్ని గతంలోనే ప్రభుత్వం కేటాయించిన విషయం తెలిసిందే. నియోజకవర్గ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ చేతుల మీదుగా సదరు స్థలంలో జర్నలిస్టులు ఏడాది క్రితం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కాగా శుక్రవారం ఓ వ్యక్తి సదరు స్థలంలోకి అక్రమంగా ప్రవేశించి గదినిర్మానం చేపడుతున్నాడని తెలుసుకున్న టియుడబ్ల్యూజే రాష్ట్ర, జిల్లా,ప్రెస్ క్లబ్ నాయకులు వెనువెంటనే స్పందించి రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసి పనులను నిలుపుదల చేయించారు. ఈ మేరకు శనివారం





ఉదయం స్థానికంగా పర్యటించి జర్నలిస్టుల ఇంటి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ సంకల్పంతో సంవత్సరం క్రితమే జర్నలిస్టుల ఇంటి స్థలాల కోసం చందానగర్ సర్వేనెంబర్ 174లో 1 ఎకరా స్థలాన్ని ప్రభుత్వం కేటాయించిందన్నారు. సదరు స్థలం చుట్టూ ఫెన్సింగ్, మట్టి ఫిల్లింగ్ పనులను సోమవారం నుండి అధికారికంగా చేపడుతామని తెలిపారు. ఈ విషయమై సంబంధిత అన్ని శాఖల అధికారులతో మాట్లాడినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి పైళ్ళ విఠల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సాగర్, సీనియర్ జర్నలిస్టు నాయకులు శ్రీనివాస్ గౌడ్, అశోక్ యాదవ్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మెట్టు జగన్ రెడ్డి, కోశాధికారి లక్ష్మీనారాయణ, టెంజు గౌరవ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, టెంజు అధ్యక్షుడు పి. సాగర్ గౌడ్, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు ఎండి.ఖదీర్,జర్నలిస్టులు సురేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.





## నూతన వధూవరులను ఆశీర్వదించిన సిఎం

**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** హైదరాబాద్ జూబ్లీహిల్స్ జె ఆర్ సి కన్వెన్షన్ హాల్ లో జరిగిన అనపర్తి (ఏపీ) ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతుల కుమారుడు యువనేత, నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మనోజ్ రెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త ఆవుల శ్రీగిరి ప్రకాశ్ రెడ్డి సుమ దంపతుల కుమార్తె సుమేఘ రెడ్డి వివాహ వేడుకకు సిఎం నారా చంద్రబాబు నాయుడు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. శనివారం మనోజ్ రెడ్డి సుమేఘరెడ్డి వివాహం బంధుమిత్రులు, అతిరథ మహారథుల రాక మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పారిశ్రామిక వేత్తలు మనోజ్ రెడ్డి సుమేఘరెడ్డి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎంపీడీవో వెంకయ్య గౌడ్



**శంకర్‌పల్లి తెలుగు వెలుగు ఫిబ్రవరి 8:** గ్రామపంచాయతీ, ఎంపీటీసీల ఎన్నికల నేపథ్యంలో శంకర్‌పల్లి మండల పరిధిలోని గోపులారం, పిల్లిగుండ్ల, దొంతాన్ పల్లి, మహారాజ్ పేట్ గ్రామాలలో గల పోలింగ్ కేంద్రాలను శనివారం మండల అభివృద్ధి అధికారి వెంకయ్య గౌడ్ పరిశీలించారు. అనంతరం పోలింగ్ స్టేషన్లలో అందుబాటులో ఉన్న వసతులను ఎంపీడీవో తనిఖీ చేశారు. మండల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రైవర్‌కు ఆర్థిక సహాయం అందించిన తోటి డ్రైవర్లు..



**తెలుగు వెలుగు జగిత్యాల ఆర్సి:** జగిత్యాల పట్టణం లోని ప్రైవేట్ స్కూల్ వ్యాన్ డ్రైవర్ రామ్ నారాయణ గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండగా విషయం తెలుసుకున్న జగిత్యాల జిల్లా డ్రైవర్ అసోసియేషన్ సభ్యులు శనివారం అతనికి 3000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ వ్యాన్ డ్రైవర్స్,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూల్ వ్యాన్ డ్రైవర్స్ పట్టణ అధ్యక్షులుగా శ్రీనివాస్

**తెలుగు వెలుగు జగిత్యాల ఆర్సి:** జగిత్యాల ప్రైవేట్ స్కూల్ వ్యాన్ డ్రైవర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎండి రియాజ్ ఆదేశాల మేరకు జగిత్యాల వ్యాన్ డ్రైవర్స్ ఆధ్వర్యంలో శనివారం ఎలక్షన్ నిర్వహించారు. టౌన్ అధ్యక్షులుగా గోవర్ధన శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా అనిల్,సెక్రెటరీ మసీదు సుధాకర్,క్యాషియర్ వెంకటస్వామి, ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ వ్యాన్ డ్రైవర్ అసోసియేషన్ జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ బిరుదుల శ్రీనివాస్, నరేష్, వ్యాన్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా శ్రీ శ్రీ రామలింగ చౌడేశ్వరి మందిరం వార్షికోత్సవం

- పాల్గొన్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** ఘనంగా శ్రీ రామలింగ చౌడేశ్వరి మందిరం 26వ వార్షికోత్సవం పాల్గొన్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సదాశివపేట పట్టణం హట్కర్ పేట లో వెలసిన శ్రీ రామలింగ చౌడేశ్వరి మందిరం 26 వార్షికోత్సవం సందర్భంగా ఉదయం సమాజ సభ్యుల ఆధ్వర్యంలో గోపూజ ధ్వజారోహణం , మరియు పట్టణ పుర వీధుల గుండా అమ్మవారి ఆభరణాల ఊరేగింపు తో పాటు మహిళలచే కళాశాల ఊరేగింపు నిర్వహించారు తదనంతరం తంగడపల్లి ఆశ్రమ అప్పగారు శ్రీ శ్రీ శివాయోగి శివాచారుల పాదపూజ నిర్వహించారు ఈ కార్యక్రమానికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్న ప్రసాదం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## కమలానిదే హస్తినా ...

- ఆమ్ ఆద్మీ పార్టీ వ్యతిరేక పాలనకు చరమగీతం పాడారు: రాష్ట్ర బిజెపి ఓబీసీ లీగల్ సెల్ కన్వీనర్ చేదురుమిల్లి శ్రీనివాస్ గౌడ్



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ఢిల్లీ ఓటర్స్ దేశంలో మరోసారి ప్రధాని మోదీ పాలనకు మద్దతు తెలిపారని ఢిల్లీలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అత్యధిక సీట్లలో గెలుపొందడం శుభ పరిణామం అని తెలంగాణ రాష్ట్ర బిజెపి ఓబీసీ లీగల్ సెల్ కన్వీనర్ చేదురుమిల్లి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. ఢిల్లీలో జరిగిన ఎన్నికల్లో బిజెపి మ్యాజిక్ ఫిగర్ ను దాటి అత్యధిక స్థానాల్లో గెలుపొందడం పట్ల శ్రీనివాస్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి పట్ల ప్రజలు మొగ్గు చూపుతున్నారని ఇటీవల కొన్ని రాష్ట్రాల్లో జరిగిన ఫలితాలు ఎందుకు నిదర్శనం అన్నారు. రాబోయే రోజుల్లో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో మరియుతర్వాత వచ్చే అసెంబ్లీ ఎలక్షన్లో భారతీయ జనతా పార్టీ అత్యధిక మెజార్టీతో గెలిచి గ్రేటర్ పీటం మరియు తెలంగాణ లో డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పాటు తధ్యం అని జోష్యం చెప్పారు. లిక్కర్ స్కామ్ లు మరియు ఎన్నికల్లో ప్రజా వ్యతిరేక విధానాలను అమలుపరిచిన క్రేజీ వాల్ నీ ఒంటెద్దు పోకడలు ఎప్పుడు పోకూడదనిదీనికి వ్యతిరేకంగా తమ ఓటు హక్కు ద్వారా ఢిల్లీ ప్రజలు క్రేజీ వాళ్ళకి మంచిగా బుద్ధి చెప్పారని పేర్కొన్నారు.

## గాజు గ్లాసు గుర్తుకి ఉత్తర్వులు జారీ చేసిన శుభవేళ జనశ్రేణుల సంబరాలు...

- మిఠాయిలు పంచిన జనసేన పార్టీ నాయకుడు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** జనసేన పార్టీ గాజు గ్లాసు గుర్తు తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల సంఘం గుర్తింపునిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన శుభ సందర్భంగా కెపిహెచ్బి కాలనీ 5వ ఫేస్ జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమారు కష్టపడి పని చేసిన జనసేన కార్యకర్తలకు ,వీర మహిళలకి, నాయకులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ మిఠాయిలు పంచి సంబరంలో పాల్గొన్నారు. జన సైనికులకు మరియు వీర మహిళలకు జనసేన పార్టీ సిద్ధాంతాలను,గాజు గ్లాస్ గుర్తుని ప్రజలలోకి తీసుకువెళ్లాలని ప్రేమ కుమార్ సూచనలు ఇచ్చారు.

## ఘనంగా బిఆర్ఎస్ నాయకులు వలవల నాయుడు పుట్టినరోజు వేడుకలు...

- శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కెపిహెచ్బి కాలనీకి చెందిన బీఆర్ఎస్ నాయకుడు వలవల నాయుడు పుట్టినరోజు వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. తన జన్మదినాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వలవల నాయుడును శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ పార్టీకి అంకితభావంతో పనిచేసే వలవల నాయుడు మరిన్ని జన్మదినోత్సవాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ కోఆర్డినేటర్ సతీష్ అరోరా,నాయకులు పవన్ కుమార్ ,పాతూరు గోపి, జున్ను సాయి శ్రీనివాస్, శ్రీ పాల్ తదితరులు వల వలనాయుడు కు జన్మదిన శుభాకాంక్షలు తెలియ చేశారు.

## ఢిల్లీ ప్రజలు అభివృద్ధికే పట్టం కట్టారు: మాధవరం కాంతారావు



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ఢిల్లీలో జరిగిన తాజా ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధికే పట్టం కట్టారని భారతీయ జనతా పార్టీ కూకట్పల్లి అసెంబ్లీ ఇంచార్జ్ శ్రీ మాధవరం కాంతారావు అన్నారు. శనివారం అసెంబ్లీ పరిధిలోని బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు వినోద్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన భాజపా విజయోత్సవ సంబరాలకు మాధవరం కాంతారావు ముఖ్య అతిథిగా హాజరై పార్టీ శ్రేణులతో కలిసి బాణాసంచా పేల్చి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఎగ్జిట్ పోల్స్ చెప్పినట్లే జరిగింద నీ ఫలితాల్లో బీజేపీ అతిపెద్ద విజయం సాధించిందన్నారు. ప్రజాస్వామ్యంలో అవినీతికి స్థానం లేదన్నది మరోసారి రుజువైందనీ దేశమే ముందు' అనే వారితో తప్ప 'కుర్చీయే ముందు' అనే వారిని ఓటర్లు నమ్మరని తేలిపోయిందన్నారు. ఢిల్లీ లిక్కర్ సంబంధం తోనే అక్కడ ఆప్ ఇక్కడ తెలంగాణలో బీఆర్ఎస్ ఓడిపోయిందని తెలిపారు. విద్యావంతులు, మేధావులు ఆలోచించి వోటు వేసారని ఇక కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు కూడా దక్కకపోవడం ప్రజలకు ఆ పార్టీ పట్ల ఉన్న నమ్మకాన్ని తెలియజేస్తుందని ఎద్దేవా చేశారు. దేశ రాజధానిలో ఇరవై ఏడేళ్ల తర్వాత బిజెపి అధికారంలోకి రావడం పార్టీ శ్రేణులకు ఉత్సాహం నింపిందని, రానున్న గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో బిజెపి సత్తా చాటుతుందని, అదేవిధంగా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లోనూ బిజెపి అధికారంలోకి ఖచ్చితంగా వస్తుందని ఈ సందర్భంగా కాంతారావు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి శ్రేణులు భగవంత్ రెడ్డి సోమశేఖర్ రెడ్డి సత్యనారాయణ అనీల్ కోటేశ్వరరావు, రాము, బాలనారాయణ, సంతోష్, సూరిబాబు, ప్రేమ్ కుమార్, అర్జున్, లహరి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ డిఫీట్, కేసీఆర్ రిఫీట్ : సంగారెడ్డి ఎమ్మెల్యే బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు చింత ప్రభాకర్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాట్లాడిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్ాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత మొదలైంది...కాంగ్రెస్ ఇచ్చిన గ్యారెంటీలు అమలు చేసి స్థానిక సంస్థల ఎన్నికలకు పోవాలి. ..తెలంగాణలో హామీలు అమలు చేయకుండా ఇతర రాష్ట్రాల్లో ప్రచారం చేసుకున్నంత మాత్రనా ఓట్లు పడవు.. ఢిల్లీ ఫలితాల్లో కాంగ్రెస్ కు గుండు సున్న. ెలంగాణలో కూడా కాంగ్రెస్ పాలనాలపై ప్రజలు గుస్సామీద ఉన్నారు... గ్యారంటీలు అమలు చేయకుంటే కాంగ్రెస్ పార్టీని నిలదీసుదు ఖాయం.మాట తప్పుడు మడమ తిప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటు... రైతు రుణమాఫీపై ఇప్పటి ప్రభుత్వానికి స్పష్టత లేదు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు ప్రజల తరుపున పోరాటం చేస్తాం



## రాష్ట్ర కౌన్సిల్ సమావేశం విజయవంతం చేయండి: ఎఐఎఫ్టియు

**గోదావరిఖని:** ఈనెల 23న గోదావరిఖనిలో జరుగు ఏఐఎఫ్టియు రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. శనివారం జిడికె 11 ఇంక్లైన్, ఒసిపి5, ఏరియా వర్క్ షాప్, ఏరియా హాస్పిటల్ బొగ్గు బావులు డిపార్ట్మెంట్ లలోనిసంఘటిత అసంఘటిత కార్మికులను కలిసి కార్మిక, కర్షక, ఐక్యత సాధించి కార్పొరేటీకరణ, కాంట్రాక్టు కరణదోపిడిపై కార్మిక సమస్యల పైన జరగబోయే ఎఐఎఫ్టియు రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను విజయవంతం చేయాలని అరుణోదయ సాంస్కృతిక కళాకారులతో ఆటపాటతో గేట్ మీటింగ్ నిర్వహించారు. నాయకులు. ఎం రాయమల్లు, జి రాములు, బి యాకన్న, టి రత్నకుమార్, రామస్వామి, అరుణోదయ సాంస్కృతిక రాష్ట్ర నాయకులు పల్లె లింగయ్య, జనగాం చిన్నయ్య, సిహెచ్. యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందచేత



**ధర్మసాగర్:** హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన మాచర్ల రాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించాడు. కాగా శనివారం అతని కుటుంబ సభ్యులను రామన్న యువసేన సభ్యులు పరామర్శించి రూ. 5వేలు సహాయంగా అందించారు.రామన్న యువసేన అధ్యక్షుడు ఇందిరమ్మ కమిటీ సభ్యులు గంటే కృష్ణ, మాజీ పీఏసీఎస్ డైరెక్టర్ మడికంటి రాజయ్య, దిడ్డి సదానందం, ముప్పారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎస్ఎంసి చైర్మన్ కోతి సాంబరాజు, ముప్పారం గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యుడు కొరిమి సతీష్ కాంగ్రెస్ నాయకులు విజయ్, జైపాల్, విజయ్ చందర్ తదితరులు పాల్గొన్నారు

## ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని డిమాండ్: ఆసిఫాబాద్ డిపో జేఏసీ



**ఆసిఫాబాద్:** ఆసిఫాబాద్ లో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని కోరుతూ, ఆర్టీసీ డిపో జేఏసీ చైర్మన్ టి. దివాకర్ కార్మికులతో కలిసి వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆర్టీసీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న పీఆర్‌సీని వెంటనే చెల్లించాలని, సిసిఎస్ డబ్బులను కేటాయించి ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.తమ సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించిన ఆయన, ఈనెల 9 నుంచి లేదా ఆ తరువాత జరిగే నిరవధిక సమ్మెను విజయవంతం చేయాలని కార్మికులను కోరారు.లక్ష్మణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అడ్రియాల లాంగ్ వాలు ప్రాజెక్టుని సందర్శించిన మంథని కోర్ట్ జడ్జి

**రామగిరి:** మంథని కోర్టు జడ్జి యం. స్వాతి అడ్రియాల లాంగ్ వాలు ప్రాజెక్టు ని సందర్శించటం జరిగింది వారికి ప్రాజెక్టు ఆఫీసర్ కె. నాగేశ్వర్ రావు పుష్ప గుచ్ఛంతో సాదరంగా ఆహ్వానం పలికినారు. అలాగే వారికి అడ్రియాల లాంగ్ వాల్ మైన్ యొక్క విశిష్టత మరియు మైన్ యొక్క పనితీరును వివరించటం జరిగింది. తదనంతరం యం. స్వాతి అడ్రియాల మైన్ అండర్ గ్రౌండ్ లో లాంగ్వాల్ యంత్రాల పనితీరు ను సందర్శించినారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీరు ఆర్. యాదయ్య మరియు ఆర్ జి త్రీ సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బీర్ పాల్గొన్నారు.



# కాంగ్రెసుతోనే అభివృద్ధి సాధ్యం

**• సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ పి నాగిరెడ్డి**

**తెలంగాణ తెలుగు వెలుగు, కుక్కటపల్లి:** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కల్యాణ లక్ష్మి పథకంలో లక్ష రూపాయలతో పాటు ఒక తులం బంగారం ఇస్తాము అని హామీ ఇచ్చి అది నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తుంది అని, అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది అని, ఇటీవల కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గారు చేసిన వ్యాఖ్యలను సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ పి నాగిరెడ్డి గారు త్రోసిపిచ్చారు. గతంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వ పాలనలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు వారి పార్టీ కార్యకర్తలకు మరియు వారికి ముడుపులు చెల్లించిన వారికి మాత్రమే అందేవి అని ఏద్దేవా చేశారు. గడచిన పది సంవత్సరముల పాలనలో గులాబీ పార్టీ వారు ఏ ఒక్క హామీని కూడా పూర్తి చేయలేకపోయారని నాగిరెడ్డి గారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రం అంతా పూర్తిగా అభివృద్ధి చెందాలని ప్రజల జీవితాలు సుఖ సంతోషాలతో ఉండాలని తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తే, బీఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాదు నగరాన్ని గల్లా పెట్టె గా మార్చుకొని మిగిలిన తెలంగాణ జిల్లాలని గాలికి వదిలేసింది అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చింది ఉద్యోగాలు వస్తాయి అని ఆశపడ్డ యువతరానికి 10 సంవత్సరాలు కాలం పాటు నోటిఫికేషన్లో లేకుండానే చేసిన కెసిఆర్ ని ఎందుకు ప్రశ్నించలేదు అన్నారు.గులాబీల పాలనలో పథకాలు దండి,లబ్ధిదారులు ఎక్కడండి అనే చందాన మీ పాలన సాగింది. కొత్త రేషన్ కార్డులు ఇవ్వకుండా పథకాలకు లబ్ధిదారులు కాకుండా చేసి ప్రభుత్వ పథకాలను విస్తరించకుండా లక్షల కుటుంబాలను మోసం చేసిన ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా పనిచేసినందుకు సిగ్గుపడాల్సింది పోయి కాంగ్రెస్ పార్టీ పైన దుష్ప్రచారం చేయడం మీ దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు. కెసిఆర్ నిరుద్యోగ భృతి, డబల్ బెడ్ రూములు పథకాల పేరిట ప్రజలను మోసం చేసి రెండుసార్లు అధికారం కాజేశారు అని అన్నారు.నేడు రేవంత్ రెడ్డి గారి సర్కారు ఎన్నో పథకాలను అమలు చేస్తూ ఆ పథకాలను ఇంకా ఎక్కువమంది



లబ్ధిదారులకు విస్తీరించాలి అనే ఉద్దేశం అర్హులైన వారందరినీ గుర్తిస్తూ వారికి రేషన్ కార్డులు ఇస్తూ పథకాలకు దరఖాస్తు చేసుకోవడానికి వీలును కల్పిస్తూ ఒక క్రమ పద్ధతిలో పాలన చేస్తుంది, అదే విధంగా అర్హులైన లబ్ధిదారులను గుర్తించే ప్రక్రియ కూడా కొనసాగిస్తుంది,అని నాగిరెడ్డి గారు తెలియజేశారు.ఉచిత బస్సు ప్రయాణ పథకము చక్రాలు కింద పడి నలిగిన మీ పార్టీ నాయకుడు కెసిఆర్ ని అడుగు రేవంత్ రెడ్డి గారి ప్రజా పాలన ఎలా ఉందో చెబుతారు అని నాగిరెడ్డి గారు అన్నారు.నదులకు నడక నేర్పించే నాయకుడు ఫామ్ హౌస్ లో పాటలు పాడుతుంటే భజన చేసిన బానిస ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకి ప్రశ్నించే అర్హత లేదు అని నాగిరెడ్డి గారు హెచ్చరించారు.బండి రమేష్ గారి నాయకత్వంలో కూకట్పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలపడటాన్ని చూసి జీర్ణించుకోలేక మాధవరం కృష్ణారావు అర్థరహితమైన వ్యాఖ్యలు చేస్తున్నారు అని నాగిరెడ్డి గారు అన్నారు.

## ఢిల్లీ బిజెపి గెలుపులో భాగంగా సదాశివపేటలో సంబరాలు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** దేశ రాజధాని ఢిల్లీలో 20 సంవత్సరాలకు బిజెపి అధికారంలోకి రావడానికి సంతోషిస్తూ సదాశివపేట బిజెపి నాయకులు స్వీట్లు పంచుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి మెదక్ పార్లమెంట్ కన్వీనర్ కోవూరు సంగమేశ్వర్, సదాశివపేట మున్సిపల్ మాజీవైస్ చైర్మన్ తోట చంద్రశేఖర్ లు మాట్లాడుతూ కేజ్రీవాల్ కు ఢిల్లీ ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని దుర్వినియోగం చేసి, అవినీతికి పాల్పడిన కేజీ వాళ్ కు ఢిల్లీ ప్రజలు తగిన బుద్ధి చెప్పారు. ఈ సందర్భంగా ఢిల్లీ ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. లిక్కర్స్ స్కాం లో ఢిల్లీ జైలులో ఊసలు లెక్కపెట్టి వచ్చిన అరవింద్ కేజ్రీవాల్, మనిషి సిసోడియాకు పట్టిన గతే తెలంగాణలో కేసీఆర్, కేటీఆర్, హరీష్, కవితలకు పడుతుందని, తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కెసిఆర్ కుటుంబాన్ని జైల్లో పెట్టిస్తామన్న ముఖ్యమంత్రి, కాలేశ్వరంలో జరిగిన అవినీతి మీద కమిషన్ వేసి చేతులు దులుపుకున్నారు. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ టీచర్ ఎమ్మెల్సీ లో అభ్యర్థులను పెట్టకుండా పరోక్షంగా కాంగ్రెస్ ను బలపరుస్తున్నారన్నారు. తెలంగాణ ప్రజలు చాలా తెలివైనోళ్ళు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టబద్రులు, టీచర్లు బిజెపి అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శ్రీశైలం యాదవ్, మాజీ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీకాంత్ రాజ్, కృష్ణ గౌడ్, పోల వెంకటేశం, మాజీ మండల అధ్యక్షులు అంబదాస్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల విశ్వాసం కోల్పోతున్న ఎన్డీఏ ప్రభుత్వం: డాక్టర్ గూడూరి శ్రీనివాస్



**తెలుగు – వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** పేదలకు సంక్షేమ పాలన అందించిన వైసీపీ ప్రభుత్వం అధికారం కోల్పోవడంతో ప్రజలు ఇప్పుడు ఎంతో బాధపడుతున్నారని ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం ప్రజల విశ్వాసం కోల్పోతుందని మళ్లీ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే విధంగా మనమంతా కృషి చేయాలని రాజమహేంద్రవరం పార్లమెంటరీ నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త డాక్టర్ గూడూరి శ్రీనివాస్ అన్నారు.శనివారం అనపర్తి నియోజకవర్గ వైసిపి యువజన విభాగం అధ్యక్షునిగా ఇటీవల నూతనంగా నియమితులైన పడాల దుర్గా రెడ్డి (ఆర్ కె) రాజమహేంద్రవరంలో డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా దుర్గారెడ్డిని డాక్టర్ శ్రీనివాస్ శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, పార్టీ యువజన విభాగం నాయకులు నల్లమిల్లి నాగార్జున రెడ్డి, పులగం చంద్రశేఖర్ రెడ్డి (సైరా) తదితరులు ఉన్నారు.

## ఘనంగా బిజెపి నాయకుల సంబరాలు

**వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం తెలుగు వెలుగు ప్రతినిధి ఫిబ్రవరి : 08** బంట్వారం భారతీయ జనతా పార్టీ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సందర్భంగా బంట్వారం లో బస్ స్టేషన్ ఆవరణలో మండల అధ్యక్షుడు మహేష్ ఆధ్వర్యంలో , శనివారం రోజు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు.టపసులు పేల్చి స్వీట్లు పంచి విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించన అనంతరం మండల అధ్యక్షుడు మహేష్ మాట్లాడుతూ బిజెపి 27 సంవత్సరాల తరువాత డిల్లి ఎన్నికలలో 48 సీట్లలను గెలిచిన సందర్భంగా బంట్వారం మండల్ సంబరాలు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఉన్నారు



## ఢిల్లీ మాదే... రేపు గల్లి మాదే అంటున్న కూకట్పల్లి బిజెపి నేతలు....

**• ఢిల్లీలో బిజెపి విజయం సాధించడంతో కూకట్పల్లిలో సంబరాలు...**



**కూకట్‌పల్లీ :** భారతీయ జనతా పార్టీ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సందర్భంగా కూకట్ పల్లీ బిజెపి కార్యాలయం వద్ద బిజెపి శ్రేణులు విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. కూకట్ పల్లీ డివిజన్ అధ్యక్షుడు అనంత నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అర్ధనపల్లి సూర్యరావు, వద్దేపల్లి రాజేశ్వరరావు హాజరయ్యారు. కార్యక్రమానికి విచ్చేసిన నాయకులు కార్యకర్తలు టపసులు పేల్చి స్వీట్లు పంచి విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించన అనంతరం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అర్ధనపల్లి సూర్యరావు మాట్లాడుతూ బిజెపి 27 సంవత్సరాల తరువాత డిల్లి ఎన్నికలలో 48 సీట్లలను గెలిచిన సందర్భంగా కూకట్ పల్లీ గల్లిలలో సంబరాలు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అవినీతి నిర్మూలనే ఎజెండాగా రాజకీయాల్లోకి అడుగుపెట్టిన అరవింద్ కేజ్రీవాల్ తన ఆప్ పార్టీ, అవినీతి రాజకీయాలతో ఢిల్లీ ప్రజలను మోసం చేసి పది సంవత్సరాలు అధికార దాహంతో విర్రవిగారని ఆరోపించారు. అవినీతి సంపదే లక్ష్యంగా పెట్టుకుని లక్షల కోట్ల ప్రజల సొమ్మును దోచుకుని విలాసవంతమైన జీవనాన్ని గడుపుతూ, లిక్కర్ స్కాం, మత ఘర్షణలు , కాలుష్య నివారణకై చర్యలు తీసుకోకపోవడం ఇలా రోజుకు ఒక సమస్యలో ఆప్ నేతలు ముడి పడడంతో డిల్లి ప్రజలు విసిగిపోయి చెయ్యి గుర్తు పార్టీకి చేదు అనుభవాన్ని మిగిల్చి, చీపురు పార్టీని ఛీ కొట్టారు అని ఎద్దేవా చేశారు. ఢిల్లీ ప్రజలు ఈసారి ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరుస్తూ వికసిత్ భారత్ నిర్మాణంలో మేము కూడా భాగస్వామ్యులమని కమలానికి జై కొట్టి బిజెపిని పెద్దఎత్తున గెలిపించారని వారు తెలియజేశారు. అనంతరం వద్దేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ వికసిత్ భారత్ నిర్మాణంలో భాగంగా ఈరోజు ఢిల్లీ ప్రజలు సరైన తీర్పునిచ్చారని దేశం నరేంద్ర మోడీ చేతుల్లో సుభిక్షంగా సురక్షితంగా ఉంటుందని అక్కడి ప్రజలు నమ్మారని పేర్కొన్నారు. అదే విధంగా ఆ యుగపురుషుని అడుగుజాడల్లో మేము సైతం అంటూ ఢిల్లీ ప్రజలు మంచి నిర్ణయాన్ని తీసుకున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సురేందర్ రెడ్డి రాష్ట్ర ఓబీసీ మోర్చా నాయకులు శ్రీనివాస్ గౌడ్, నాగరాజు, డివిజన్ అధ్యక్షులు డాక్టర్ కిరణ్, గురు ప్రసాద్, బిజెపి సీనియర్ నాయకులు పిట్ల మనోహర్, ఆకుల రాము, నర్సింగ్, కృష్ణప్రియ, శ్రీనివాస్, పండుగ రేణుక, శ్రీలత, దుర్గాప్రసాద్ రావు, చంద్రప్రకాష్ రెడ్డి, వీరన్ కుమార్, సంతోష్ గుప్తా, విశాల్, ఫణి, బాల కుమార్, భరత్, వినయ్, అనిల్ యాదవ్, కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో బిజెపి విజయం సాధించడంతో టేక్మాల్ మండల్ సంబరాలు...



**తెలుగు వెలుగు ప్రతినిధి టేక్మాల్ మండల్ ఫిబ్రవరి 08:** భారతీయ జనతా పార్టీ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సందర్భంగా టేక్మాల్ మండల్ బిజెపి కార్యాలయం వద్ద బిజెపి శ్రేణులు విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. మెదక్ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎల్లుపేట రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాని మండల ఉపాధ్యక్షుడు రాములు గిరిజన మోర్చా అధ్యక్షులు జవాన్ సేనాపతి టౌన్ ప్రెసిడెంట్ నాగరాజు హాజరయ్యారు. కార్యక్రమానికి విచ్చేసిన నాయకులు కార్యకర్తలు టపసులు పేల్చి స్వీట్లు పంచి విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించన అనంతరం బిజెపి 27 సంవత్సరాల తరువాత డిల్లి ఎన్నికలలో 48 సీట్లలను గెలిచిన సందర్భంగా టేక్మాల్ మండల్ సంబరాలు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అవినీతి నిర్మూలనే ఎజెండాగా రాజకీయాల్లోకి అడుగుపెట్టిన అరవింద్ కేజ్రీవాల్ తన ఆప్ పార్టీ, అవినీతి రాజకీయాలతో ఢిల్లీ ప్రజలను మోసం చేసి పది సంవత్సరాలు అధికార దాహంతో విర్రవిగారని ఆరోపించారు. అవినీతి సంపదే లక్ష్యంగా పెట్టుకుని లక్షల కోట్ల ప్రజల సొమ్మును దోచుకుని విలాసవంతమైన జీవనాన్ని గడుపుతూ, లిక్కర్ స్కాం, మత ఘర్షణలు , కాలుష్య నివారణకై చర్యలు తీసుకోకపోవడం ఇలా రోజుకు ఒక సమస్యలో ఆప్ నేతలు ముడి పడడంతో డిల్లి ప్రజలు విసిగిపోయి చెయ్యి గుర్తు పార్టీకి చేదు అనుభవాన్ని మిగిల్చి, చీపురు పార్టీని ఛీ కొట్టారు అని ఎద్దేవా చేశారు. ఢిల్లీ ప్రజలు ఈసారి ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరుస్తూ వికసిత్ భారత్ నిర్మాణంలో మేము కూడా భాగస్వామ్యులమని కమలానికి జై కొట్టి బిజెపిని పెద్దఎత్తున గెలిపించారని వారు తెలియజేశారు. అనంతరం వద్దేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ వికసిత్ భారత్ నిర్మాణంలో భాగంగా ఈరోజు ఢిల్లీ ప్రజలు సరైన తీర్పునిచ్చారని దేశం నరేంద్ర మోడీ చేతుల్లో సుభిక్షంగా సురక్షితంగా ఉంటుందని అక్కడి ప్రజలు నమ్మారని పేర్కొన్నారు. అదే విధంగా ఆ యుగపురుషుని అడుగుజాడల్లో మేము సైతం అంటూ ఢిల్లీ ప్రజలు మంచి నిర్ణయాన్ని తీసుకున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శర్మన్ కుంట తండా మాజీ భూత అధ్యక్షుడు రవీందర్ నాయక్ మరియు ఇతరులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
ఆదివారం, 09 ఫిబ్రవరి 2025


# ఆలయ(రాజకీయ) వివాదమా?

- త్వరలో వివాదం

ముగుస్తుందా? పెరుగుతుందా?

**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా(స్పెషల్ న్యూస్):** అనపర్తి శివారు కొత్తూరు జగనన్న కాలనీ ఇప్పుడు వార్తల్లో నిలిచింది.కొత్తూరులో ఇటీవల నూతనంగా నిర్మించిన ఒక హిందూ దేవాలయంలో ఈ నెల 7 వ తేదీన విగ్రహ ప్రతిష్ట చేసేందుకు సన్నాహాలు చేస్తుండగా సంబంధించిత అధికారులు రెండు రోజుల ముందు ప్రభుత్వం పేదల ఇళ్ళ స్థలాలకు సంబంధించిన స్థలాన్ని ఆక్రమించి ఆలయం నిర్మించడం జరిగిందని విగ్రహ ప్రతిష్ట నిలిపివేయాలని ఆలయ నిర్మాణదారుడికి నోటీసు జారీ చేశారు.అంతే కాకుండా విగ్రహ ప్రతిష్ట జరగకుండా ఫెన్సింగ్ ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేయడంతో మరింత వివాదం రాజుకుంది.ఆలయ నిర్మాణదారుడు సత్తి గంగిరెడ్డి వైసిపి నేత కావడం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి తో విగ్రహ ప్రతిష్ట చేయించేందుకు ఏర్పాటు చేయడం వలనే ఎమ్మెల్యే విగ్రహ ప్రతిష్ట నిలిపివేయడం జరిగిందని ఓ వైపు సత్తి గంగిరెడ్డి సన్స్ ప్రచారం చేయడం జరిగిందని అది ఆ నోట ఈ నోట




అధికార పార్టీ నేతలకు అందిందని మరో వైపు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి శుక్రవారం ఎమ్మెల్యే పై ఆరోపణలు చేయడంతో ఇప్పుడు ఏమి జరుగుతుందో అని నియోజకవర్గ ప్రజల్లో ఆసక్తి నెలకొంది.అయితే దీనికి ఎమ్మెల్యే లేదా కూటమి నేతల నుండి గట్టి సమాధానం ఇవ్వనున్నారని ఇప్పుడు అంతా వినిపిస్తున్న వినికిడి.ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తన కుమారుడు వివాహ హడావిడిలో ఉన్నారని దీనిని ఆసరాగా చేసుకుని లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని కూటమి నేతల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి.ఆక్రమణ స్థలంలో ఆలయం నిర్మిస్తే దానికి అధికారులు నోటీసు జారీ చేస్తే కూటమి నేతలు, ఎమ్మెల్యే పై లేని పోని ఆరోపణలు చేస్తున్నారని దీనికి ధీటైన సమాధానం త్వరలోనే ఇవ్వడం ఖాయమని జోరుగా ప్రచారం సాగుతోంది. గత ప్రభుత్వ హయాంలో అప్పటి ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి అప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మధ్య జరిగిన విమర్శలు, సవాళ్ళు, సత్య ప్రమాణం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి నియోజకవర్గ ప్రజలందరికీ విదితమే.మళ్ళీ ఇప్పుడు ఏమి జరుగుతుందోనని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అనపర్తిలో అడుగు పెట్టగానే విమర్శల జోరు మొదలౌతుందా? ఆలయ వివాదం రాజకీయ వివాదంగా మారనుందా అంటూ ప్రజల్లో ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది.

# ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న సిద్ధార్థ హాస్పిటల్‌ను మూసివేయాలి

- కమ్యూనిస్టు నేతల డిమాండ్

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి:** సిద్ధార్థ హాస్పిటల్ మూసివేయాలని పలు కమ్యూనిస్టు పార్టీల నేతలు ధర్నాకు దిగారు శనివారం సాయంత్రం శేరిలింగంపల్లిలో గల మియాపూర్ మదీనాగూడ లో ఉన్న సిద్ధార్థ ఆస్పటల్ ముందు బైఠాయించి నిరసనలు తెలిపారు మృతి చెందిన సుహాసిని కుటుంబానికి 30 లక్షల నష్టపరిహారం చెల్లించాలని సిద్ధార్థ హాస్పిటల్ యాజమాన్యం కు డిమాండ్ చేశారు. సువాసిని కుటుంబానికి న్యాయం జరిగే వరకు ధర్నా కొనసాగిస్తామని, ఇక్కడినుండి జరిగే ప్రసక్తి లేదని తెలిపారు. జిల్లా వైద్యాధికారులు సిద్ధార్థ హాస్పిటల్ పై చర్యలు తీసుకోవాలని హాస్పిటల్ ను మూసివేయాలని డిమాండ్ చేశారు. మనుషుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని సిద్ధార్థ



ఆసుపత్రిలో ప్రజలు చనిపోతున్న యాజమాన్యానికి చీమైనా కుట్టడం లేదని వెంటనే ఈ హాస్పిటల్ మూసివేయాలని వివిధ కమ్యూనిస్టుల సంఘాల నేతలు సిపిఎం, సిపిఐ ఎం, ఏఐటీయూసీ,



ఎంసిపిఐ నాయకులు కోరారు. పాల్గొన్న వారిలో శోభన్ ,కృష్ణ, మురళి, అనిల్ ,నర్సింహారెడ్డి, దశరత్ నాయక్ ,దానయ్య, మహేష్ యాదవ్, రాములు తోపాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

# ఆటలు ఆత్మ విశ్వాసాన్ని పెంపొందిస్తాయి...

- ప్రభుత్వం ఆటలకు అధిక ప్రాధాన్యత ఇస్తుంది
- శ్రీచైతన్య స్కూల్స్ జోనల్ లెవెల్ రాష్ట్ర స్థాయి పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రదానం చేసిన సుడా చైర్మన్

**కరీంనగర్,ఫిబ్రవరి8 (తెలంగాణ తెలుగు):** కరీంనగర్ జిల్లాలో కొత్తపల్లి మండలంలోని చింతకుంట శ్రీ చైతన్య సీబీఎస్ఈ సిఓఐపీఎల్ పాఠశాలలో ఘనంగా కరీంనగర్, మంచిర్యాల, సిద్దిపేట, నిజామాబాద్ జోనల్స్ లెవెల్ రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.శ్రీ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ సీమా మేడం జిఎం నాగేంద్ర చైర్మన్ శ్రీధర్ డైరెక్టర్ శ్రీవిద్యా కరీంనగర్ జోన్ ఏజీఎం ఏం రాజు మంచిర్యాల జోన్ ఏజీఎం అరవింద్ రెడ్డి సిద్దిపేట జోన్ ఏజిం మధుసూదన్ రెడ్డి నిజామాబాద్ జోన్ ఏజీఎం సతీష్ రెడ్డి ఏజిఎం సదాశివరెడ్డి జోనల్ అకాడమిక్ కోఆర్డినేటర్



ప్రవీణ్ కొత్తపల్లి ఎంఈవో ఆనంద్ చింతకుంట మాజీ సర్పంచ్ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.కరీంనగర్ సీబీఎస్ఈ సీఈఓ ఐపీఎల్ ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ ఆచార్య జెండా ఊపి రాష్ట్ర స్థాయి పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులందరూ చదువులోనే కాదు ఆటలలో కూడా రాణించడానికి ఇటువంటి ఆటల పోటీలు దోహదపడతాయని అన్నారు.నేడు రాష్ట్రస్థాయిలో మరియు జాతీయస్థాయిలో మన రాష్ట్ర నుంచి అనేకమంది ప్రతిభను కనబరుస్తున్నారని శ్రీ చైతన్య పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు శ్రీలంక మరియు థాయిలాండ్ లో జరిగిన చేస్బోబర్ జాతీయస్థాయి పోటీలలో శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థిని సహస్ర క్రికెట్ అండర్ 19 వరల్డ్ కప్ లో మన రాష్ట్రం నుంచి త్రిష అనే అమ్మాయి జాతీయస్థాయిలో వరల్డ్ కప్ సాధించడంలో కీలకపాత్ర పోషిం చడం గర్వించదగ్గ విషయం అన్నారు. విద్యార్థులు మానసికంగ మరియు శారీరకంగా అభివృద్ధి చెందాలంటే వాళ్లకి ఆటలు అనేది అవసరమని గెలుపు ఓటములు సహజమని విద్యార్థిని విద్యార్థులు అందరూ క్రీడా స్ఫూర్తిని కొనసాగిస్తూ చదువుల్లో కూడా రాణించాలని నరేందర్ రెడ్డి అన్నారు.రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్న జట్లు కబడ్డీ, కొక్కో, వాలీబాల్, త్రో బాల్, చెస్, క్యారం, 100 మీటర్స్ రన్నింగ్. దాదాపు 60 బ్రాంచుల నుండి,కరీంనగర్ మంచిర్యాల నిజామాబాద్ సిద్దిపేట జోన్ల నుంచి దాదాపు 600 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు గెలిచిన జట్ల అందరికీ నరేందర్ రెడ్డి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ సీబీఎస్ఈ సివో ఐపిఎల్ ప్రిన్సిపాల్ రాజకుమార్ ఆచార్య గెలుపొందిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు శ్రవణ్ నాయక్, దండి రవీందర్,అస్థపురం తిరుమల,స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

**వలిగొండ,ఫిబ్రవరి8 (తెలంగాణ తెలుగు):**వలిగొండ మండలంలోని వివిధ గ్రామాలలో, మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదినం సందర్భముగా శనివారం సంగెం వద్ద గల భీమలింగం వద్ద శివలింగానికి అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేంద్రంలో కేకు కత్తిరించి, టపాసులు పేల్చి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం స్థానిక కాంగ్రెస్ నాయకుడు అయిటిపాముల రవీంద్ర సౌజన్యంతో అన్నదానం చేశారు. యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో శనివారం స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదినం సందర్భముగా పండ్లు, బ్రేడ్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో భూక్యా భీమా నాయక్, పాశం సత్తిరెడ్డి, తుమ్మల యూగందర్ రెడ్డి, బోళ్ల శ్రీనివాస్, పలుసం సతీష్, గరిసె రవి,కంకల కిష్టయ్య, పల్లెర్ల సుధాకర్, మైసోల్ల ప్రవీణ్,బత్తిని నాగేష్, గుండాల సాయి, బంతిని వరుణ్, బుగ్గ ఉదయ్, ఓర్సు మనోజ్ తదితరులు పాల్గొన్నారు.




## పోలీసులు విధులు సక్రమంగా నిర్వర్తించాలి: ఏసిపి




**గోదావరిఖని: ఫిబ్రవరి 08:** గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో రామగుండం సిపి శ్రీనివాస్ ఆదేశాలతో ఏసిపి మడత రమేష్ శనివారం స్టేషన్ సిబ్బంది, అధికారులతో సమీక్షా నిర్వహించారు. పోలీస్ స్టేషన్లోని కేసులపై దర్యాప్తు ప్రక్రియ, డయల్ 100, సీసీ కెమెరాల ప్రాముఖ్యత, ట్రాఫిక్ రూల్స్ పై ప్రజలకు అవగాహన, సిబ్బంది వ్యక్తిగత సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పోలీస్ అధికారుల విధులు, బాధ్యతలపై ఏసిపి పలు సూచనలు చేశారు. ఇన్స్పెక్టర్లు ఇంద్రసేనా రెడ్డి, రవీందర్, సబ్- ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణిలో పిఆర్ పి అమలు పరచండి: సిఎంఓఏఐ



**కోల్‌సిటీ: ఫిబ్రవరి 08:** సింగరేణి అధికారుల సంఘం సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ పోనుగోటి శ్రీనివాస్, ఏరియా ప్రెసిడెంట్ బి మల్లేష్ ఆధ్వర్యంలో శనివారం ఆర్జీ1జిఎం లలిత్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. అధికారుల సమస్యల పరిష్కారానికి సంబంధించి వేతనాల్లో భాగమైన (పెర్ఫార్మెన్స్ రిలేటెడ్ పే) పిఆర్పి వెంటనే చెల్లించాలని వినతి పత్రాన్ని జనరల్ మేనేజర్ ద్వారా సిఎండికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా సెక్రటరీ మలేష్, వైస్ ప్రెసిడెంట్ పెరుమల్ల శ్రీనివాస్, డాక్టర్ విష్ణు, అంజయ్య సెక్రటర్, క్రాంతి ట్రెజరర్, అన్ని డిపార్ట్మెంట్, గనుల ఉన్నతాధికారులు, అధికారులు పాల్గొన్నారు.

## దేవాలయానికి డాంబర్ రోడ్డు వేయాలని కోరుతున్న జయ్యారం ప్రజలు...



**పాలకుర్తి:** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండల జయారం గ్రామం అంకమెట్టు పెద్దయ్య దేవాలయానికి వెళ్ళడానికి మట్టి రోడ్ లో ఇబ్బంది అవుతుందని డాంబర్ రోడ్ వేయాలని కోరుతున్న గ్రామ ప్రజలు.డాంబర్ రోడ్ కావాలని గ్రామ ప్రజలు ఎన్నోసార్లు విజ్ఞప్తి చేసిన పట్టించుకోవట్లేదని వర్షకాలం చాలా ఇబ్బంది అవుతుందని భక్తులు కోరుకుంటున్నారు గతంలో మాజీ శాసనసభ్యునికి, తాజా శాసనసభ్యునికి ఎన్నోసార్లు విజ్ఞప్తి చేశారు.ఆ రోడ్డుని పట్టించుకున్న పెద్దయ్య దేవాలయానికి అధిక సంఖ్యలో వచ్చే భక్తుల మట్టిరోడులో వాహనాలు ఇరుక్కొని చాలా ఇబ్బంది పడుతున్నారు. ఇకనైనా పాలకులు, అధికారులు చొరవ చూపి రోడ్డును వేసేలా చూడాలని స్థానికులు, భక్తులు కోరుచున్నారు.

## లక్ష్మినగర్ భాదిత వ్యాపారులను కలిసిన కోరుకంటి...

**కోల్డ్ సిటీ:** పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని లక్ష్మీ నగర్ షాపింగ్ ఏరియాలో రోడ్డు వెడల్పుల కారణంగా కూల్చి వేసిన షాపింగ్ కాంప్లెక్స్ లో షాపుల యజమానులు, కిరాయి దారులతో కలిసి ఓదార్చిన మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్. వారి సమస్యల కొరకు మేమున్నాము అంటూ టిఆర్ఎస్ పార్టీ రామగుండం మాజీ శాసనసభ్యులు వారికి భరోసా ఇచ్చారు. టిఆర్ఎస్ నాయకులు కార్పోరేటర్ మహిళ కార్పొరేటర్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## దేవనకొండ మండల ప్రజల అభిమానం మరువనిధి

**దేవనకొండ 8 (తెలంగాణ తెలుగు):** దేవనకొండ మండల ప్రజల అభిమానం మరువలేనిదని, అత్యవసర పరిస్థితుల్లో డోన్ ఎమ్మెల్యేగా పోటీ చేయాల్సి వచ్చిందని డోన్ ఎమ్మెల్యే, మాజి కేంద్ర మంత్రి కోట్లజయ సూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు. శనివారం కర్నూలు జిల్లా దేవనకొండ మండలం గుడిమిరాళ్ల రమణరెడ్డి ఆర్.ఆర్. ఫంక్షన్ హల్ లో నిర్వహిస్తున్న హెూమం, మరియు శ్రీనివాస కళ్యాణం పూజ కార్యక్ర మానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సూర్య ప్రకాశ్ రెడ్డి వచ్చిన విషయం తెలుసుకున్న దేవనకొండ మండల నాయకులు టిడిపి అభిమానులు కార్యకర్తలు ఆయనను ప్రత్యేకంగా కలిశారు. ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. దేవనకొండ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పులివెందుల ఉద్యాన విద్యార్థుల విజయకేతనం



**పులివెందుల, 8 (తెలంగాణ తెలుగు):** డాక్టర్ వైయస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో 11వ ఇంటర్ కాలేజ్ కాంపిటేషన్ క్రీడా పోటీలు అన్నమయ్య జిల్లా అనంతరాజుపేట ఉద్యాన కళాశాల వేదికగా ఫిబ్రవరి 4వ తేదీ నుండి 7వ తేదీ వరకు జరిగాయి. ఇందులో పులివెందుల మొదటి ద్వితీయ స.రం విద్యార్థులు క్రీడా పోటీల్లో పాల్గొని విజయకేతనం ఎగుర వేశారు. ఇంటర్ కాలేజ్ కాంపిటీషన్ క్రీడా పోటీల్లో కబడ్డీ ఫైనల్ లో బాలురు రన్నర్స్ గా నిలిచారు. జానపద గీతం లో ప్రథమ స్థానం, జానపద నృత్యం రెండవ స్థానం, తెలుగు ఉపన్యాసం మూడవ స్థానం, క్లాసికల్ డాన్స్ రెండవ స్థానంతో పాటు జావు లిన్ త్రోలో రెండవ స్థానంలో నిలిచారు. భరత నాట్యం చేసిన విద్యార్థిని తులసి ప్రభ అందరి మన్నలను పొంది జాతీయస్థాయి పోటీలకి వెళ్లడానికి ప్రవేశం పొందింది. అలాగే కబడ్డీ విభాగంలోని ముగ్గురు విద్యార్థులు జాతీయ స్థాయికి ప్రవేశం పొందారు అని కళాశాల అసోసియేట్ రాసుకుంట నాగ రాజు తెలిపారు. ఇంటర్ కాలేజీ కాంపిటీషన్ క్రీడా పోటీలలో 8 కాలేజీల విద్యార్థులు దాదాపు 6 సంవత్సరాల నుండి పాల్గొంటు ఒడగా పులివెందుల కళాశాల విద్యార్థులు మొట్టమొదటిసారిగా పాల్గొనడం విశేషం ఇందులో డా రామాంజనేయరెడ్డి, అసోసియేట్ ప్రొఫెసర్ మరియు ఇతర ఆప్యాన్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోగులకు అల్పాహారం పంపిణీ



**ఆదోని 8 (తెలంగాణ తెలుగు):**ఆస్పత్రికి వచ్చే రోగులకు, వారి బంధువులకు వారం వారం అల్పాహారం అందించి చేయు తనిస్తున్నామని ఏఐఎంఐఎం ఆదోని టౌన్ ప్రెసిడెంట్ మహమ్మద్ జునైద్ అన్నారు. శనివారం ఏఐఎంఐఎం పార్టీ సభ్యులు ఆదోని ఏరియా ఆసుపత్రిలో రోగులకు వారి బంధువులకు అల్పాహారాన్ని, పాలను అందించారు. ప్రతి శుక్రవారం ఈ కార్యక్రమం నిర్వహించే వారమని, కొన్ని అనివార్య కారణాలవల్ల శనివారం నిర్వహిస్తున్నామన్నారు. ఏఐఎంఐఎం సభ్యులు చేస్తున్న కృషిని రోగులు వారి బంధువులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఐఎంఐఎం నాయకులు సద్దాం హుస్సేన్, నాసిర్ హుస్సేన్, అహ్మద్ హుస్సేన్, ఖాసిం, షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.

## వివాహానికి హాజరైన ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి

**యాడికి ఫిబ్రవరి8 (తెలంగాణ తెలుగు):** యాడికి మండలం తాడిపత్రి ఎమ్మెల్యే జె.సి. అశ్మిత్ రెడ్డి యాడికిలో పర్యటించి పలు వివాహ కార్యక్రమాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం స్థానిక టి.డి.పి. కార్యాలయంలో మండల నాయకులతో సమావేశం నిర్వహించినారు వేసవిలో గ్రామాలలో నీటి ఎద్దడి రాకుండా చూసుకోవాలని మండల నాయకులకు సూచించారు మండల ప్రజలు ఎవరైనా తమ సమస్యలను టిడిపి కార్యాలయంలో నమోదు చేసుకుంటే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. టిడిపి మండల కన్వీనర్ రుద్రమ నాయుడు. తదితర తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## తీన్మార్ మల్లన్నపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి: సురేంద్ర రెడ్డి

- రెడ్డి సామాజిక వర్గంపై చేసిన అనుచిత అసభ్య పదజాలాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం
- రాజ్యాంగ విరుద్ధంగా చేసిన వ్యాఖ్యలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్



**పులివెందుల ఫిబ్రవరి8 (తెలంగాణ తెలుగు):** ఫిబ్రవరి 2వ తేదీన వరంగల్ బీసీ యుద్ధభేరి సభలో తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ తన రాజకీయ స్వార్థం కోసం ఓసీలను ముఖ్యంగా రెడ్డి సామాజిక వర్గంపై చేసిన అనుచిత వ్యాఖ్యలను రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు సురేంద్ర రెడ్డి తీవ్రంగా ఖండించారు. పెద్దల సభలో ఉండి, రాజ్యాంగంపై ప్రమాణం చేసి అన్ని సామాజిక వర్గాలను సమానంగా చూడవలసింది మరచి, రెడ్డిలా ఆత్మ అభిమానం మనోభావాలు దెబ్బతినే విధంగా చేసిన వ్యాఖ్యలు, ముఖ్యంగా చట్టబద్ధంగా 103 వ రాజ్యాంగ సవరణ ద్వారా కల్పించిన 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పై చేసిన అనుచిత వ్యాఖ్యలను, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ తొలగించాలని, రెడ్డిలపై అసభ్య పదజాలాన్ని వాడుతూ, మీరు పరాయి వాళ్ళని వ్యాఖ్యానించడం సభ్య సమాజం తలదించుకునేలా ప్రవర్తించడం అంతేకాకుండా సభాముఖంగా అనుచిత వ్యాఖ్యలు చేయడం చేస్తున్నారు. కులాల మధ్య చిచ్చుపెట్టే విధంగా మాట్లాడడం జరిగింది. దీనిపై చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా పులివెందుల డిఎస్పి మురళి కి విన్నవించుకోవడం జరిగింది. మల్లన్న పై వెంటనే తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ డిపార్ట్మెంట్ ను ఆర్సిడిఎస్ సంఘ అధ్యక్షులు సురేందర్ రెడ్డి కోరడం జరిగింది. ప్రతి రెడ్డి తన దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్లో మల్లన్న పై ఫిర్యాదు చేయవలసిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు యరపురెడ్డి సురేంద్రారెడ్డి, రాయలసీమ కన్వీనర్ చప్పిడి జగదీశ్ రెడ్డి, ఆంధ్రీ శివ లోకేష్ రెడ్డి, మరియు రెడ్డి ప్రముఖులు పాల్గొనడం జరిగింది.

## అత్యాధునిక వైద్య సేవలతో అర్జున్ హాస్పిటల్''

- ప్రారంభకులు - బీసీ చేతివృత్తుల జాతీయ పార్టీ అధ్యక్షులు "అవ్వారు మల్లికార్జున రావు



**కడప టౌన్ ఫిబ్రవరి8 (తెలంగాణ తెలుగు):** అత్యాధునిక వైద్య సేవలతో ఘనంగా "అర్జున్ హాస్పిటల్" ను అట్టహాసంగా బిసి చేతి వృత్తుల జాతీయ పార్టీ అధ్యక్షులు అవ్వారు మల్లికార్జున రావు శనివారం ప్రారంభించారు. నగరంలోని కో-ఆపరేటివ్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన అర్జున్ ఆసుపత్రిని ప్రారంభించిన సందర్భంగా అవ్వారు మల్లికార్జున రావు మాట్లాడుతూ ఆస్పత్రిలో చేరే రోగులకు సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందించి ఆసుపత్రికి మంచి పేరు తీసుకురావాలని డాక్టర్లకు ఆయన సూచించారు. ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్,డాక్టర్ అర్జున్ కుమార్ మాట్లాడుతూ మా హాస్పిటల్లో అత్యవసర సమయాలలో రోగులకు అత్యాధునిక వైద్య సేవలను సకాలంలో అందిస్తామని ఆయన తెలిపారు. ఆసుపత్రిలో 50 పడకల బెడ్ల సౌకర్యంగా ఆసుపత్రిని నిర్మించామని ఈ అవకాశాన్ని నగర ప్రజలే కాకుండా జిల్లా ప్రజలందరూ ఉపయోగించుకోవాలని డాక్టర్ అవ్వారు అర్జున్ కుమార్ తెలిపారు.అనంతరం ప్రముఖ ప్రముఖ గైనకాలజీ డాక్టర్ "రాటాల శిరీష" మాట్లాడుతూ ఆపద సమయంలోనే కాక ప్రతిరోజు 24 గంటలు రోగులకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలను అందిస్తామని ఆమె తెలిపారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనిక సంఘం అధ్యక్షుడు కే వి రావు, రాజారత్నం ఐజాక్, భరత్ రెడ్డి,కార్పొరేటర్ పాకా సురేష్ కుమార్, ఉద్యోగస్తులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో నూతన ఎన్.ఎస్.ఎస్ కమిటీ నియామకం

**రాయచోటి బ్యూరో ఫిబ్రవరి8 (తెలంగాణ తెలుగు):** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నూతన ఎన్.ఎస్.ఎస్ కమిటీని నియమించారు. ఈ సందర్భంగా కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం . సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ చైర్మెన్ గా,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కన్వీనర్ గా ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన కే. రెడ్డయ్య, కో కన్వీనర్ గా మేనేజ్మెంట్ విభాగానికి చెందిన ఎం. పావని, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ఎం. హరినాథ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగానికి చెందిన మహేష్ కుమార్ రెడ్డి, హ్యూమానిటీస్ విభాగానికి చెందిన గణేష్ బాబు, మెకానికల్ విభాగానికి చెందిన నమ్రత, సివిల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన సౌజన్య ఈ విభాగం నందు సభ్యులుగా నియమించామని తెలియజేశారు. ఈ నూతన కమిటీ నియామకం సందర్భంగా డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు విద్యార్థి దశలోనే ,ఉన్నత విలువలను పాటిస్తూ, క్రమశిక్షణ, అంకితభావం వంటి లక్షణాలను అలవర్చుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. చదువును ధనార్జన కోసమే కాకుండా, సమాజంలో పేదరిక నిర్మూలన కోసం తన వంతు సహాయం చేయాలని, తోటి వారికి సహాయపడుతూ వివిధ సామాజిక కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనాలని తెలియజేశారు. రక్తదానం, చెట్లను నాటడం పర్యావరణం పరిరక్షించడం, స్వచ్ఛభారత్ వంటి బృహత్తర కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ ఎన్.ఎస్.ఎస్ విభాగం ద్వారా యూనివర్సిటీ స్థాయి మరియు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి కళాశాలకు గుర్తింపు తేవాలని విద్యార్థులకు సూచించారు. ఈరోజు ఎన్. ఎస్. ఎస్. విద్యార్థులు యోగ మరియు మెడిటేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె. రెడ్డయ్య, కో కన్వీనర్ ఎం. పావని, మరియు విభాగపు సభ్యులు ఎన్.ఎస్.ఎస్ యూనిట్ లక్ష్యాలను విద్యార్థులకు వివరించారు.




## వైభవంగా జ్ఞాన సాయి, అభయాంజనేయ స్వామి దేవాలయ వార్షికోత్సవం





**మంగళగిరి ఫిబ్రవరి8 (తెలంగాణ తెలుగు):** పెదవడ్లపూడి చైతన్య నగర్ రేవేంద్రపాడు సెంటర్లోని శ్రీ జ్ఞాన సాయి బాబా దేవాలయ పదవ వార్షికోత్సవం, శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవాలయ తొమ్మిదవ వార్షికోత్సవ మహెూత్సవం శనివారం అత్యంత వైభవంగా జరిగింది. బాబా వారికి తెల్లవారుజామున కాకడ హారతితో పూజలు ప్రారంభమయ్యాయి, విఘ్నేశ్వర పూజ, అభిషేకం, వస్త్రాలంకరణ, అర్చనలు, మంత్రపుష్పం పూజలు నిర్వహించారు. అభయాంజనేయ స్వామి వారికి విశేష అలంకరణ, శిఖర కలశ కుంబాభిషేకం, కృష్ణుడు, నాగ దేవతలకు పూజలు నిర్వహించారు. గ్రామ పరిసర ప్రాంతాల నుంచి భక్తులు వేలాది మంది పాల్గొని బాబాను, స్వామివార్లను దర్శించుకుని పూజలు జరిపారు. దీంతో దేవాలయం ప్రాంతం భక్తులతో కిక్కిరిసిపోయింది. సుమారు పదివేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా మందిరం వద్ద ఏర్పాటు చేసిన కోలాటం, కూచిపూడి నాట్యం తదితర సాంస్కృతి కార్యక్రమాలు పలువురి భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు తదితర ప్రముఖులు పాల్గొని స్వామివార్లను దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సైకం శివయ్య, కంచర్ల సుబ్బారావు, చిట్టిబొమ్మ వెంకట్రామయ్య, పూరేటి ఏసుబాబు, నాగళ్ళ వెంకట్రావు, కే సత్యనారాయణాచార్యులు, చిట్టిబొమ్మ వెంకటేశ్వరరావు, సైకం నారాయణ వర్మ, శివాజీ, కృష్ణ, ఓదూరు రత్తయ్య, నాగళ్ళ రామకృష్ణ, వేలువల ప్రభాకర్, తేలప్రోలు వీరయ్య చౌదరి, సయ్యద్ కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి అభివృద్ధి కోసం పూర్తిస్థాయిలో కృషి చేస్తాం: ఎమ్మెల్యే కే ఈశ్యాం కుమార్

- ఆసుపత్రి డెవలప్మెంట్ కమిటీ ఏర్పాటు



**పత్తికొండ ఫిబ్రవరి8 (తెలంగాణ తెలుగు):** పత్తికొండ డివిజన్ కేంద్రం లోని ప్రభుత్వ వైద్యశాలను మరింత అభివృద్ధి చేసేందుకు పూర్తిస్థాయిలో కృషిచేసి 30 పడకల ఆసుపత్రి నుండి 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే కే. ఈ. శ్యామ్ కుమార్ అన్నారు. శనివారం ఆయన పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ నిర్వహించారు. ఆస్పత్రిలో చాలా రోజుగా నిలిచిపోయిన సిజేరియన్ ఆపరేషన్లను తిరిగి ప్రారంభిస్తున్నట్లు వైద్యులు డాక్టర్ కే. కల్పన తెలిపారు. ఆపరేషన్ థియేటర్ ఎమ్మెల్యే ప్రారంభించారు. మొదట సిజేరియన్ చేసుకున్న మహిళలకు మగపిల్లాడు పుట్టడంతో ఆమెకు ఎమ్మెల్యే నగదు ప్రోత్సాహసం అందించారు. ఆస్పత్రిలో వైద్యులు మంచి సేవలు అందిస్తుండడంతో ఓపి పెరిగిందని, ప్రతిరోజు 600 నుండి 900 మంది దాకా రోగులు వైద్య సేవల కోసం వస్తున్నట్లు తెలిసింది అన్నారు. రోగుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని ఆస్పత్రిలో అన్ని రకాల సదుపాయాలు ఏర్పాటు చేసి వారికి సేవలందించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ ఏర్పాటుచేసి కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్గా ఎమ్మెల్యే కే. ఈ. శ్యాం కుమార్, డైరెక్టర్లుగా టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు సాంబశివారెడ్డి, అడ్వకేట్ సురేష్ ,తెలుగు యువత రాష్ట్ర నాయకుడు బత్తిన లోకనాథ్, పర్ల శ్రీనివాసులు, గోవర్ధన్ నాయుడు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## హంద్రీనీవా ప్రధాన కాలువను విస్తరణ చేసి పంట పొలాలకు నిరంధించాలి



**పత్తికొండ ఫిబ్రవరి8 (తెలంగాణ తెలుగు):** కరువు ప్రాంతమైన రాయలసీమ జిల్లాకు తల్లమానికమైన హంద్రీనీవా కాలువ వెడల్పు చేసి కాలువ ద్వారా పంట పొలాలకు సాగు నీరు అందించి రైతులను ఆదుకోవాలని సిపిఐ రాష్ట్ర నాయకులు రామచంద్రయ్య డిమాండ్ చేశారు. శనివారం కర్నూలు జిల్లా పత్తికొండ శాంతి టాలెంట్ పాఠశాలలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో పందికొన రిజర్వాయర్ క్రింద ఆయకట్టు స్థిరీకరణ పనులు పూర్తి చేయడానికి నిధులు కేటాయించాలని, ఎడమ కాలువ పొడిగించాలని, ప్రధాన కాలువకు ప్రస్తుతం ప్రభుత్వం చేపడుతున్న సిమెంట్ లైనింగ్ పనులు రద్దు చేయాలని కోరుతూ, పత్తికొండలో అన్ని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాల తో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు సలహాలు సూచనలు అందించారు. కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం, వైఎస్ఆర్సిపి, రైతు సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో బిజెపి విజయంపై హర్షం

**కడప ఫిబ్రవరి8 (తెలంగాణ తెలుగు):** ఢిల్లీలో జరిగిన ఎన్నికల్లో బిజెపి విజయం సాధించడంతో, కడప జిల్లా బిజెపి అధ్యక్షులు వెంకట సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నగరంలోని వాజ్పేయి కూడలిలో శనివారం బిజెపి నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీని బిజెపి ఎన్నికల్లో కైవసం చేసుకొందని హర్షం వ్యక్తం చేశారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, సుపరిపాలన చూసి, ఢిల్లీ వాసులు బిజెపికి పట్టం కట్టారు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సింగారెడ్డి రామచంద్రారెడ్డి, రాష్ట్ర నాయకులు పవన్ కుమార్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బొమ్మన విజయ్, జిల్లా ఉపాధ్యక్షులు బీరం సుబ్బారెడ్డి, మునగ సతీష్, లలితా బాయ్, హరి నారాయణ, లక్ష్మణ్ రావు, ఓబులేసు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేయడానికి నెలలు నెలలు కావాలా?

● జాబ్ కేలండర్ ప్రకటించకపోతే ఉద్యమాలు చేస్తాం



**ఉరవకొండ ఫిబ్రవరి8 (తెలంగాణ తెలుగు):** వైఎస్సార్సీపీ ఐటీ విభాగం ఆధ్వర్యంలో కొత్తపేట వద్ద నిర్వహించిన సమావేశంలో ఐటీ జిల్లా అధ్యక్షుడు వై.రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 7 నెలలు దాటినా ఇంతవరకు ఒక్క ఉద్యోగంకూడా ఇవ్వకుండా నిరుద్యోగులకు పొట్టకొడుతోంది అని అన్నారు.తొలి సంతకం చేసి 7 నెలల 20 రోజులు2024 జూన్ 13వ తేదీన చంద్రబాబు సీఎంగా బాధ్యతలు చేపట్టి తొలి సంతకం మెగా డీఎస్సీ ఫైల్‌పై పెట్టారని గుర్తు చేశారు. నారా లోకేష్ కూడా 2024 జూన్ 25వ తేదీన విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్నాక తొలి సంతకం చేసింది కూడా డీఎస్సీ ఫైల్ మీదేనని చెప్పారు. తండ్రీకొడుకులిద్దరూ డీఎస్సీ ఫైల్‌పై సంతకాలు చేసి ఈ రోజుకు సరిగ్గా.. 7 నెలల 20 రోజులన్నారు. ఇన్ని రోజులు గడిచినా మీరు పెట్టిన తొలి సంతకమే అమల్లోకి రాకుంటే ఎలాగని ప్రశ్నించారు. కేవలం 16 వేల డీఎస్సీ పోస్టులు భర్తీ చేసేందుకు చంద్రబాబు ప్రభుత్వం ఇంకా నెలలు నెలలు తీసుకుంటుందన్నారు. **ఒక్క నోటిఫికేషన్‌తో 1.25 లక్షల శాశ్వత ఉద్యోగాలు..** రాష్ట్ర విభజన తర్వాత 2014 నుంచి 2019 వరకు చంద్రబాబు సీఎంగా ఉన్నారని.. ఆ ఐదేళ్లలో చంద్రబాబు భర్తీ చేసిన ప్రభుత్వ ఉద్యోగాలు కేవలం 34,108 మాత్రమేనని తెలిపారు. 2019లో చంద్రబాబు దిగిపోయే నాటికి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్య 3 లక్షల 97 వేల 128 మంది అని తెలిపారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2019 మే 30వ తేదీన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారని అన్నారు. సరిగ్గా అదే ఏడాది అక్టోబర్ 2వ తేదీ గాంధీ జయంతి రోజు నాటికి.. అంటే సీఎంగా బాధ్యతలు తీసుకున్న నాలుగంటే నాలుగు నెలలకు ఏకంగా 1 లక్షా 25 వేల గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులను భర్తీ చేశామన్నారు. దేశ చరిత్రలో ఒకే నోటిఫికేషన్‌తో లక్షకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చారన్నారు.వైఎస్ జగన్ హయాంలో 2019 నుంచి 2024 వరకు ఏకంగా 2 లక్షల 31 వేల శాశ్వత ఉద్యోగాలను భర్తీ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా కాంట్రాక్ట్ ఉద్యోగాలు 44 వేలు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలు 3 లక్షల 73 వేలు భర్తీ చేశామన్నారు. 2019లో చంద్రబాబు దిగిపోయే సమయానికి రాష్ట్రంలో 3 లక్షల 97 వేల 128 మంది ఉద్యోగులు ఉంటే.. 2024లో వైఎస్ జగన్ దిగిపోయే సమయానికి 6 లక్షల 48 వేల మంది ఉద్యోగులు ఉన్నారంటే ఎవరి హయాంలో ఉద్యోగాలు ఎక్కువ వచ్చినట్టు? అని ప్రశ్నించారు. వైఎస్ జగన్ ఐదేళ్ల పాలనలో ఏకంగా 23 వేల టీచర్ పోస్టులను భర్తీ చేశామని అన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు వరధరాజులు బ్రహ్మారెడ్డి సుబ్బు ఆచారి జ్ఞానేశ్వర్ రెడ్డి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# లయోలాలో ఘనంగా విశ్రాంత అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందికి చిరు సత్కారం



**పులివెందుల ఫిబ్రవరి8 (తెలంగాణ తెలుగు):** పట్టణంలోని లయోలా డిగ్రీ కళాశాలలో కళాశాల కరస్పాండెంట్ ఆంటోనీ స్వామి మరియు కళాశాల ప్రిన్సిపల్ జోజీ రెడ్డి కళాశాలలో అధ్యాపకులుగా, అధ్యాపకేతర సిబ్బంది గా సేవలందించిన విశ్రాంత ఉద్యోగులందరినీ కూడా వారి సేవలను గుర్తించి వారికి ఆత్మీయంగా చిరు సత్కార కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కళాశాలకు వారు చేసిన సేవలను ఎన్నడూ లయోల సంస్థ మరిచిపోదని, వారి సేవలను ప్రస్తుతం కళాశాలలో పని చేస్తున్న ప్రతి ఒక్క అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన విశ్రాంత సిబ్బంది వారి యొక్క క్షేమ సమాచారాలు వారు పనిచేసిన తీరును వారి కష్టసుఖాలను లయోలా సంస్థలో వారు పొందిన గుర్తింపును అన్ని విషయాలను కూడా సిబ్బందితో పంచుకున్నారు. విద్య గురించి ,జీవితం గురించి, వారు పడిన కష్టాల గురించి వారు ప్రస్తుత సిబ్బంది తో ముచ్చటించారు. ఈ యొక్క కార్యక్రమం విజయవంతంగా జరిపిన మరియు ఇందులో భాగమైన ప్రతి ఒక్కరికి యాజమాన్యం ధన్యవాదములు తెలిపినది.ఈ యొక్క కార్యక్రమంలో కళాశాల డెవలప్మెంట్ కమిటీ సభ్యులు శ్రీమతి ఎమ్మనూరు కళ్యాణి రెడ్డి, డాక్టర్ సాయి నరేంద్ర కుమార్ రెడ్డి, ఉదయ్ కుమార్, వెలవలి సుధీర్ మరియు ఇతర అధ్యాపకులు , అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు

# భోజనశాల శంకుస్థాపనకు ఆహ్వానం

**ఎర్రగొండపాలెం ఫిబ్రవరి8 (తెలంగాణ తెలుగు):**ఫిబ్రవరి నెల 10వ తేదీ ఉదయం 9 గంటలకు శ్రీ వేనూతల కాటమరాజు స్వామి ఆలయం వద్ద భోజనశాల శంకుస్థాపనతో పాటు వివిధ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించుటకు ఆహ్వానించడం జరిగింది ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మాజీ రాష్ట్ర లిడ్ క్యాప్ చైర్మన్ గూడూరి ఎరిక్షన్ బాబు ని జాతీయ యాదవ సంఘం నాయకులు పి ఎల్ పి యాదవ్ గుమ్మ గంగరాజు యాదవ్ తదితరులు ఆహ్వానించారు.శనివారం సాయంత్రం ఎర్రగొండపాలెం నియోజకవర్గంలోని దేవరాజు గట్టు పాముల పోలరాజు స్వగృహంలో తేనీటి విందుకు హాజరైన ఎలక్షన్ బాబు ని కలిసి ఆహ్వానించడం అయినది. ఆలయం వద్ద విద్యుత్ శాఖ అధికారులకు మరియు గ్రామీణ నీటిపారుదల శాఖ అధికారులకు చేయవలసిన పనుల గురించి పరిశీలన చేయుటకు సోమవారం ఉదయం తనతో పాటు రావాల్సిందిగా ఆయన ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు. మార్చి నెలలో జరగనున్నటువంటి శ్రీ కాటమరాజు తిరుణాల సందర్భంగా వివిధ శాఖల అధికారుల సహకారంతోటి వివిధ గ్రామస్తుల సహకారంతోటి తిరుణాలను అంగరంగ వైభవంగా నిర్వహించుటకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తారని ఆయన హామీ ఇచ్చారు ప్రకాశం జిల్లాతో పాటు చుట్టుపక్కల ఏ జిల్లాలో కూడా జరగనంత పెద్ద స్థాయిలో కాటంరా స్వామి తిరుణాల ఉంది



# గుడ్ టచ్ - బ్యాడ్ టచ్‌పై విద్యార్థినిలు అవగాహన కలిగి ఉండాలి

● పులివెందుల అర్బన్ సీఐ నరసింహులు




**పులివెందుల ఫిబ్రవరి8 (తెలంగాణ తెలుగు):** తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తు విషయంలో ఎంత ప్రాధాన్యం ఇస్తున్నారో గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అంశంలోనూ అవగాహన కల్పించడానికి అంతకన్నా ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలి అని పులివెందుల అర్బన్ సీఐ నరసింహులు తెలిపారు. కడప జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాలనుసారం కే వెలమవారిపల్లి సచివాలయ పరిధిలోగల మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలలో శనివారం గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ నరసింహులు మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి, లేదంటే వారి జీవితంలో ఎక్కడైనా, ఎప్పుడైనా ఇది పెను సమస్యగా మారి వేధిస్తుంది అని పిల్లలకు ఎవరి వద్దయినా అసౌకర్యంగా అనిపిస్తే వెంటనే వారి గురించి ఇంట్లో చెప్పమని చెప్పాలి. వారికేదైనా చేదు అనుభవం ఎదురై ఉంటే సున్నితంగా, మెల్లగా అడిగి సమస్య తెలుసుకొని పరిష్కరించాలితెలపారు.లైంగిక దాడులకు గురవుతున్న వారిలో గ్రామీణ బాలికలే అధికంగా ఉంటున్నారు. పేద కుటుంబాల పిల్లలు కావడం, మంచి తిండి, డబ్బులకు ఆశగా చూస్తున్న ఎదురుచూపులను ఆసరాగా చేసుకొని పలువురు బరి తెగిస్తున్నారు. ఈ నేపథ్యంలో గ్రామీణ పిల్లల్లో చైతన్యం తీసుకురావాల్సిన బాధ్యత ఉపాధ్యాయినులపైనే ఎక్కువగా ఉంది. సమాజంలో జరుగుతున్న దుర్ఘటనలు చెప్పడంతోపాటు శరీరంలో ఎక్కడెక్కడ తాకితే వ్యతిరేకించాలో అర్థమయ్యేలా తెలియజేసి చైతన్యపరచాలి. శరీరానికి సంబంధించి సొంతంగా కొన్ని నియమాలు ఉంటాయని పిల్లలకు తెలియ చేయాలని. వాటిని ఇతరులు అతిక్రమిస్తున్నప్పుడు స్పందించడమే కాదు, తక్షణం వ్యతిరేకించడ మెలాగో నేర్పించాలిని అవగాహన కల్పించారు. కే వేలమ్మవారిపల్లి సచివాలయ మహిళా పోలీస్ ఎస్ పర్వీన్, సావిత్రి, మహిళా కానిస్టేబుల్స్ మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# భాజపా విజయంపై చెన్నూరులో బిజెపి నాయకులు హర్షం



**చెన్నూరు ఫిబ్రవరి8 (తెలంగాణ తెలుగు):** దేశ రాజధాని ఢిల్లీ ఎన్నికలలో భాజపా అత్యధిక స్థానాలను గెలిచిన సందర్భంగా శనివారం చెన్నూరు లో బీజేపీ నాయకులు భారీగా బాణాసంచా పేల్చి స్వీ ట్లు పంచి పెట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ అవినీతి నిర్మూలనే ధ్యేయంగా పుట్టిన ఆమ్ ఆద్మీ పార్టీ అదే అవినీతి కంపులో పడి అధికారాన్ని దూరం చేసుకున్నారని చెప్పారు. ఒక ముఖ్యమంత్రి లిక్కర్ కేసులో అరెస్ట్ కావడం ఢిల్లీ నగరం లో కాలుష్యం నివారణకు చర్యలకు చేపట్టకపోవడం మోసపూరి హామీల ఇవ్వడం వంటి పనులతో ఢిల్లీ ప్రజలు విసిగి వేసారి పోయి అభివృద్ధే ధ్యేయం గా పని చేస్తున్న ప్రధాని నరేంద్రమోడీ ని చూసి ప్రజలు భాజాపా కు పట్టం కట్టారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని హామీలు ఇచ్చినా ఒక్క సీటు కూడా ఇవ్వకుండా వారి పార్టీ ని ప్రజలు బంగాళాకాతం లో కలిపారని చెప్పారు డబుల్ ఇంజన్ సర్కార్ తో ఢిల్లీ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తారని చెప్పారు.భాజాపా మండల అధ్యక్షులు గాడి భాస్కర్, రాష్ట్ర నాయకులు మాదిరిని రామ సుబ్బయ్య, మహిళా అధ్యక్షురాలు పెడబల్లె సరోజనమ్మ, రెడ్డి ప్రసాద్, ముని సుబ్బారెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, ఎస్టి నాయకులు శ్రీనివాసులు ప్రతాప్ రెడ్డి, శివరాం, కాశి, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# ఆటోడ్రైవరు నిజాయితీకి అభినందించిన కడప చిన్నచౌక్ పోలీసులు

**కడప రూరల్ ఫిబ్రవరి8 (తెలంగాణ తెలుగు):**చిన్నచౌక్ పరిధిలోని ఎన్జీవో కాలనీకి చెందిన ఒక మహిళ ఎన్జీవో కాలనీలోని మోర్ సూపర్ మార్కెట్ దగ్గర కడప జిల్లా, ఖాజీపేట మండలం, పత్తూరు గ్రామానికి చెందిన మొయిళ్ళకాలువ రవిశంకర్ అను అతని యొక్క ఆటోలో ఎక్కి, ఓంశాంతి నగర్ దగ్గర తన యొక్క హ్యాండ్ బ్యాగ్ ను ఆటోలోనే మరిచిపోయి ఆటో దిగి వెళ్లిపోగా, తర్వాత అది గమనించిన ఆటోడ్రైవరు సదరు మహిళ యొక్క హ్యాండ్ బ్యాగ్ ను చిన్నచౌక్ పోలీస్ స్టేషన్ నందు అప్పగించగా, సదరు బ్యాగును పరిశీలించగా సదరు బ్యాగు నందు కొంత నగదు, సెల్ ఫోన్ మరియు ఏటీఎం కార్డులు ఉండగా, సదరు బ్యాగును కడప సిటీ, ఎన్జీవో కాలనీకి చెందిన మహిళకు ఆటోడ్రైవరు సమక్షంలో అప్పగించడమైనది. చిన్నచౌక్ సీఐ ఓబులేసు ఎస్సై లు రాజరాజేశ్వరరెడ్డి మరియు రవికుమార్ లు సదరు ఆటోడ్రైవరును అభినందించినారు. ఎవరైనా వ్యక్తులు ఆటోలో ప్రయాణిస్తూ ఏవైనా వస్తువులు మరిచిపోయినచో ఆటోడ్రైవరు మొయిళ్ళకాలువ రవిశంకర్ లాగా నిజాయితీగా ఆటోడ్రైవర్లు సంబంధిత పోలీస్ స్టేషన్ నందు అప్పగించి బాధితులకు చేరవేయాలని చిన్నచౌక్ పోలీసు వారు ఆటోడ్రైవర్లకు సూచించారు.



# ఏఎస్ఐ సుధాకర్‌ను తక్షణం సస్పెండ్ చేయాలి



**కడప ఫిబ్రవరి8 (తెలంగాణ తెలుగు):** ప్రజాస్వామ్య దేశంలో ముస్లింల సామ్రాజ్యమనేది ఉంటుందా అని ముస్లిం నేతలు మండిపడుతు న్నారు.కడప నగరంలోమృత్యుంజయ కుంటలో స్వచ్ఛ కార్యక్ర మంలో ఎమ్మెల్యే మాదవిరెడ్డి, తెలుగుదేశం పార్టీ పొలిట్ భ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి లు పాల్గొన్నారు. శనివారం ఈసందర్భంగా ట్రాన్స్ పార్మర్ దగ్గర ఉన్న ఏ ఎస్సై సుధా కర్ ముస్లింలపై చిన్నచూపు చూడటం తగదన్నారు. రాజ్యాంగ బద్దంగా ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ ముస్లింల పట్ల చిన్నచూపుతో నిన్నటి వరకు ముస్లిం సామ్రాజ్యం ఉండేదని,అది పోయిందని హేళన చేయడం తగద న్నారు.ముస్లింలు ఏమి చేశారని చిన్నచూపు చూస్తున్నారని మండి పడ్డారు.రాజ్యాంగం బద్దంగా ఏ కులం వారైనా ప్రజల చేత ఎన్నుకో వడతారని,వారి వలన ఏదైనా నష్టం జరిగితే వారిని దూషించు కోవచ్చు గాని,మొత్తం ముస్లింల ను దూషించడం ఎంతవరకు సమంజసమొ ఆలోచించాలన్నారు. ఈ కార్యక్రమంలో బాబు బాయ్, దస్తగిరి మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థిని అభినందించిన లండన్ సమాజ సేవకురాలు

- సదా ఫౌండేషన్ మెంటార్, లతా బాలకృష్ణన్



**కనేకల్ ఫిబ్రవరి8 (తెలంగాణ తెలుగు):** ప్రపంచాన్ని మార్చాలంటే శక్తివంతమైన ఆయుధం చదువు ఒక్కటే అనే నినాదంతో ప్రోత్సహిస్తూ,కనేకల్ మండలం పరిధిలో ఉన్న అంబాపురం గ్రామంలోని విద్యార్థిని జే అరుంధతి డిగ్రీ బికామ్ చదువుతున్నది. అ విద్యార్థిని అభినందించుటకు మరియు ఉన్నత విద్యను ప్రోత్సహించి కుటుంబ బాగోగులను అడిగి తెలుసుకోవడానికి లండన్ నుండి విచ్చేసిన సమాజాసేవకురాలు ,సదా ఫౌండేషన్ మెంటార్, లతా బాలకృష్ణన్ సహృదయభావంతో స్వాగతించిన విద్యార్థి జే అరుంధతి కుటుంబ సభ్యులు మరియు కనేకల్ మండలం మాజీ జడ్పీటీసీ కెరటాల మల్లేష్ , మరియు యర్రగుంట రంగనాథ్ , ఈ కార్యక్రమంలో అంబాపురం గ్రామ ప్రజలు మరియు బంధుమిత్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పెండింగ్ ఉన్న బి.పి.ఎస్., ఎల్.ఆర్.ఎస్.కి దరఖాస్తు చేసుకోండి

- కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి ఫిబ్రవరి8 (తెలంగాణ తెలుగు):** తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో పెండింగ్ లో ఉన్న బి.పి.ఎస్., ఎల్.ఆర్.ఎస్.కి దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ ఎన్.మౌర్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2019 వ సంవత్సరంలో దరఖాస్తు సమర్పించి ఇప్పటికీ క్రమబద్దీకరణ కాకుండా పెండింగ్ లో ఉన్న అర్జేదారులకు మార్చి 31 వ తేదీవరకు మరో అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. అలాగే 2020వ సంవత్సరంలో ప్రభుత్వం జారీచేసిన లేఔట్ రేగులరైజేషన్ స్కీం-2020 నందు అనుమతిలేని లేఔట్లు, ప్లాట్లు కమబద్ధీకరించుకోవడానికి మరో అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. భవనాలు క్రమబద్ధీకరించుకోవడం వలన ప్రత్యేకంగా ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ పొందవలసిన అవసరము లేదని, భవిష్యత్తులో భవన నిర్మాణ ఫీజు లో మినహాయింపు ఉంటుందని, ఆస్తిపన్ను పై ఎటువంటి పెనాల్టీ ఉండదని తెలిపారు. ఎల్.ఆర్.ఎస్. ను 2007 తరువాత తిరిగి అమలులోకి తేవడం.జరిగిందని అన్నారు. లేఔట్ల, ఫ్లాట్లు క్రమబద్ధీకరించుకోవడం వలన 14శాతం ఓపెన్ స్పేస్ చార్జీలు మినహాయింపు ఉంటుందని, పీనల్ చార్జీల నుండి మినహాయింపు ఉంటుందని, రోడ్డు మరియు యాజమాన్య హక్కులు ధ్రువీకరించబడతాయని తెలిపారు. కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ ఆ ప్రకటనలో తెలిపారు.



తెలంగాణ తెలుగు-వెలుగు
తెలుగు జాతీయ దినపత్రిక
ప్రతిక్షణం ప్రజల పక్షం

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేయాలి

**● వైఎస్ఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్**



**కడప ఫిబ్రవరి8 (తెలంగాణ తెలుగు):** ప్రజా సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా.. అంకిత భావంతో అధికారులు ప్రజాప్రతినిధులు పని చేయాలని జెడ్పి చైర్ పర్సన్ జేష్టాడి శారద పేర్కొన్నారు.శనివారం ఉదయం స్థానిక జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో.. జెడ్పి చైర్ పర్సన్ జేష్టాడి శారద అధ్యక్షతన వైఎస్ఆర్, అన్నమయ్య ఉమ్మడి జిల్లాల జడ్పి సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సర్వసభ్య సమావేశానికి.. వైఎస్ఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ తోపాటు, జెడ్పి సీఈవో ఓబులమ్మ, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్సీలు పి. రామసుబ్బా రెడ్డి, రామచంద్రా రెడ్డి, రమేష్ యాదవ్, బద్వేలు ఎమ్మెల్యే డా. సుధ, రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, అన్నమయ్య జిల్లా డిఆర్వో , జెడ్పి డిప్యూటీ సీఈవో మైథిలీ, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు.వైఎస్ఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అన్ని విధాలా మంచి చేసేందుకే అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. ప్రజలకు సంతృప్తి కరమైన కనీస, మౌలిక సదుపాయాలను కల్పించే దిశగా సమస్యలు లేని జిల్లాగా తీర్చిద్దేందుకు జిల్లా యంత్రాంగం పారదర్శకంగా ముందుకు సాగుతోందన్నారు. ఇప్పటి వరకు చేపట్టిన అన్ని అభివృద్ధి పలనులకు సంబంధించి ప్రభుత్వం అన్ని రకాల పెండింగ్ ఫైళ్లను క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతోందన్నారు. గతంలో చేపట్టి ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న పనులను కుడా ప్రణాళిక ప్రకారం పూర్తిచేసేలా చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. అలాగే ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో అధికారులతో పాటు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో పనిచేయాలన్నారు. సర్వసభ్య సమావేశంలో సభ్యులు లేవనెత్తిన సమస్యలను జిల్లా యంత్రాంగం పరిధిలో లేనివాటిని.. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. సర్వసభ సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశాలని... పరిశీలించి వచ్చే సమావేశం నాటికి అన్ని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. జిల్లా యంత్రాంగం, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి వైఎస్సార్ జిల్లాను రాష్ట్రంలో ఆదర్శవంతమైన జిల్లాగా నిలపాలన్న లక్ష్యంతో ముందుకు తీసుకెళుతున్నామన్నారు.సమావేశంలో తొలుత జెడ్పీ చైర్ పర్సన్ జేష్టాడి శారద మాట్లాడుతూ.. వైయస్సార్, అన్నమయ్య జిల్లాల్లోని అన్ని వర్గాలు ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా అమలు చేస్తామని, ఆ దిశగా చర్యలు చేపడతామన్నారు. జిల్లా ప్రజాపరిషత్ అధికార యంత్రాంగం, ప్రజా పరిషత్ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధుల సమన్వయంతో సమిష్టి కృషితో జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళతామన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధరకంటే.. బయట దళారులే అధిక ధరను చెల్లించి రైతులకు లాభదాయకంగా ధాన్యాన్ని పొలం వద్దకే వచ్చి కొనుగోలు చేస్తున్నారని.. ఎంపీ అవినాష్ రెడ్డి, పలువురు జెడ్పిటిసి సభ్యులు సభాముఖంగా తెలియజేశారు. జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న కష్టాలను గుర్తించి... రైతులు పండించిన పంటలకు ప్రభుత్వం కనీస మద్దతు ధరను పునర్ నిర్ణయించి.. ధాన్యాన్ని కొనుగోలు చేయాలని బరు పేర్కొన్నారు. ఈ-క్రాప్ బుకింగ్ ప్రక్రియను సరిగా చేయడం లేదంటూ.. రైతుల వివరాలు తప్పుగా నమోదు చేయడం జరిగిందని.. కావాలనే ఇలాంటి తప్పిదాలు చేయడం జరుగుతోందని, తప్పిదాలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ పి. రామసుబ్బారెడ్డి సభాముఖంగా తెలియజేశారు.ఈ సమావేశానికి వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు హాజరయ్యారు.

# ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి పార్టీ ఘన విజయం..

**● సంబరాలు చేసుకున్న జిల్లా బిజెపి శ్రేణులుం ● హనుమకొండ చౌరస్తాలో బాణసంచా పేల్చి, మిఠాయిలు పంచుకున్నా నేతలు ● హాజరైన జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి, డా.పగడాల కాళి ప్రసాద్**





**హనుమకొండ, ఫిబ్రవరి8 (తెలంగాణ తెలుగు):** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో భారతీయ జనతా పార్టీ అఖండ విజయం సాధించిన సందర్భంగా శనివారం హనుమకొండ చౌరస్తాలో బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు హనుమకొండ చౌరస్తాలో బాణసంచా పేల్చి, మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా బిజెపి అధ్యక్షులు శ్రీ కొలను సంతోష్ రెడ్డి మాట్లాడుతూ.. ఢిల్లీ ఫలితాలు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పై ప్రజల విశ్వాసానికి నిదర్శనం అని, మోదీ లక్ష్యాలను అందుకోవడంలో ఢిల్లీ పాత్ర కీలకం అని, ఢిల్లీలో బీజేపీ ఘన విజయం సాధించడం శుభపరిణామం అని, డబుల్ ఇంజిన్ సర్కార్ ద్వారానే అభివృద్ధి సాధ్యం అని బీజేపీ హామీలను ప్రజలు నమ్మి బిజెపికి 27 సంవత్సరాల తర్వాత ఢిల్లీ లో పగ్గాలు అప్పచెప్పరు అని, రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి జెండా ఎగురవేయడం ఖాయం అని,ఢిల్లీ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి గాడిద గుడ్డు ఇచ్చి వారి స్థాయిని తెలియజేశారు అని అన్నారు. ఈ సందర్భంగా ఈ గెలుపు కొరకు అహర్నిశలు కృషి చేసిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అందరికీ అభినందనలు తెలియజేస్తున్నామని అన్నారు. బిజెపి రాష్ట్ర నాయకులు, డా పగడాల కాళి ప్రసాద్ మాట్లాడుతూ.. ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించి 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ కోటపై బీజేపీ జెండా ఎగురవేశారు అని 12 ఏళ్ల ఆమ్ఆద్మీ పార్టీ పాలనకు ఫుల్‌స్టాప్ పెట్టి ఢిల్లీ ప్రజలు అవినీతి AAPని తిరస్కరించారు. అని, కాంగ్రెస్ పార్టీని వరుసగా మూడోసారి మట్టికరిపించారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపికి చారిత్రాత్మకమైన విజయాన్ని అందించారు అని అన్నారు. I.N.D.I కూటమి లోని పార్టీలు ప్రచారం చేస్తున్న విభజన రాజకీయాల కంటే మన ప్రధాని నరేంద్ర మోడీ తిరు మోడీ అభివృద్ధి రాజకీయాలను ప్రజలు ఎంచుకున్నారని నేటి ఫలితాలు స్పష్టం చేశాయి అని అన్నారు. ఈ అద్భుతమైన విజయం కోసం పనిచేసిన ప్రతి నాయకులు మరియు కార్యకర్తలందరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ సంబరాలలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రావుల సుదర్శన్, జిల్లా నాయకులు ముత్యాల శ్రీనివాస్,నర్మెట్ట శ్రీనివాస్ రావు, రవీందర్ రెడ్డి, చాంద్ పాషా, సంపత్ రెడ్డి, కొండం రవీందర్ రెడ్డి, జన్ను మధు, సంద్ర మధు, దొంతుల వాసుదేవ రెడ్డి, చల్లా జైపాల్ రెడ్డి, వలబోజు శ్రీనివాస్, కే. కళ్యాణ్, వరంగంటి రఘు, రెనుకుంట్ల కళ్యాణ్, ఎల్లారెడ్డి, కురిమిండ్ల సది, ఆడేపు రాజు, కుడికాల ప్రసాద్, గొర్రె ఓం ప్రకాష్, గంధసిరి శ్రీకాంత్, మధుచంద్ర యాదవ్, భగవాన్ ఉపాధ్యాయ, రేవంత్, రామకృష్ణ, తిరుపతి రెడ్డి, అనిల్ యాదవ్, అభిషేక్, దివ్య, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

# ఆటలు ఆత్మ విశ్వాసాన్ని పెంపొందిస్తాయి...

**● ప్రభుత్వం ఆటలకు అధిక ప్రాధాన్యత ఇస్తుంది**

**● శ్రీచైతన్య స్కూల్స్ జోనల్ లెవెల్ రాష్ట్ర స్థాయి పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రదానం చేసిన సుడా చైర్మన్**



**కరీంనగర్,ఫిబ్రవరి8 (తెలంగాణ తెలుగు):**కరీంనగర్ జిల్లాలో కొత్తపల్లి మండలంలోని చింతకుంట శ్రీ చైతన్య సీబీఎస్ఈ సిఓఐపీఎల్ పాఠశాలలో ఘనంగా కరీంనగర్, మంచిర్యాల, సిద్ధిపేట, నిజామాబాద్ జోనల్స్ లెవెల్ రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.శ్రీ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ సీమా మేడం జిఎం నాగేంద్ర చైర్మన్ శ్రీధర్ డైరెక్టర్ శ్రీవిద్యా కరీంనగర్ జోన్ ఏజీఎం ఏం రాజు మంచిర్యాల జోన్ ఏజీఎం అరవింద్ రెడ్డి సిద్దిపేట జోన్ ఏజిం మధుసూదన్ రెడ్డి నిజామాబాద్ జోన్ ఏజీఎం సతీష్ రెడ్డి ఏజిఎం సదాశివరెడ్డి జోనల్ అకాడమిక్ కోఆర్డినేటర్ ప్రవీణ్ కొత్తపల్లి ఎంఈవో ఆనంద్ చింతకుంట మాజీ సర్పంచ్ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.కరీంనగర్ సీబీఎస్ఈ సీఈఓ ఐపీఎల్ ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ ఆచార్య జెండా ఊపి రాష్ట్ర స్థాయి పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులందరూ చదువులోనే కాదు ఆటలలో కూడా రాణించడానికి ఇటువంటి ఆటల పోటీలు దోహదపడతాయని అన్నారు.నేడు రాష్ట్రస్థాయిలో మరియు జాతీయస్థాయిలో మన రాష్ట్ర నుంచి అనేకమంది ప్రతిభను కనబరుస్తున్నారని శ్రీ చైతన్య పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు శ్రీలంక మరియు థాయిలాండ్ లో జరిగిన చేసోబర్ జాతీయస్థాయి పోటీలలో శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థిని సహస్ర క్రికెట్ అండర్ 19 వరల్డ్ కప్ లో మన రాష్ట్రం నుంచి త్రిష అనే అమ్మాయి జాతీయస్థాయిలో వరల్డ్ కప్ సాధించడంలో కీలకపాత్ర పోషిం చడం గర్వించదగ్గ విషయం అన్నారు. విద్యార్థులు మానసికంగ మరియు శారీరకంగా అభివృద్ధి చెందాలంటే వాళ్లకి ఆటలు అనేది అవసరమని గెలుపు ఓటములు సహజమని విద్యార్థిని విద్యార్థులు అందరూ క్రీడా స్ఫూర్తిని కొనసాగిస్తూ చదువుల్లో కూడా రాణించాలని నరేందర్ రెడ్డి అన్నారు.రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్న జట్లు కబడ్డీ, కొక్కో, వాలీబాల్, త్రో బాల్, చెస్, క్యారం, 100 మీటర్స్ రన్నింగ్. దాదాపు 60 బ్రాంచుల నుండి,కరీంనగర్ మంచిర్యాల నిజామాబాద్ సిద్దిపేట జోన్ల నుంచి దాదాపు 600 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు గెలిచిన జట్ల అందరికీ నరేందర్ రెడ్డి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ సీబీఎస్ఈ సివో ఐపిఎల్ ప్రిన్సిపాల్ రాజకుమార్ ఆచార్య గెలుపొందిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు శ్రవణ్ నాయక్, దండి రవీందర్,అస్థపురం తిరుమల,స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం



**చిట్యాల, ఫిబ్రవరి8 (తెలంగాణ తెలుగు):** చిట్యాల మండలం, జూకల్ గ్రామంలోని BNR గార్డెన్స్ నందు మండల పార్టీ అధ్యక్షుడు అల్లం రవీందర్ గారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన చిట్యాల మండల స్థాయి బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి మరియు వరంగల్ జిల్లా జడ్పీ మాజీ ఛైర్పర్సన్ , భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి . మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ..ఈ సమావేశం ఏర్పాటు ముఖ్య ఉద్దేశ్యం వచ్చే వారంలోపు స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్న తరుణంలో స్థానిక ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా మనం గ్రామ స్థాయిలో బిఆర్ఎస్ పార్టీ పని చేయాల్సిన అవసరం ఉంది.గ్రామాలను పట్టణాలకు దీటుగా అభివృద్ధి చేసే దిశగా మన తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి గ్రామంలో పల్లె ప్రగతి కార్యక్రమాన్ని చేపట్టి గ్రామాన్ని పారిశుధ్య రహిత గ్రామాలుగా తీర్చిదిద్దారు.ప్రజలు రెండు రకాలుగా ఉంటారు మంచి చేసిన వాడిని గెలిపించాలని, మాట తప్పిన వాడిని బొందపెట్టాలని. మాట తప్పిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తప్పకుండా ప్రజలు బొందపెట్టడం పకఈ కార్యక్రమంలో చిట్యాల మండల బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల మున్సిపల్ పాయిలెట్ పాజెక్ట్ ఎంపిక ఏరియల్ సర్వే



**జగిత్యాల,ఫిబ్రవరి8 (తెలంగాణ తెలుగు):** పట్టణంలో గాల్లో హెలికాప్టర్ చెక్కర్లు కొడుతుందంటి ప్రజలు ఆసక్తిగా చూస్తున్నారు. హెలికాప్టర్ కింది నుంచి వెళ్లడంతో పిల్లలు కేరింతలు కొడుతుండడంతో పెద్దలు ఆసక్తిగా చూస్తున్నారు., హెలికాప్టర్ భారీ శబ్దంతో జిల్లా జగిత్యాల పట్టణ పరిసరాల్లోనే చక్కర్లు కొడుతుంది. పట్టణంలో భూముల వివరాలు, భవనాల సంఖ్య, ప్రభుత్వ భూములు కబ్జాకు గురికాకుండా ఉండాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో 20 మున్సిపాలిటీ లు ఎంపిక చేయగా అందులో పైలెట్ ప్రాజెక్టు కింద జగిత్యాల ఎంపికైంది, ఈ నేపథ్యంలో అధికారులు హెలికాప్టర్ ద్వారా పూర్తి సర్వే చేసి నక్ష రూపొందించి బోర్డర్లు గుర్తించనున్నారు.

## బాలికలు అన్ని రంగాలలో రాణించాలి: జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

**జగిత్యాల,ఫిబ్రవరి8 (తెలంగాణ తెలుగు):** బాలికలు అన్ని రంగాలలో రాణించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. బేటి బచావో బేటి పడావో కార్యక్రమ దశాబ్ది ఉత్సవాన్ని పురస్కరించుకొని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలికల క్రీడా పోటీలను కలెక్టర్ శనివారం ప్రారంభించారు. స్వామి వివేకానంద మినీ స్టేడియంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ ఆడపిల్లలు చదువుతోపాటు ఆట, పాటలలో కూడా రాణించాలన్నారు. క్రీడలతో శారీరక, మానసిక దృఢత్వం లభించడమే కాకుండా క్రీడల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన బాలికలకు విద్య, ఉద్యోగాలలో కూడా మంచి అవకాశాలు లభిస్తున్నాయన్నారు. దేశానికి క్రీడారంగంలో పేరు ప్రఖ్యాతులు సాధించిపెట్టిన పీవీ సింధు, సైనా నెహ్వాల్, నికాత్ జరీనా లాంటి మహిళ క్రీడాకారులను ఆదర్శంగా తీసుకొని ఆడపిల్లలు ముందుకు వెళ్లాలన్నారు. ఆర్డీవో మధుసూదన్ గౌడ్, జిల్లా సంక్షేమ అధికారి బోనగిరి నరేష్, జిల్లా విద్యాధికారి రాములు, తాసిల్దార్ రామ్మోహన్ అధికారులు పాల్గొన్నారు.





# ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయులు ప్రజా స్వామ్యాన్ని కాపాడాలి

**● మహిళా న్యాయ వేదిక**

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమా రాజేందర్ గౌడ్**



**వరంగల్,ఫిబ్రవరి8 (తెలంగాణ తెలుగు):** న్యాయ వేదిక వరంగల్ జిల్లా అధ్యక్షురాలు అనుష ముదిరాజ్ అధ్యక్షతన ఉపాధ్యాయుల సమావేశం జరిగినది. ఈ సమావేశంలో పాల్గొన్న మహిళా న్యాయ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమా రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ గతంలో కార్పొరేట్ విద్యా సంస్థల వ్యాపారిని ఎన్నికల్లో పట్ట భద్రులు గెలిపించారు అతను విద్యా వ్యాపారాన్ని అరు కాలేజిలు మూడు యూనివర్సిటీ లగా పెంచుకుని పేద ప్రజలకు విద్యా అందని ద్రాక్ష గా మార్చారు అ సంపాదన తో ఎమ్మెల్యే గా కూడా గెలిచారు గత ఎన్నికల్లో బీసీ కార్డు పేరుతో మల్లయ్య నుఎమ్మెల్సీ గా గెలిపించాం బైక్ పై తిరిగే మల్లయ్య హెలికాప్టర్ లో తిరుగుచున్నారు తప్ప పేద ప్రజలగొంతుక గా గ్రామీణ ప్రాంతాలలోని విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం చట్ట సభలలోపోరాటం చేయలేదు పట్ట భద్రులు గెలిపించిన ఆశలు అడియాశలయ్యాయి గ్రామీణ ప్రాంతాల పాఠశాలలో కనీస సౌకర్యాలు. లంట్రిన్ లు భాత్ రూమ్ లు లేక బాలికలు మహిళా టీచర్లు ఎన్నో ఇబ్బందులు పడుచున్నారు చెట్ల పొదలే వారిపాలిట వాస్ రూమ్ లుగా మారాయి ఇలాంటి A/c గదుల్లో విద్యా వ్యాపారం చేస్తూ A/c కార్లలో తిరిగే వారిని ఎమ్మెల్సీ గా గెలిపిస్తే గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ విద్యా రంగ సమస్యలను గాలికి వదిలేస్తున్నారు ప్రైవేట్ కార్పొరేట్ విద్యా వ్యాపారులను గెలిపించి పేద విద్యార్థులకు శాపంగా మారొద్దు ఓటు కు నోటును అందించి ప్రజా స్వామ్యం ను ఖూనీ చేస్తున్న విద్యా వ్యాపారులను ఓడించాలని మహిళా న్యాయ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమా రాజేందర్ గౌడ్ ఉపాధ్యాయులను కోరారు.

## కూల్చిన పాఠశాల స్థలంలో కొంత స్థలాన్ని గిరిజన ఆశ్రమ పాఠశాలకు కేటాయించాలి

- కురవి ఎమ్మార్వోకి పిడిఎస్యు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేత
- ఆ స్థలంలోనే కొత్త పారిగోడ నిర్మించాలి
- ప్రైవేటు కమర్షియ అవసరాలకు స్థలాన్ని కేటాయించకూడదు
- పాత ఫర్నిచర్ ను ప్రభుత్వ నిబంధనల ప్రకారం వేలంపాట నిర్వహించాలి
- వేలంపాట ద్వారా వచ్చిన నిధులను విద్యార్థుల సంక్షేమానికి ఉపయోగించాలి
- ఈ స్థలాన్ని ఇతర ప్రయోజనాలకు వాడితే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం
- పిడిఎస్యు జిల్లా కార్యదర్శి బానోత్ దేవేందర్



**కురవి, ఫిబ్రవరి8 (తెలంగాణ తెలుగు):** మండలంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల కూల్చివేసిన స్థలంలో కొంత భాగాన్ని కురవి గిరిజన ఆశ్రమ పాఠశాలకు కేటాయించాలని పిడిఎస్యు ఆధ్వర్యంలో మండల ఎంఆర్ఓ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ మాట్లాడుతూ పాఠశాల పారిగోడను కూల్చి కొంత స్థలాన్ని కేటాయించి, అదే ప్రదేశంలో కొత్త పారిగోడను నిర్మించాలని కోరారు. గత 70 సంవత్సరాలుగా విద్యార్థులకు సేవలందించిన ఈ స్థలాన్ని ప్రైవేట్ కమర్షియల్ అవసరాలకు వినియోగించకూడదని, ఇది విద్యారంగానికి కేటాయించాల్సిన ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు. ఈ స్థలాన్ని విద్యా ప్రయోజనాల కోసమే ప్రభుత్వ అధికారులు కేటాయించకపోతే, ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. పాత పాఠశాల భవనంలోని ఫర్నిచర్, తలుపులు, కిటికీలు, బల్లలు, కుర్చీలు మొదలైన వాటిని ప్రభుత్వ నిబంధనల ప్రకారం వేలం పాట నిర్వహించి, వచ్చిన నిధులను విద్యార్థుల సంక్షేమానికి వినియోగించాలని డిమాండ్ చేశారు. అక్రమ ప్రయోజనాలకు వాడితే కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించిన పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్. విద్యార్థుల హక్కులను కాపాడేందుకు ఎప్పుడైనా ఉద్యమానికి సిద్ధంగా ఉంటామని స్పష్టం చేశారు. ఈ యొక్క స్థలాన్ని కురవి గిరిజన ఆశ్రమ పాఠశాలకు కొంత స్థలాన్ని కేటాయించి పారి గోడను నిర్మించిన కృషి చేయాలని అధికారులను కోరారు. విద్యార్థుల హక్కుల కోసం పోరాటం చేస్తున్న పిడిఎస్యు నాయకత్వం, ఈ డిమాండ్లను త్వరలోనే నెరవేర్చాలని ప్రభుత్వ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంగీత, రమాదేవి విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష డప్పులు, వేల గొంతుల కార్యక్రమానికి 10 డప్పులు అందించిన పసునూరి మనోహర్


**హనుమకొండ, ఫిబ్రవరి8 (తెలంగాణ తెలుగు):** హనుమకొండ కాజీపేట చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు రేణిగుంట్ల ఉమా మహేష్ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి మద్దతుగా ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పసునూరి మనోహర్ ఎమ్మార్పీఎస్ నాయకులకు 10 డప్పులు అందించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు బండారి సురేందర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ.. జనాభాలో రెండవ పొజిషన్లో ఉన్న మాల ఉపకులాలకు ఐదు శాతం ఇచ్చి, అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు తొమ్మిది శాతం ఇవ్వడం సరైంది కాదని, 11 శాతం రావలసిన రిజర్వేషన్లు తొమ్మిది శాతానికి తగ్గించడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం మాలల మీద ఉన్న ప్రేమను మరొకసారి చాటుకున్నదని ఎద్దేవా చేశారు. అదేవిధంగా ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పసునూరి మనోహర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో మాదిగ జనాభా అధికంగా ఉందని, ఆ విషయం కూడా రాష్ట్ర ప్రభుత్వ సర్వేలో తేలిందని, ఆ దిశగా చూసుకున్న 11% రావాల్సిందే అని, అయితే 9% కాకుండా 10 శాతం రిజర్వేషన్ పెంచి ఇవ్వాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు పిల్లి క్రిస్టఫర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొడ్డు దేవయ్య, కొండ్ర తిరుపతి, మునిగాల దాసు, సిలువేరు కరుణాకర్, అరుంధతి, మాదిగ కుల సంక్షేమ సంఘం గౌరవ సలహాదారులు అడ్వకేట్ దుబాసి నర్సింగరావు, కో- కన్వీనర్ రామగిరి శ్రీనివాస్, మునగాల ప్రసాద్, బొజ్జంపల్లి నరసింహారావు, వనపాకల రాజేందర్, నదునూరి చిన్న, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి కాజీపేట మండలాధ్యక్షులు రాజారపు క్రాంతి కుమార్, నాయకులు అరుణ్ రాజ్, సారంగపాణి, కిరణ్, స్వరాజ్, రాజు, పృధ్వి, గొర్రె మోహన్, నాగరాజ్, రామచంద్ర రావు, నాగేశ్వరరావు, శ్రీనివాస్ రావు, మల్లికార్జున్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలలో స్ఫూర్తి కార్యక్రమం

**● పాఠశాల సందర్శించిన డిఆర్డిఓ కౌసల్యాదేవి**





**నర్సంపేట,ఫిబ్రవరి8 (తెలంగాణ తెలుగు):** జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం స్ఫూర్తి అనే కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని మొత్తం14 పాఠశాలల్లో బాలబాలికల యొక్క జీవన నైపుణ్యాలు అనే అంశం పైన జిల్లా అధికారులచే విద్యార్థు లకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ లైఫ్ స్కిల్స్ లో భాగంగా స్వీయ అవగాహన నైపుణ్యాలు సహనం భవతి నైపుణ్యాలు సమస్య పరిష్కారం నైపుణ్యం నిర్ణయాలు తీసుకునే నైపుణ్యం ప్రతిభా పూర్వక భావవ్యక్తీకరణ నైపుణ్యం విమర్శనాత్మక ఆలోచన నైపుణ్యం సృజనాత్మక ఆలోచన నైపుణ్యం పరస్పర వ్యక్తిగత సంబంధాల నైపుణ్యం ఉద్వేగాలను ఎదుర్కొనే నైపుణ్యం ఒత్తిడి నియంత్రణ నైపుణ్యం మొబైల్ ఫోన్ వాడటం వల్ల విద్యార్థులకు కలిగే నష్టాలు ఆత్మహత్యల నివారణ మొదలైన పై అంశాలపై జిల్లా అధికారులు ఆయా స్కూల్ లలో విద్యార్థులకి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా అశోక్ నగర్ గ్రామంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో డిఆర్డిఓ కౌసల్యాదేవి సందర్శించి మాట్లాడుతూ విద్యార్థుల్లో వివిధ రకాల నైపుణ్యాలు ఎలా పెంపొందించుకోవాలి లేదా వృద్ధి చేసుకోవాలి అనే విషయాలపై అందరూ విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఖానాపూర్ స్పెషల్ ఆఫీసర్ పి . మేనక మరియు ఉపాధ్యాయ బృందం. మల్లారెడ్డి ఆర్టీడి హెడ్మాస్టర్. ఏపీఎం సుధాకర్. సీసీ నర్సయ్య, ఈజిఎస్ టీఏ సుధాకర్.విఓఏ లు, ఎఫ్ఏ పాల్గొన్నారు.

## పురాణం సంతోష్ కుటుంబాన్ని పరామర్శించిన అంబాల చంద్రమౌళి మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా ఇన్చార్జ్



**టేకుమట్ల,8 (తెలంగాణ తెలుగు):** టేకుమట్ల మండలం పంగిడిపల్లి గ్రామ నివాసి అయిన పురాణం సంతోష్ మొగుళ్లపల్లి ఎస్సీ హాస్టల్ లో 9వ తరగతి చదువుతున్నారు ప్రతిరోజు లాగానే ఉదయం 8:30 ప్రాంతాన హాస్టల్ నుండి పురాణం సంతోష్ ఫ్రెండ్ మోతే సాంబశివ అనే వ్యక్తులు జెడ్ పి హెచ్ ఎస్ స్కూలుకు బయలుదేరి వెళుతుండగా మార్గమధ్యలో దండు రాకేష్ తండ్రి మల్లయ్య అనే వ్యక్తి ఈరోజు స్కూలుకు పోకపోయినా ఏమీ కాదురా మా పొలం దగ్గరికి వెళ్లి మంచినీళ్లు కలుపుతీస్తున్న కూలి పని వాళ్లకు ఇచ్చి తిరిగి వద్దామని చెప్పగా మేము రాము స్కూలుకు వెళ్దామని చెప్పినప్పటికీ కూడా బలవంతంగా దండు రాకేష్ అనే వ్యక్తి పొలం పనులకు తీసుకు వెళ్లడం జరిగింది వారి వ్యవసాయ వాగు లో పెట్టినటువంటి వాటర్ పంపు నీరు పోయకపోగా సంతోష్ ని వాటర్ లోనికి దిగి మోటార్ ఫుట్బాల్ పైపుని పైకి లేపమని చెప్పి సంతోష్ నీటిలోపలికి దింపి ఫుట్బాల్ లేపి పట్టుకోగా పైకి ఎక్కక ముందే మోటారు స్విచ్ ఆన్ చేసి కరెంటు షాక్ గురి అయ్యాడేమో అని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.సంతోష్ అక్కడికక్కడే మృతి చెంది వాగులో పడిపోయాడు . తదనంతరం అక్కడ ఉన్నటువంటి దండు రాకేష్ తండ్రి మల్లయ్య మరియు రాకేష్ తల్లి విషయం తెలుసుకొని చనిపోయిన విషయం బయటికి తెలవకుండా చేయాలనే తరుణంలో వారు తన వెంట వెళ్ళిన మోతే సాంబశివ నీ చంపుతామని భయభ్రాంతులకు గురి చేయడం.విషయం పోలీసులకు తెలిసింది విషయం తెలుసుకున్న పోలీసు వారు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని డెడ్ బాడీని వాగులో నుండి పైకి తీసుకొచ్చి పోస్టుమార్టం నిమిత్తం హాస్పిటల్ కి పంపించడం జరిగింది తదనంతరం పోలీస్ వారు అనుమానాస్పద మృతిగా కేసును దర్యాప్తు కొనసాగిస్తున్నారు అని అంబాల చంద్రమౌళి మాదిగ ఆవేదన వ్యక్తం చేశారు జెడ్ పి హెచ్ ఎస్ స్కూలుకు వెళుతున్న సంతోష్ ను అకారణంగా పొలం పనులకు తీసుకువెళ్లి అతని చావుకు కారణమైనటువంటి దండు రాకేష్ అతని తల్లి తండ్రి మల్లయ్యలపై బాల కార్మికుల చట్టం మరియు పురాణం సంతోష్ బుడిగా జంగాల తెలిసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మరియు మర్డర్ కేసులు పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవలసినదిగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి అంబాల చంద్రమౌళి మాదిగ.కోరడం జరిగింది ఒకవేళ బాధిత కుటుంబానికి చట్టపరమైన న్యాయం జరగకపోతే న్యాయం జరిగేంత వరకు ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాలు జిల్లా వ్యాప్తంగా అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా నైనా దశల వారి ఉద్యమాలు చేసి బాధిత కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు అండగా ఉంటామని అంబాల చంద్రమౌళి మాదిగ బాధిత కుటుంబానికి హామీ ఇవ్వడం జరిగిందిఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జయశంకర్ భూపాలపల్లి జిల్లా సీనియర్ నాయకులు నోముల శ్రీనివాస్ మాదిగ ఎంఎస్పి భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి గాజుల బిక్షపతి మాదిగ ఎంఎస్పి జిల్లా సీనియర్ నాయకులు రేణికుంట్ల సంపత్ మాదిగ ఎమ్మెస్ ఎఫ్ మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ మాదిగ మండల సీనియర్ నాయకులు అక్కల భద్రయ్య మాదిగ బేడ బుడగ జంగం జిల్లా అధ్యక్షులు తూర్పాటి శ్రీకృష్ణ బేడ బుడగ జంగం జిల్లా నాయకులు పెద్ద రాయ బోసు బేడ బుడగ జంగం మండల అధ్యక్షులు తూర్పాటి రాజు మండల నాయకులు మోతే హరీష్ తూర్పాటి శంకర్ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయ వేదిక భూపాల పల్లి జిల్లా కార్యదర్శిగా మల్యాల పెద్ద రవి



**రేగొండ,ఫిబ్రవరి8 (తెలంగాణ తెలుగు):** భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం తిరుమల గిరి గ్రామానికి చెందిన మల్యాల పెద్ద రవి ని సామాజిక న్యాయ వేదిక భూపాల పల్లి జిల్లా కార్య దర్శి గా నియమిస్తూ న్యాయ వేదిక జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రొంటాల లింగా రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు గతం లో కుల ఉద్యమాలలో పని చేసిన రవి సమా సమాజం సామాజిక న్యాయ ప్రతి కులంలో మే మెంత మందిమో మాకంత వాటికోసం పోరా డుచున్న కుల సంఘాల ఐక్య వేదిక లో పనిచేస్తూ రాజకీయ సామాజిక ఆర్థిక సమానత్వం కోసం పనిచేస్తానని రవి ఈ సందర్భంగా తెలిపారు తనను గుర్తించి జిల్లా కార్య దర్శి గా ని యమించిన జిల్లా రాష్ట్ర నాయకులకు రవి కృతజ్ఞతలు తెలిపారు

## ఢిల్లీలో బిజెపి గెలుపుపై హర్షం

**- బిజెపి మండల అధ్యక్షుడు నాయని శ్రీనివాస్**



**బయ్యారం,ఫిబ్రవరి8 (తెలంగాణ తెలుగు):**దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో బిజెపి విజయ దుందుభి మోగించడంతో మండల కేంద్రంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ బస్టాండ్ సెంటర్లో టపాసులు పేల్చి సంబరాలు జరిపారు.ఈ సందర్భంగా నాయనీ శ్రీను మాట్లాడుతూ ఢిల్లీలో గెలుచుడే కాదు దేశమంతా గెలవబోతున్నామని రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో జరిగే స్థానిక ఎన్నికల పోరులో బిజెపి పార్టీ జెండా ఎగరవేస్తామని, ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం సుస్థిర పాలన అందిస్తుందని ప్రజలలో విశ్వాసం మరింత పెరిగిందనడానికి ఢిల్లీ విజయమే నిదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తుమ్మల శ్రీను, చంద్రయ్య,బిజ్జా కనకయ్య, దిడ్డి వీరబాబు పాల్గొన్నారు.

## భౌతికయానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మాజీ మంత్రి సత్యవతి రాథోడ్

**- ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్ రావు**

**కురవి,ఫిబ్రవరి8 (తెలంగాణ తెలుగు):**మండలం లోని నల్లెల్ల గ్రామ మాజీ సర్పంచ్,కురవి మండల సర్పంచ్ ల ఫోరం మాజీఅద్యక్షులు, సుధాకర్ రెడ్డి శనివారం తెల్లవారుజామున నల్లెల లోని వారి స్వగృహంలో ఆకస్మికంగా మృతిచెందగా నల్లెల్ల వారి స్వగృహన్నికి మాజీ మంత్రి ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్ రావు చేరుకొని బౌతికాయనికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వారి వెంట బి ఆర్ యస్ నాయకులు గుగులోత్ రవి నాయక్, నెహ్రూ నాయక్,బొడ శ్రీను,బాధే నాగయ్య,ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి,గుండెబోయిన సూరయ్య,బొమ్మకంటి వెంకట్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





# కేజ్రీవాల్ పతనం ఓ గుణపాఠం



రాజకీయాల్లో అవినీతిని ఊడ్చేస్తానంటూ ప్రగల్భాలు పలికి ..రాజకీయంగా అందలం ఎక్కి..అవినీతిని కేరాఫ్ అడ్రస్‌గా మార్చుకున్న ఆప్ పార్టీని ఢిల్లీ ప్రజలే ఊడ్చి పడేశారు. అవినీతికి వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన కేజ్రీవాల్ కేవలం ప్రధాని పీఠంపై కన్నేసి ఎప్పుడైతే రాజకీయాలు మొదలు పెట్టారో అప్పుడే ఆయన పతనం ప్రారంభం అయ్యిందని చెప్పాలి. అవినీతి వ్యతిరేక రాజకీయాలు కొనసాగించివుంటు కేజ్రీవాల్ రాజకీయాల్లో వజ్రంలా నిలిచేవారు. దేశ ప్రధాని పదవి కోరుకోకుండానే వచ్చేది. రాజకీయాలకు చుక్కానిగా ఉండేవారు. కానీ ఆయన ఢిల్లీలో పాగా వేయడంతోనే ఇక తనకు ఎదురులేదన్న రీతిలో అవినీతి పంకిలంలో కూరుకు పోయారు. ఆయన మంత్రులు, అనుచరులు, ఎమ్మెల్యేలు అంతా అందులో దిగబడ్డారు. యధారాజా తథా ప్రజా..అన్న సామెతలాగా ఆయనలాగే ఆయన అనుచరగణం రాజకీయాలు నడిపింది. అవినీతి అన్నది అగ్నికణం లాంటిది. దానిని పట్టుకుని సాగాలంటే ధైర్యం కావాలి. కానీ కేజ్రీవాల్ అలాంటి ప్రయత్నాలు చేయలేదు. అందుకే పదేళ్లుగా అందలమెక్కించిన ఢిల్లీ ప్రజలు విసుగుచెంది ఊడ్చేశారు. అన్నాహజారే అవినీతి వ్యతిరేక ఉద్యమంలో చేరిన కేజ్రీవాల్ ఓటమిని ఇప్పుడు హజారేనే అభినందించే పరిస్థితి వచ్చింది. అవినీతికి దూరంగా ఉండాలని ఆయన పదేపదే హెచ్చరించినా కేజ్రీవాల్ పెడచెవిన పెట్టారు. అవినీతి వ్యతిరేక రాజకీయాలకు తానొక బ్రాండ్ అని ప్రచారం చేసుకున్న కేజ్రీవాల్ దానికి కట్టుబడి ఉండలేదు. అనేక అవినీతి కేసుల్లో తానూ, తన అనుయాయులు ఇక్కుకుని విలవిల్లాడుతూ..కేవలంమోడీని చూపి రాజకీయం చేశారు. అరవింద్ కేజ్రీవాల్..అవినీతి మరకలతో ఇప్పుడు మరోమారు తన అదృష్టాన్ని పరీక్షించుకుని పట్టుతప్పారు. అవినీతి చుట్టూ కేజ్రీవాల్ అల్లుకు పోయారని తెలుసుకున్న ప్రజలు ఇప్పుడు ఊడ్చేశారు. అవినీతికి వ్యతిరేకంగా జన లోక్‌పాల్ బిల్లుకోసం అన్నాహజారే నేతృత్వంలో జరిగిన ఉద్యమమే ఆమ్ ఆద్మీ పార్టీ ఆవిర్భావానికి దారితీసింది. ఢిల్లీ వీధుల్లో ఒకప్పుడు సంచలనంగా మారిన ఆప్ ఇప్పుడు అడ్రస్ గల్లంతయ్యిందనే చెప్పాలి. ఈ ఎన్నికల్లో బిజెపి బాగా కష్టపడి పనిచేసిందనే కన్నా, ఆప్ తన సైద్ధాంతికత నుంచి తప్పుకోవడమే ఓటమికి కారనమని చెప్పుకోవాలి. ప్రజలకు ఉచిత బస్సు, ఉచిత కరెంట్, ఉచిత విద్య లాంటి నినాదాలతో మార్మోగించిన కేజ్రీవాల్ అసలు సమస్యలు పక్కన పెట్టారు. ఢిల్లీ వాతావరణ కాలుష్యంపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మంచినీటి సరఫరాకు కారణమైన యమునా నది కాలుష్యం గురించి మాట్లాడలేదు. మోడీని, బిజెపిని విమర్శించడమే రాజకీయంగా ముందుకు సాగారు. అందుకే పదేళ్లుగా అధికారంలో ఉన్నా..లాభం లేకుండా పోయిందని ప్రజలు ఆలోచించారు. చివరకు కేజ్రీవాల్‌ను కూడా ఓడించేలా చేశారు. సిఎం అతిశీని కూడా ఓడించారు. రాజకీయాల్లో హీరియిజం ఉండాలి. శత్రువును ఎదుర్కొనే ధైర్యం ప్రదర్శించాలి.

కానీ అలాంటివేవీ కేజ్రీవాల్ చేయలేదు. రాజకీయాల్లో అవినీతి అంతం ఆవాలంటే ఆప్ రావాలన్న పార్టీగా గుర్తింపు తెచ్చుకున్న ఆప్ అనతి కాలంలోనే అవినీతి పార్టీగా ముద్ర వేసుకుంది. ఈ క్రమంలో ఢిల్లీలో ఓటమి అన్నది కేజ్రీవాల్ స్వయంకృతం. నిజాయితీగా ఢిల్లీలో పాలన చేసివుంటే ఆయన ప్రతిభ ఇనుమడించేది. ప్రజలు ఆదరించేవారు. కానీ అది వదిలిపెట్టి దేశమంతా తిరిగి, తానే ప్రధాని కావాలన్న దురాలోచనలో రాజకీయాలు చేసి చతికిలపడ్డ తీరు..భారత రాజకీయాల్లో ఓ గుణపాఠం లాంటివి. అవినీతిపై పోరాటంలో కాంగ్రెస్‌పై యుద్ధం ప్రకటించిన కేజ్రీవాల్..అనతి కాలంలోనే దేశ ప్రజల మనసులు గెల్చుకున్నారు. ప్రజలు రాజకీయ నాయకుల అవినీతి పట్ల ఎంత అసహ్యంగా ఉన్నారనడానికి కేజ్రీవాల్ ఎదుగుదలే కారణం. కానీ అనతి కాలంలోనే కేజ్రీవాల్ నిజస్వరూపం బయటపడింది. ఆయన ముసుగు తొలగింది. అవినీతికి కేంద్రంగా కేజ్రీవాల్ రాజకీయాలు నడిచాయి. ఢిల్లీ లిక్కర్ స్కామ్ ఇందుకు పరాకాష్ట. బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవితతో కలసి అవినీతి స్కామ్‌లో ఇరుక్కోవడం ఆయన పతనానికి నాంది పలికింది. అలాగే తన ఇంటిని వందల కోట్లతో అద్భుతంగా శీష్‌మహల్‌గా మార్చుకున్న తీరు ఆయన ప్రతిష్టను దిగజార్చింది. కాంగ్రెస్ అవినీతిని వ్యతిరేకించిన కేజ్రీవాల్... కాంగ్రెస్ పంచనే చేరారు. ఇవన్నీ గమనిస్తూ వచ్చిన ప్రజలు రాజకీయాల్లో అబద్దాలుచెప్పే వ్యక్తిగా గుర్తించారు. అబద్దాలుచెప్పేవారిని ప్రజలు పెద్దగా పట్టించుకోరు. కానీ నిజాయితీగా ఉంటానంటూ అబద్దాలుచెబితే మాత్రం సహించరు. నిప్పులేనిదే పొగరాదన్నట్లు ...కేంద్రం ఎంతగా కక్షకట్టి కేసులు పెట్టినా.. అవినీతి లేనిదే కేసులు చుట్టుకోవు. మోడీని నిందించినంత మాత్రాన తన అవినీతిని కప్పిపుచ్చు కోలేరు. ఢిల్లీ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి కూడా గుణపాఠం లాంటివే. తన రాజకీయ ధోరణిని కాంగ్రెస్ మార్చుకోవాల్సి ఉంది. కుటుంబ రాజకీయాలు చేసినా, ప్రజాస్వామ్య బద్ధంగా నడుచుకోవాల్సి ఉంది. ఈ క్రమంలో కేజ్రీవాల్ ఎంతగా ఇప్పుడు అరిచి గీపెట్టినా ప్రజలు ఇకముందు నమ్ముతారని అనుకోవడానికి లేదు. గెలుపు కోసం అవినీతి వ్యతిరేక పోరాటాన్ని పక్కన పెట్టిన కేజ్రీవాల్, ఉచిత పథకాలతో ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నంలో రాజకీయాలు మొదలు పెట్టారు. అవినీతి వ్యతిరేక రాజకీయాలు పక్కన పోయాయి. కేవలం తన స్వార్థ రాజకీయాలతో దేశ ప్రధాని కావడమే లక్ష్యమన్న రీతిలో ముందుకు సాగారు. పరమపద సోపాన పటంలో పెద్దపాము మింగితే పడ్డట్లుగా కిందపడ్డారు. ఇప్పుడు ఆయన అవినీతి వ్యతిరేక మాటలు చెబితే ఇక ప్రజలు నమ్మరు. ఏం చెబితే , ఏం చేస్తే రాకీయంగా ఎదుగగలమో కొత్తగా ఆలోచించాలి. అవినీతికి సంబంధించి మాట్లాడితే ప్రజలు ఛీత్కరించే పరిస్థితి వచ్చింది. దీంతో ఇప్పుడు కేజ్రీవాల్ పతనం కూడా ఓ రాజకీయ గుణపాఠంగా చూడాలి.

# అక్రమ వలసదారులను వెనక్కి పంపితే తప్పా..?

- ట్రంప్ తీరుతో మోడీని వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్
- విదేశాంగ విధానం తెలియని కాంగ్రెస్ నేతలు



**వాషింగ్టన్,ఫిబ్రవరి8:** అమెరికాలో అక్రమంగా తిష్టవేసిన వివిధ దేశాల వారిని గుర్తించి వెనక్కి పంపించే విషయంలో అధ్యక్షుడు ట్రంప్ తీసుకుంటున్న చర్యలపై విమర్శలు రావడం సహజం. వీరంతా వీసా తీసుకుని అక్కడ తిష్టవేసిన వారు కాదు. మెక్సికో నుంచి నదులు, పర్వతాలు దాటి అక్రమంగా చేరినవారు మాత్రమే. ఇలాంటివారికి ఆ దేశం ఎందుకు గుర్తిస్తుందన్నదే ప్రశ్న. మనదేశంలో అయితే రోహింగ్యాలు, లేదా బంగ్లాదేశీలు చేరితే మనం ఊరుకుంటాం . కానీ ఇతరదేశాలు ఊరుకోవని గుర్తించాలి. అధికారం చేపట్టిన తర్వాత, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అక్రమ వలసదారులను దేశం నుండి బహిష్కరించడానికి కఠినమైన చర్యలు తీసుకుంటున్న తీరును అభినందించాల్సిందే. అక్రమంగా తిష్టవేసిన వారు ఏదేశం వారైన వెళ్లగొట్టినప్పుడు వెళ్లకతప్పదు. దీనిని కూడా కాంగ్రెస్ రాజకీయం చేస్తోంది. అమానుషమని గొంతు చించుకుంటోంది. మన విదేశాంగ విధానమేంటని ప్రశ్నిస్తోంది. ప్లకార్డులు పట్టుకుని పార్మలెంట్ ముందు గగ్గోలు పెడుతోంది. అమెరికా నుంచి అక్రమంగా గెంటేసి వారి జాబితాలో భారత్‌తో పాటు కెనడా, మెక్సికో, కొలంబియా, బ్రెజిల్ దేశాలకు చెందిన వారు కూడా ఉన్నారు. అమెరికాలో నివసిస్తున్న అక్రమ భారతీయ వలసదారులను స్వదేశానికి తిప్పి పంపిస్తున్నారు. అమెరికా మిలటరీకి చెందిన సి -17 ప్రత్యేక విమానంలో తొలుత 104 మందిని అమృత్‌సర్‌కు పంపించారు. మరో 418మందిని గుర్తించి పట్టుకున్నట్లు కూడా అమెరికా మన విదేశాంగాశాఖకు తెలిపింది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ఇమ్మిగ్రేషన్ ఎజెండాను నెరవేర్చడానికి సైన్యం సహాయం తీసుకుంటున్నారు. దీని కింద సైనిక విమానాల సహాయంతో ప్రజలను బహిష్కరించే పని ప్రారంభించారు. అమెరికాలో భారత్‌కు చెందిన దాదాపు 7లక్షల 25వేలకుపైగా మంది సరైన ధ్రువీకరణ పత్రాలు లేకుండా ఉంటున్నట్టు గుర్తించారు. వీరంతా మెక్సికో ద్వారా అక్రమంగా తమ దేశంలో ప్రవేశించారని, వీరివద్ద ఎలాంటి పత్రాలు లేవని తెలుసుకున్నారు. వీరిలో 18 వేల మందిని భారత్‌కు తరలించేందుకు జాబితా రూపొందించింది. ఈ విషయంలో భారత్ కూడా తమ స్పందనను తెలియజేసింది. అక్రమ వలసలకు తాము కూడా వ్యతిరేకమని స్పష్టం చేసింది. వీసా గడువు ముగిసినా సరైన పత్రాలు లేకుండా అమెరికా సహా ఎక్కడ ఉన్నా భారతీయులను వెనక్కి తీసుకొస్తామని తెలిపింది. కాగా, మెక్సికో, సాల్వెడార్ తర్వాత అమెరికాలో ఎక్కువగా ఉంటున్నది భారతీయులే అని లెక్కలు చెబుతున్నాయి. ఈ క్రమంలో ట్రంప్ సారథ్యంలో అమెరికా చరిత్రలోనే అతిపెద్ద బహిష్కరణ ఆపరేషన్ కొనసాగుతోంది. దేశంలో అక్రమంగా ఉంటున్న వారిని గుర్తిస్తున్న అధికారులు వారిని ఆయా దేశాలకు తరలిస్తున్నారు. అందులో భాగంగా భారత్‌కు ఓ విమానం బయలుదేరింది. సీ17 విమానంలో వీరిని తరలించారు. ట్రంప్ అధ్యక్షుడయ్యాక ఇప్పటివరకు 8వేల మంది వరకు అక్రమ వలసదారులను అరెస్ట్ చేసినట్లు సమాచారం. అక్రమ వలసదారులను ఆయా దేశాలకు తరలించేందుకు రంగం సిద్ధం చేశారు. అక్రమ వలసదారులను వెనక్కి పంపేందుకు ఒక్కో వ్యక్తిపై అమెరికా దాదాపు 4వేల 675 డాలర్లు ఖర్చు చేస్తోంది. ట్రంప్ ఆదేశాల మేరకు, అమెరికా ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ దేశం నుండి బహిష్కరించాల్సిన 1.5 మిలియన్ల మంది వ్యక్తుల జాబితాను సిద్ధం చేసింది. డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారిగా అక్రమ వలసదారులను ఆయా దేశాలకు తిప్పి పంపించారు. మన పౌరుల్లో ఎవరైనా అమెరికాలో చట్టవిరుద్ధంగా నివసిస్తున్నట్లయితే, వారు భారతీయ పౌరులు అయితే, స్వదేశానికి చట్టబద్ధంగా తిరిగి రావడానికి సిద్ధంగా ఉన్నామని కేంద్ర మంత్రి ఎస్ జైశంకర్ అన్నారు. చొరబాట్ల ద్వారా అక్రమంగా మరో దేశంలో ఉంటున్న వారికి చట్టబద్దత అనేది ఉండదు. ఈ విషయం తెలిసీ కాంగ్రెస్ రాజకీయం చేయడం, విమర్శలు చేయడం కేవలం రాజకీయ ఎజెండా తప్ప మరోటి కాదు.




# ఇలా మీలో మీరే కొట్టుకుంటూ ఉండండి

- అప్పుడు కూటమి ఏర్పాటు అవసరమేముంది
- ఢిల్లీ ఫలితాల తీరుపై కాశ్ఈమర్ సిఎం ఓమర్ అబ్దుల్లా
- ఆప్, కాంగ్రెస్‌ల తీరుపై అసహనం

**శ్రీనగర్,ఫిబ్రవరి8:** దేశవ్యాప్తంగా ఉత్కంఠ రేపిన దిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడుతున్నాయి. ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు అనుగుణంగానే ఫలితాల్లో భాజపా మ్యాజిక్ ఫిగర్‌ను దాటి దూసుకుపోతోంది. అధికార ఆమ్‌ఆద్మ ఓడిపోగా, కాంగ్రెస్ పార్టీ ఖాతా కూడా తెరవలేదు. దీనిపై జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా స్పందిస్తూ ఆప్, కాంగ్రెస్‌లకు చురకలు అంటించారు. దిల్లీలో బలం ఉన్న ఆప్‌కు కాంగ్రెస్ సహకరించలేదని, అందువల్లే ఎన్నికల ఫలితాల్లో వెనకబడిపోతున్నారని మండిపడ్డారు. ఇంకా మీలో మీరే కొట్టుకుంటూ ఉండండి అంటూ వారి తీరుపై అసహనం వ్యక్తంచేశారు. దిల్లీ ఎన్నికల విషయంలో 'ఇండియా' కూటమిలో భాగమైన కాంగ్రెస్, ఆమ్‌ఆద్మీ పార్టీల మధ్య విభేదాలు తలెత్తాయి. దాంతో ఇరుపార్టీలు వేరువేరుగా పోటీ చేస్తున్నట్లు ప్రకటించాయి. అంతేకాకుండా ఎన్నికల ప్రచారాల సమయంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆప్‌పై పలు ఆరోపణలు చేశారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత ఇండియా కూటమికి ప్రాముఖ్యం తగ్గిపోయిందంటూ ఆప్ సహా కూటమి నేతలు అసహనం వ్యక్తంచేశారు. దీనివల్ల ఆగ్రహానికి గురైన ఒమర్‌అబ్దుల్లా కలసికట్టుగా లేకపోతే కూటమికి ముగింపు పలకాలంటూ వ్యాఖ్యానించారు. కేంద్రంలోని ఎన్డీయే సర్కారును గద్దె దించడమే లక్ష్యంగా ప్రతిపక్ష పార్టీలన్నీ కలిసి ఇండియా కూటమిగా ఏర్పడ్డాయి. ఎన్నికల సమయంలో స్థానిక పార్టీలు బలంగా ఉన్న ప్రాంతాల్లో కాంగ్రెస్ పోటీ చేయకుండా వారికే అవకాశం ఇవ్వాలనే ఒప్పందంతో ఈ కూటమి ఏర్పడింది. కాగా ఆప్ అధికారంలో ఉన్న దిల్లీలో తమకు ఎక్కువ సీట్లు ఇవ్వాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. అయితే అప్పటికే జరిగిన లోక్‌సభ ఎన్నికలు, మహారాష్ట్ర, హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పరాజయాన్ని ఎదుర్కోవడంతో ఆప్ దానికి అంగీకరించలేదు. దీంతో రెండు కూటమి పార్టీలు ఒంటరి పోరుకు సిద్ధమయ్యాయి. ఢిల్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం పేలవమైన పనితీరుపై ప్రతిపక్ష వర్గాల మధ్య మేధోమథనం తీవ్రమైంది. ఇండియా అలయన్స్‌లో ముఖ్యమైన భాగస్వామి అయిన నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ నేత, జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఢిల్లీ ఫలితాలపై సోషల్ మీడియా వేదికగా పోస్ట్‌ను పంచుకున్నారు. రామాయణాన్ని షేర్ చేసిన ఒమర్ అబ్దుల్లా, 'మీలో మీరు మరింత పోరాడండి' అని రాశారు. దీని ద్వారా, ఎన్నికల సమయంలో ఇండియా అలయన్స్‌లో స్పష్టంగా కనిపించిన విభేదాలపై ఆయన వ్యంగ్య వ్యాఖ్య చేశారు. ఇంకా కొట్లాడుకోండి, ఇంకా దారుణ ఫలితాలు చూస్తారంటూ ఒమర్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఢిల్లీ ఫలితాలపై స్పందిస్తూ.. రామాయణం వీడియోని షేర్ చేశారు ఒమర్ అబ్దుల్లా..ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రారంభ ట్రెండ్స్‌లో, భారతీయ జనతా పార్టీ మెజారిటీ సాధిస్తున్నట్లు కనిపిస్తోంది. అదే సమయంలో, ఆమ్ ఆద్మీ పార్టీ బీజేపీ నుంచి గట్టి పోటీని ఎదుర్కొంటోంది. ఢిల్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి 36 సీట్లు అవసరం. ఈ నేపథ్యంలో ఢిల్లీలో ప్రభుత్వ ఏర్పాటుకు కావల్సిన మేజిక్ ఫిగర్‌ను బీజేపీ దాటేసినట్లు కనిపిస్తుంది.





# ఆప్ ఓటమి స్వయంకృతమన్న ఆమ్ ఆద్మీ

- కేజ్రీవాల్ అవినీతే కొంపముంచిందన్న హజారే

**ముంబయి,ఫిబ్రవరి8:** ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై అన్నా హజారే స్పందించారు. అధికార దాహంతోనే మాజీ ముఖ్యమంత్రి కేజీవ్రాల్ హారే ఓడిపోయారని ధ్వజమెత్తారు. కేజీవ్రాల్‌పై అనేక అవినీతి ఆరోపణలు వచ్చాయన్నారు. లిక్కర్ స్కామ్‌తో కేజీవ్రాల్ అప్రతిష్ఠపాలయ్యారని, అందుకే ఆప్ ను ప్రజలు ఓడించారరని దుయ్యబట్టారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి దూసుకుపోతోంది. ఇప్పటివరకు జరిగిన ఓట్ల లెక్కింపులో బిజెపి మ్యాజిక్ ఫిగర్ 36 దాటింది. ప్రస్తుతం బిజెపి 46స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతుండగా అధికార పార్టీ ఆప్ 24 సీట్లలో ముందంజలో ఉంది. కేజ్రీవాల్‌తో పాటు సిఎం అతిషి కూడా ఓటమి చెందారు. ఈ క్రమంలో సామాజిక కార్యకర్త అన్నా హజారే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఓటమిపై స్పందించారు. ఎన్నికల్లో పోటీ చేసే వ్యక్తికి మంచి క్యారెక్టర్ ఉండాలని, మంచి ఆలోచనపరులనే ప్రజలు ఎన్నుకుంటారంటూ మాజీ సీఎం అరవింద్ కేజీవ్రాల్ పార్టీ ఓటమిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను ఎప్పటినుంచో ఎన్నికల విషయంపై కేజీవ్రాల్ ను హెచ్చరించినా, వాటిని పెడచెవిన పెట్టారని.. దాని ఫలితమే ఇదన్నారు అన్నా హజారే. ఎన్నికల్లో పోటీ చేయడంపై పలుమార్లు హెచ్చరించాను. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థికి మంచి వ్యక్తిత్వంతో పాటు, మంచి ఆలోచనలు ఉండాలని నేను భావిస్తాను. వ్యక్తికి సంబంధించిన క్లీన్ ఇమేజ్ ఉండాలి. లేకపోతే ప్రతికూల ప్రభావం చూపుతుంది. ఆప్ నేతలు అవినీతి ఆరోపణల్లో చిక్కుకుని జైలుకు వెళ్లారు. ఇలాంటివి ఉండకూడదని చాలా కాలం నుంచి చెబుతున్నాను. ఆప్ నేతలు లిక్కర్ స్కామ్, అనివీతి ఆరోపణలలో చిక్కుకున్నారు. వాటి ఫలితంగా అరవింద్ కేజీవ్రాల్ ఇమేజ్ దెబ్బతింది. అందువల్లే ఆప్ నేతలకు, కేజీవ్రాల్‌కు ఎన్నికల్లో ప్రతికూల ఫలితాలు వస్తున్నాయని అన్నారు. ప్రజలకు సేవ చేయడం భగవంతుడికి సేవచేయడమేనని, అలాంటి భావన లేకుంటే ఏ పార్టీ కూడా రాణించదని అన్నారు.




## సచిన్ రికార్డ్‌పై రోహిత్ గురి

టీమ్‌ఇండియా కెప్టెన్ మరో అరుదైన రికార్డ్?కు చేరువయ్యాడు. ప్రస్తుతం ఇంగ్లాండ్?తో వన్డే సిరీస్?లో ఆడుతున్న రోహిత్, క్రికెట్ దిగ్గజం సచిన్ తెందూల్కర్ రికార్డ్? బ్రేక్ చేసే అవకాశం ఉంది. అతడు మరో 50 పరుగులు చేస్తే, అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన రెండో భారత ఓపెనర్??గా నిలుస్తాడు. ఇప్పటివరకు రోహిత్ శర్మ 342 మ్యాచ్‌ల్లో ఓపెనర్‌గా బరిలోకి దిగి 45.22 సగటుతో 15,285 పరుగులు చేశాడు. కాగా, ఈ లిస్ట్?లో వీరేంద్ర సెహ్వాగ్ (16,119 పరుగులు) టాప్?లో ఉన్నాడు. సచిన్ (15,335 రన్స్) రెండో స్థానంలో నిలిచాడు. ఇంగ్లాండ్?తో మిగిలిన రెండు వన్డేల్లో రోహిత్ 50 రన్స్ చేస్తే సచిన్?ను అధిగమిస్తాడు. ఓవరాల్‌గా శ్రీలంక మాజీ క్రికెటర్ సనత్ జయసూర్య (19,298 పరుగులు) అగ్రస్థానంలో ఉన్నాడు.

## రెండో వన్డేలో అయ్యర్‌ను తప్పించ వద్దు

- తొలి వన్డేలో కీలక పాత్ర పోషించాడు
- భారత మాజీ ఆటగాడు హర్భజన్ సింగ్



టీమ్‌ఇండియా బ్యాటర్? విరాట్ కోహ్లీ గైర్హాజరీ వల్ల ఇంగ్లాండ్?తో తొలి వన్డేలో జట్టులోకి వచ్చిన శ్రేయస్ అయ్యర్ అదరగొట్టాడు. విరాట్? స్థానంలో చోటు దక్కించుకున్న అయ్యర్ అర్ధశతకంతో అదరగొట్టాడు. జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు రాణించి విజయంలో కీలక పాత్ర పోషించాడు. అయితే రెండో వన్డేలో విరాట్ తిరిగి వస్తే అయ్యర్?కు జట్టులో చోటు ఉండదని వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలో భారత మాజీ ఆటగాడు హర్భజన్ సింగ్ స్పందించాడు. రెండో వన్డేలో అయ్యర్?ను జట్టులోంచి తప్పించాలని ఆలోచించడం సరైంది కాదని అన్నాడు. ఎవరూ ఊహించనిది అతడు సాధించాడని అన్నాడు. తొలి వన్డేలో రాణించి, సిరీస్?లో భారత్?ను ఆధిక్యంలో నిలపడంలో కీలక పాత్ర పోషించాడని అన్నాడు. ఈ మేరకు జట్టు మేనేజ్?మెంట్?పై అసంతృప్తి వ్యక్తం చేశాడు. 'శ్రేయస్ అయ్యర్ తానేంటో నిరూపించుకున్న ఆటగాడు. అతడిని జట్టులో నుంచి పక్కన పెట్టాలని ఆలోచిస్తున్నారన్న విషయం నన్ను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. గతేడాది జరిగిన వరల్డ్ కప్‌లో చాలా పరుగులు చేశాడు. ఓ ఆటగాడు భారీగా పరుగులు చేస్తే అవకాశాలు వస్తాయని అనుకుంటాం. అతడు తన నుంచి బెస్ట్ ఇచ్చాడు. అందుకే దేవుడు మళ్లీ శ్రేయస్?కు అవకాశం ఇచ్చాడు. మేనేజ్ మెంట్ జట్టులో చోటివ్వకపోయినా అతడికి ఆడే అవకాశాన్ని దేవుడు ఇచ్చాడు. అందుకే 50 పరుగులకు పైగా చేసి మ్యాచ్ స్వరూపానే మార్చేశాడు. అలా ఎవరూ ఊహించనిది అతడు చేశాడు' అని భజ్జీ వ్యాఖ్యానించాడు. రిషబ్ పంత్ చాలా మంచి ఆటగాడని కొనియాడాడు హర్భజన్ సింగ్. అయితే అవకాశాల కోసం పంత్ కొన్నాళ్లు వేచి ఉండాల్సిందేనని అన్నాడు. 'ప్రస్తుతం టీమ్‌ఇండియా మేనేజ్?మెంట్ ఆలోచిస్తున్న విధానం ప్రకారం వికెట్ కీపర్ కమ్ బ్యాటర్ కోటాలో కేఎల్ రాహుల్‌ను ఎంపిక చేసేందుకు ఇష్టపడుతున్నట్లు కనిపిస్తోంది. కాబట్టి రిషబ్ పంత్ అవకాశం కోసం వేచి ఉండాలి. కేఎల్ రాహుల్ బాగా రాణిస్తాడని ఆశిస్తున్నాను. పంత్?కు కూడా త్వరలో అవకాశాలు వస్తాయి. అప్పటివరకు వేచి ఉండాలి. ధ్రువ్ జురెల్, సంజూ శాంసన్ కూడా లైన్‌లో ఉన్నారు. ప్రస్తుతం ఎంపికైన జట్టు బాగా రాణిస్తుందని అనుకుంటున్నాను' అని భజ్జీ తెలిపాడు.

## రోహిత్ ప్రాక్టీస్ ఆపేయడం ఉత్తమం

- విశ్రాంతి తీసుకోవడం చాలా మంచిది
- టీమిండియా మాజీ బ్యాటింగ్ కోచ్ సంజయ్ బంగర్

పేలవ బ్యాటింగ్‌తో సతమతమవుతున్న టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ప్రాక్టీస్ ఆపేయడం ఉత్తమమని టీమిండియా మాజీ బ్యాటింగ్ కోచ్ సంజయ్ బంగర్ అభిప్రాయపడ్డాడు. ప్రస్తుతం రోహిత్ శర్మ ఏం చేసినా పరుగులు రాని దశను ఎదుర్కొంటున్నాడని, ఇలాంటి పరిస్థితుల్లో ప్రాక్టీస్ చేయడం ఆపేసి, విశ్రాంతి తీసుకోవడం బెటరని తెలిపాడు. గత 6 నెలలుగా రోహిత్ శర్మ పరుగులు చేయలేకపోతున్నాడు. బంగ్లాదేశ్‌తో టెస్ట్ సిరీస్‌తో పాటు న్యూజిలాండ్‌తో సొంతగడ్డపై జరిగిన మూడు టెస్ట్‌ల సిరీస్‌లోనూ తీవ్రంగా నిరాశపరిచాడు. ఆస్ట్రేలియాతో ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలోనూ మూడు మ్యాచ్‌లు ఆడి 31 పరుగులే చేశాడు. ఆఖరి టెస్ట్ తుది జట్టు నుంచి స్వయంగా తప్పుకున్నాడు. దేశవాళీ టోర్నీ రంజీ ట్రోఫీలోనూ అదే తడబాటు కొనసాగించిన రోహిత్.. తాజాగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న తొలి వన్డేలోనూ విఫలమయ్యాడు. 7 బంతుల్లో 2 పరుగులే చేసి వెనుదిరిగాడు. ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి ముందు రోహిత్ శర్మ వైఫల్యం ఆందోళనకు గురిచేస్తోంది. హిట్ మ్యాన్ బ్యాటింగ్ గురించి అధికారిక బ్రాడ్‌కాస్టర్‌తో మాట్లాడిన సంజయ్ బంగర్ అతను ప్రాక్టీస్ మానేసి తన పాత బ్యాటింగ్ వీడియోలు చూడాలని చెప్పాడు. పరుగుల కోసం అతిగా ఆలోచించవద్దని సూచించాడు. 'ప్రస్తుతం ఏం చేసినా పరుగులు రాని దశను రోహిత్ శర్మ ఎదుర్కొంటున్నాడు. కొన్నిసార్లు అతి ప్రాక్టీస్ కూడా నష్టం చేస్తోంది. ఇలాంటి దశలో ప్రాక్టీస్ ఆపేసి విశ్రాంతి తీసుకోవడం ఉత్తమం. ఒంటరిగా తాను అద్భుతంగా ఆడిన వీడియోలను చూడాలి. అప్పుడెందుకు బాగా ఆడానో అర్థం చేసుకోవాలి. కొన్నిసార్లు ఇలా చేయడం ఫలితాన్ని ఇస్తోంది. రిథమ్ అందుకోవడానికి ఉపయోగపడుతోంది. అలా కాకుండా రన్స్ కోసం ప్రయత్నిస్తే పరిస్థితి మరింత దిగజారుతోంది. పరుగుల కోసం రోహిత్ శర్మ అతిగా ఆలోచించవద్దు'అని సంజయ్ బంగర్ సూచించాడు. ఇంగ్లండ్‌తో రెండో వన్డే ఆదివారం కటక్ వేదికగా జరగనుంది. ఈ మ్యాచ్‌లో రాణించడం రోహిత్ శర్మతో పాటు టీమిండియాకు కీలకం. లేదంటే ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు రోహిత్ తీవ్ర విమర్శలు ఎదుర్కొవాల్సి ఉంటుంది. అద్భుతమైన ఆరంభం దక్కితేనే టీమిండియా భారీ స్కోర్లు చేయగలుగుతోంది.



## ఒత్తిడితోనే రోహిత్ విఫలమవుతున్నాడు

- రోహిత్ ఫామ్ పై సంజయ్ మంజ్రేకర్ ఆందోళన

భారత వన్డే, టెస్టు కెప్టెన్ రోహిత్ శర్మ బ్యాటింగ్ పరంగా బ్యాడ్ ఫేజ్ నడుస్తున్న సంగతి తెలిసిందే. గతేడాది ద్వితియార్థం నుంచి తను సరిగ్గా రాణించిందే లేదు. బంగ్లాదేశ్ తో టెస్టు సిరీస్ నుంచి మొదలు పెడితే, న్యూజిలాండ్ సిరీస్, ఆస్ట్రేలియా టూర్ లో మూడు టెస్టుల్లో తను ఘోరంగా విఫలమయ్యాడు. ఒకనొక దశలో కెప్టెన్ అయినా కూడా అతడిని పక్కన పెట్టాల్సిన పరిస్థితి వచ్చింది. ఇక ఈనెల నుంచి మొదలైన ఇంగ్లాండ్ తో వన్డే సిరీస్ లో సత్తా చాటుతాడనుకుంటే రెండు పరుగులకే తొలి మ్యాచ్ లో ఔటై విమర్శల పాలు అయ్యాడు. తాజాగా రోహిత్ ఫామ్ పై మాజీ క్రికెటర్, కామెంటేటర్ సంజయ్ మంజ్రేకర్ ఆందోళన వ్యక్తం చేశాడు. రోహిత్ ఫామ్ ఇలాగే సాగితే కష్టమేనని తేల్చి చెప్పాడు. మిగతా ఫార్మాట్లతో పోలిస్తే వన్డే ఫార్మాట్లో క్రికెటర్లు తమ ఫామ్ ను దొరకబుచ్చుకోవచ్చునేది విశ్లేషకుల వాదన. కావలినంత టైమ్ ఉండటంతో పాటు ఫీల్డింగ్ రిస్ట్రిక్షన్ల మూలంగా కూడా బ్యాటర్లు చెలరేగడానికి అవకాశముంటుంది. ఇక రోహిత్ ఫామ్ పై మంజ్రేకర్ మాట్లాడుతూ.. అతను ఎదుర్కొంటున్న పరిస్థితి ప్రతి క్రికెటర్ ఒకనొక దశలో ఫేస్ చేయాల్సిందేనని పేర్కొన్నాడు. తాను కూడా గతంలో ఇలాంటి పరిస్థితిని ఎదుర్కొన్నానని పేర్కొన్నాడు. హిట్ మ్యాన్ ప్రస్తుతం ఒత్తిడిలో ఉండటం వల్లనే అలా ఔట్ అవుతున్నాడని వ్యాఖ్యానించాడు. అయితే సాధ్యమైనంత త్వరగా రోహిత్ గాడిలో పడాలని సూచించాడు. టాప్ త్రీలో, అది కూడా ఓపెనర్ గా ఆడుతున్నప్పుడు బాగా రాణించాలన్న ఒత్తిడి ఉంటుందని, దాన్ని ఎలా అధిగమించాలో రోహిత్ కు తెలుసని వ్యాఖ్యానించాడు. మరోవైపు ఇంగ్లాండ్ తో వన్డే సిరీస్, ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో రోహిత్ గాడిన పడకపోతే తన కెరీర్ కే ముప్పు వచ్చే పరిస్థితి ఉందని వ్యాఖ్యానించాడు. రోకో ద్వయంగా పేరుగాంచిన రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల ఫామ్ పై గత కొంతకాలంగా విమర్శలు చెలరేగుతున్నాయి. బ్యాట్ తో సత్తా చాటకుండా, జట్టుకు భారంగా మారరని, రిటైర్మెంట్ పై త్వరగా ఏదో ఒకటి తేల్చాలని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. వీళ్ల కారణంగా యంగ్ ప్లేయర్లకు అవకాశాలు రాకుండా పోతున్నాయని పేర్కొన్నారు. ఏదేమైనా ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీకి ముందు ఇంగ్లాండ్ వన్డే సిరీస్ సువర్ణావకాశంగా లభించింది. అయితే తొలి వన్డే ఇద్దరికి ఉపయోగపడలేదు. ఈ మ్యాచ్ లో మోకాల్లో స్వెల్లింగ్ కారణంగా కోహ్లీ దూరమైతే, కేవలం రెండు పరుగులు మాత్రమే చేసిన రోహిత్ విఫలమయ్యాడు. తను ఫామ్ లో ఉన్నప్పుడు అలవోకగా షాట్లు ఆడే బంతులకే తను ఔటవుతున్నాడు. సాధ్యమైనంత త్వరగా ఈ బలహీతను రోహిత్ అధిగమించాల్సి ఉంటుంది. వన్డే సిరీస్ లోనే రోకో ద్వయం ఫామ్ లోకి వస్తే, రాబోయే మెగాటోర్నీలో భారత్ మరింత శక్తివంతంగా మారతుంది. ఇక వన్డే సిరీస్ లో రెండో మ్యాచ్ ఆదివారం అంటే ఈనెల 9న కటక్ లో జరుగుతుంది. మెగాటోర్నీ ఈనెల 19 నుంచి పాక్ లో స్టార్ట్ అవుతుండగా, 20 నుంచి భారత్ మ్యాచ్ లు దుబాయ్ లో జరుగుతాయి.



## రెండో వన్డేలో పంత్‌కు చోటు లభించేనా?

ప్రతిష్టాత్మక ఐసీసీ ఛాంపియన్స్? ట్రోఫీకి సన్నాహకంగా టీమ్?ఇండియా ప్రస్తుతం వన్డే సిరీస్‌ను ఆడుతోంది. ఇంగ్లాండ్?తో జరుగుతోన్న ఈ పోరులో ఇప్పటికే ఒక గేమ్? నెగ్గి మంచి జోష్?లో ఉంది. ఇక ఆదివారం రెండో మ్యాచ్ జరగనుంది. అయితే తొలి వన్డేలో వికెట్ కీపర్‌గా కేఎల్ రాహుల్‌ను తుది జట్టులోకి తీసుకున్న మేనేజ్?మెంట్?, రిషభ్ పంత్‌ను బెంచ్‌కు పరిమితం చేసింది. అంతే కాకుండా కేఎల్‌ను కాదని అక్షర్ పటేల్‌ను బ్యాటింగ్ ఆర్డర్‌లో ముందుకు పంపించింది. ఇక ఆ మ్యాచ్?లో అతడు హాఫ్ సెంచరీ సాధించి ఆకట్టుకున్నాడు. అయితే కేఎల్?ను కాకుండా అక్షర్?ను ముందుకు పంపించడం వెనక రీజన్ ఏంటా అంటూ క్రీడాభిమానులు సతమతమవుతున్నారు. కుడి-ఎడమ కాంబినేషన్ కోసమే వాళ్లు ఇలా చేసినట్లు తెలుస్తోంది. దీంతో ఇంగ్లాండ్?తో మిగతా వన్డేల్లోనూ, అలాగే రానున్న ఛాంపియన్స్ ట్రోఫీలో కూడా పంత్‌కు తుది జట్టులో అవకాశాలు రావడం కష్టమేనంటూ క్రికెట్ వర్గాల మాట. మరోవైపు మిడిలార్డర్‌లో పంత్ ఉంటే ప్రత్యర్థులు కాస్త భయపడతారని, జట్టును గెలిపించే ఇన్నింగ్స్ ఆడటం తన స్పెషాలిటీ అని మరికొందరు కొనియాడారు. ఈ నేపథ్యంలో భారత మాజీ క్రికెటర్, వ్యాఖ్యాత సంజయ్ మంజ్రేకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. "ఛాంపియన్స్ ట్రోఫీని దృష్టిలోఉంచుకొని ఇంగ్లాండ్?తో తొలి వన్డే మ్యాచ్‌కు ముందు రిషభ్ పంత్‌ను జట్టులోకి తీసుకోవాలని సూచించాను. టాప్ -7 బ్యాటర్లలో కచ్చితంగా ఎడమ చేతివాటం ప్లేయర్లు ఉండాలి. ఈ తొలి వన్డే తర్వాత నాకు అక్షర్?ను ఎంచుకోవడం బెస్ట్ ఆప్షన్‌గా అనిపిస్తోంది. టెస్టుల్లోనూ అతడు ఎంతో అద్భుతమైన ఆటతీరును కనబరిచాడు. వన్డేల్లోనూ స్పిన్నర్లపై ఎదురుదాడి చేస్తూ చెలరేగిపోతున్నాడు. అయితే ఈ సారి ఛాంపియన్స్ ట్రోఫీలో స్పిన్ ఎఫెక్ట్? చాలా ఎక్కువగా ఉండనుంది. అందుకే మిడిలార్డర్‌లో అక్షర్ సరిపోతాడని నా అభిప్రాయం. తన ఉంటే బౌలింగ్ ఆప్షన్ కూడా మన వద్ద ఉన్నట్లే. కేఎల్ రాహుల్ ప్రస్తుతం మంచి ఫామ్‌లో ఉన్నాడు. ఇంగ్లాండ్?తో జరిగిన తొలి వన్డేలో తక్కువ స్కోరుకే వెనుదిరిగినప్పటికీ తన గురించి కంగారు పడనవసరం లేదు. ఐసీసీ టోర్నీలోనూ ప్రధాన వికెట్ కీపర్‌గా కేఎల్?నే ఎంచుకోవచ్చు. కానీ రిషభ్‌కు మాత్రం ఛాన్స్‌లు తక్కువే" అని మంజ్రేకర్ తన అభిప్రాయాన్ని తెలియజేశాడు.




## నాగపూర్ వన్డేకు ఇంగ్లాండ్ తుది జట్టు ప్రకటన



- జట్టులో చేరనున్న వెటరన్ స్టార్ జో రూట్

టీ20ల మాదిరిగానే మ్యాచ్ కు ఒకరోజు ముందే తుది జట్టును ప్రకటించే ఆనవాయితీని ఇంగ్లాండ్ జట్టు వన్డేలోనూ పాటించింది. శుక్రవారం నుంచి భారత్ తో నాగపూర్ లో జరిగే తొలి వన్డేకు 24 గంటల ముందే తుది జట్టును ప్రకటించింది. జట్టులో టీ20 సిరీస్ లో ఆడిన ప్లేయర్లే ఉండగా, వెటరన్ స్టార్ జో రూట్ చేరిక మాత్రమే కొత్తగా ఉంది. సౌతాఫ్రికాలో జరుగుతున్న ఎస్ఏటీ20 లీగ్ లో పార్ల్ రాయల్స్ తరపున పాల్గొని నేరుగా అక్కడి నుంచి ఇండియాకు రూట్ చేరుకున్నాడు. 2023 వన్డే ప్రపంచకప్ తర్వాత తొలిసారి ఇంగ్లాండ్ తరపున రూట్ బరిలోకి దిగనున్నాడు. 5 టీ20ల సిరీస్ లో ఇంగ్లాండ్ 4-1తో ఓడిపోయిన సంగతి తెలిసిందే. అయితే ఆ విషయాన్ని మనసులో నుంచి తీసేసి, వన్డేల్లోనూ అగ్రెసివ్ గా ఆడుతామని ఇంగ్లాండ్ కెప్టెన్ జోస్ బట్లర్ పేర్కొన్నాడు. భారత కుర్రాళ్ల దాటికి ఇంగ్లాండ్ కేవలం ఒక్క మ్యాచ్ లోనే విజయం సాధించింది. ఇంగ్లాండ్ టెస్టు జట్టు హెడ్ కోచ్ గా బాధ్యతలు చేపట్టి, బజ్ బాల్ ఆటతో ప్రకంపనలు రేపిన న్యూజిలాండ్ బ్రెండన్ మెకల్లమ్ కు ఇంగ్లాండ్ జట్టు వైట్ బాల్ హెడ్ కోచ్ గా తొలి సిరీస్ లోనే చుక్కెదురైంది. భారత్ తో జరిగిన సిరీస్ ను ఓడిపోవడం సెట్ బ్యాకే. సాధ్యమైనంత త్వరగా దీన్ని మర్చిపోయి వన్డే సిరీస్ లో సత్తా చాటాలని భావిస్తున్నాడు. ఇక అనుభవజ్ఞుడైన జో రూట్ తిరిగి రావడం ఇంగ్లాండ్ కు వెయ్యి ఏనుగుల బలం వచ్చినట్లు అయింది. ఇక వన్డేల్లోనూ దూకుడుగా ఆడి, ప్రత్యర్థిని ఒత్తిడిలోకి నెడుతామని పేర్కొన్నాడు. వన్డేల్లో ప్రత్యర్థులు భారీ భాగస్వామ్యాలు నెలకొల్పకుండు, వరుస విరామాల్లో వికెట్లు తీయడానికి వ్యూహాలు రచించామని, వాటిని అమల్లో పెట్టాల్సి ఉందని పేర్కొన్నాడు. భారత్ తో జరిగిన టీ20 సిరీస్ మాదిరిగానే వన్డే సిరీస్ లో ఇంగ్లాండ్ కూర్పు ఉండబోతోంది. మూడో నెంబర్లో జో రూట్ ఆడటం, బట్లర్ స్థానం మార్పు మాత్రమే కీలకాంశాలుగా ఉన్నాయి. ఓపెనర్లుగా బెన్ డకెట్, ఫిల్ సాల్ట్ బరిలోకి దిగుతారు. వన్ డౌన్ లో జో రూల్, మిడిలార్డర్లో వరుసగా హారీ బ్రూక్, జోస్ బట్లర్ ఆడతారు. ఆల్ రౌండర్ల కోటాలో లియామ్ లివింగ్ స్టన్, జాకబ్ బెతెల్ బరిలోకి దిగుతారు. పేసర్లుగా బ్రైడెన్ కార్స్, జోఫ్రా ఆర్చర్, సాఖిబ్ మహ్మూద్ ఆడతారు. జట్టులో ఏకైక స్పిన్నర్ గా ఆదిల్ రషీద్ బరిలోకి దిగుతాడు. ఈనెల 6న నాగపూర్ , 9న కటక్, 12న అహ్మదాబాద్ లో వరుసగా మూడు వన్డేలు జరగనున్నాయి. ఈ సిరీస్ కు భారత్ తరపున రోహిత్ శర్మ నాయకత్వం వహించనున్నాడు. విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా, శుభమాన్ గిల్, శ్రేయస్ అయ్యర్ లాంటి చాలామంది ఆటగాళ్లు వన్డే జట్టుతో చేరారు. టీ20 జట్టుతో పోలిస్తే వన్డే జట్టులో దాదాపు 6,7 మంది ప్లేయర్లు కొత్తగా బరిలోకి దిగుతారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం




# విజయ్‌దేవరకొండ , రష్మిక బ్రేకప్

గత కొన్నేళ్లుగా హీరో విజయ్ దేవరకొండ, హీరోయిన్ రష్మికల మధ్య ఎఫైర్ నడుస్తుందనే రూమార్స్ సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తూనే ఉన్నాయి. ఎప్పటికప్పుడు తమ మధ్య ఎలాంటి బంధం లేదని విజయ్ దేవరకొండ , రష్మిక క్లారిటీ ఇస్తునే ఉన్నారు. అయినప్పటికీ వీరిపై ఇలాంటి వార్తలు వస్తునే ఉన్నాయి. ఆ మధ్య విజయ్ దేవరకొండ , రష్మిక ఇద్దరూ వేర్వేరుగా ఒకే ఇంట్లో ఉంటున్న ఫొటోలను తమ సోషల్ మీడియాల్లో పోస్టు చేశారు. విజయ్ దేవరకొండ ఒక ఫోటో దిగిన బ్యాక్‌గ్రౌండ్‌లోనే .. రష్మిక కూడా ఫొటో దిగింది. బ్యాక్‌గ్రౌండ్‌లో ఉన్న పిట్టగోడ రెండూ సేమ్ టు సేమ్. దీంతో వీరిద్దరు ఒకే ఇంట్లో ఉంటున్నట్టు నిర్ధారించుకున్నారు. రష్మిక తన అసిస్టెంట్ వివాహం కోసం హైదరాబాద్‌కు రావడం జరిగింది. అసిస్టెంట్ పెళ్లికి హాజరైన తర రష్మిక,విజయ్ దేవరకొండ ఇంటికి వెళ్లినట్టు తెలుస్తోంది. ఆ సమయంలో రష్మిక తీసుకున్న ఫొటో సోషల్ మీడియాలో ప్రత్యక్షం కావడంతో అందరు ఒక్కసారి షాక్‌కు గురైయ్యారు.విజయ్ ఇంట్లోనే రష్మిక ఉందని నెటిజన్లు కన్ఫర్మ్ చేసేశారు. రష్మిక, విజయ్ ఓ రెస్టారెంట్‌లో బ్రేక్‌ఫాస్ట్ చేస్తూ కనిపించారు. దీంతో మరోసారి వీరిద్దరి రిలేషన్‌షిప్ గురించి సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. ఇదిలా ఉంటే రష్మిక, విజయ్ దేవరకొండల మధ్య విభేదాలు చోటు చేసుకున్నాయనే చర్చ ఇండస్ట్రీలో సాగుతోంది. దీనికి కారణం కూడా లేకపోలేదు. రష్మిక ఇటీవల తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ పోస్ట్ చేసింది. ఆ పోస్ట్‌లో నేను దయను దానితో వచ్చే ప్రతిదాన్ని ఎంచుకుంటాను. మనమందరం ఒకరికొకరు తోడుగా ఉందాం అంటూ చెప్పుకొచ్చింది. రష్మిక కాలుకు ఇటీవల గాయం అయింది. ఇటువంటి సమయంలో విజయ్ దేవరకొండ ఆమె పక్కన లేకపోవడంతోనే రష్మిక ఇలాంటి పోస్ట్ చేసిందని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు.



# తండేల్ రికార్డుల మోత

అక్కినేని నాగ చైతన్య హీరోగా, సాయి పల్లవి హీరోయిన్‌గా నటించిన చిత్రం 'తండేల్'. చందు మొండేటి దర్శకత్వం వహించిన ఈ సినిమాను అల్లు అరవింద్ నిర్మించారు. శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ సినిమా పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. జాలరి పాత్రలో నాగ చైతన్య కనిపించగా, అతన్ని ప్రేమించే పాత్రలో సాయి పల్లవి నటించారు. గాఢంగా ప్రేమించుకున్న జంట అనూహ్యం ఎడబాటుకు గురి అవుతుంది. ప్రేమికులు తిరిగి ఎలా కలుసుకున్నారనేది 'తండేల్' కథ.ఈ కథలో దేశభక్తిని కూడా దర్శకుడు జోడించారు. దీంతో సినిమా అద్భుతంగా ఉందని ప్రేక్షకులు కితాబిస్తున్నారు. నాగ చైతన్య, సాయి పల్లవి పోటీపడి నటించారు. మొదటి భాగంలో సాయి పల్లవి ఎమోషన్స్ బాగా పండాయి. అదే విధంగా సాయి పల్లవిని డామినేట్ చేస్తూ నాగ చైతన్య నటించారు. చివర 20 నిమిషాలు సినిమా మరో లేవల్లో ఉందని ప్రేక్షకులు అంటున్నారు. చందు మొండేటి సినిమాను తన దర్శకత్వంతో కట్టిపడేశాడు.ఇదింతా ఒక ఎత్తు అయితే, దేవి శ్రీ ప్రసాద్ ఇచ్చిన సంగీతం మరో ఎత్తు అని ప్రశంసలు కురిపిస్తున్నారు. అన్ని వర్గాల ప్రేక్షకులను ఈ సినిమా ఆకట్టుకుంటుంది. మరోవైపు కలెక్షన్లలో కూడా 'తండేల్' సత్తా చాటింది. 'తండేల్' సినిమాకు తొలి రోజు ప్రపంచవ్యాప్తంగా సుమారు రూ. 21.27 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ వచ్చినట్లు తెలుస్తోంది. పాన్ ఇండియా రేంజ్‌లో సినిమా విడుదలైనప్పటికీ తెలుగులోనే అత్యధికంగా వసూళు సాధించింది. నాగచైతన్య కెరీర్‌లో బిగ్గెస్ట్ ఓపెనింగ్ చిత్రంగా 'తండేల్' రికార్డ్ క్రియేట్ చేసింది.అంతేకాకుండా ఫిబ్రవరిలో విడుదలైన తెలుగు సినిమాల్లో ఇంత భారీ ఓపెనింగ్ మరే ఏ సినిమా సాధించలేదు.దీంతో అరుదైన ఘనత సాధించిన సినిమాగా తండేల్ నిలిచింది. సినిమా పాజిటివ్ రివ్యూస్ రావడంతో వీకెండ్‌లో కలెక్షన్లు మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది.

# ర్యాంప్ వాక్‌తో అదరగొట్టిన రోజా కుమార్తె

చిత్ర పరిశ్రమలోకి సీనియర్ నటీనటుల వారసులు ఎంట్రీ ఇవ్వడం సర్వ సాధారణమే. అయితే వారిలో చాలా తక్కువమంది మాత్రమే వేరే రంగాల్లో కూడా అడుగుపెడతారు. ఆ విధంగా అక్కడ కూడా తమ టాలెంట్ నిరూపించుకోవాలని చూస్తుంటారు. ఎక్కువగా హీరోల కుమారులు, కుమార్తెలే ఎక్కువగా లైమ్ లైట్ లోకి వస్తుంటారు. ఇటీవల కాలంలో సీనియర్ హీరోయిన్ల కుమార్తెలు సైతం బాగానే పాపులర్ అవుతున్నారు. సీనియర్ నటి, మాజీ మంత్రి రోజా కుమార్తె.. అన్షు కూడా తెలుగు ప్రేక్షకులకు సుపరిచితురాలే. అయితే తాజాగా ఈ అమ్మడు మొదటిసారి ర్యాంప్ వాక్ చేస్తున్న ఫోటోలు కుర్రకారు గుండెల్ని కొల్లగొడుతున్నాయి. ఇప్పటికే రచయితగా తన ప్రతిభను చాటుకున్న ఆమె ఇప్పుడు ఫ్యాషన్ రంగంలోనూ తళుక్కుమంది. నైజీరియాలో జరిగిన ప్రతిష్ఠాత్మక 'గ్లోబల్ ఎంట్రపెన్యూర్షిప్ ఫెస్టివల్'లో సందడి చేసింది. ఫ్యాషనబుల్ దుస్తులు ధరించి ర్యాంప్





వాక్ చేసి అందరినీ ఆశ్చర్యపరిచింది. ఆ ఫొటోలను తన సోషల్ మీడియా అకౌంట్స్ వేదికగా పోస్ట్ చేసింది. ప్రస్తుతం ఈ ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో తెగ వైరలవుతున్నాయి. టాలీవుడ్ కు మరో హీరోయిన్ దొరికేసినట్టే అంటూ యూత్ అంతా క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.



# టైటిక్ కోసం రాజమౌళి కసరత్తు

మహేష్ బాబు హీరోగా రాజమౌళి దర్శకత్వం వహిస్తున్న 'ఎస్ఎస్ఎంబీ29' చిత్రం షూటింగ్ సైలెంట్‌గా మొదలైంది. ఇప్పటికే మహేష్ బాబు, ప్రియాంకా చోప్రాలపై ఓ కీలకమైన సన్నివేశాన్ని 5 రోజులపాటు అల్యూమినియం ఫ్యాక్టరీలో వేసిన సెట్ లో తీర్చిదిద్దారు. తదుపరి షెడ్యూల్ కూడా త్వరలోనే మొదలు కానుంది. ఈ సినిమాలోని ఓ కీలకమైన పాత్రలో నానా పటేకర్ కనిపించబోతున్నారని టాక్. ఆయనపై కూడా లుక్ టెస్ట్ నిర్వహించారని ఇన్ సైడ్ వర్గాలు చెబుతున్నాయి. ఇందులో మహేష్ తండ్రి పాత్రకు చాలా ప్రాధాన్యం ఉందట. ఆ పాత్ర కోసం ఎవరిని ఎంచుకొంటారా? అనేది ఆసక్తిని రేకెత్తిస్తోంది. నానా పటేకర్‌ని తీసుకొంది మహేష్ తండ్రి పాత్ర కోసమా? కాదా? అనేది తెలియాల్సి ఉంది. మరో పక్క ఈ సినిమా టైటిల్ కోసం రాజమౌళి అన్వేషణ మొదలైంది. 'మహారాజ్' , 'గరుడ' అనే టైటిల్స్ ఈ సినిమా కోసం పరిశీలించారని టాక్ నడిచింది. ఇవి రెండూ ఇప్పుడు ఓల్డ్ టైటిళ్లు అయిపోయాయి. కాబట్టి వాటి జోలికి వెళ్లకుండా 'జనరేషన్' అనే అర్థం వచ్చేలా ఓ పాన్ వరల్డ్ టైటిల్ కోసం అన్వేషిస్తున్నారని తెలుస్తోంది. ఈ కథకు తరతరాల లింక్ ఉంది. అందుకే అలాంటి టైటిల్ యాప్ట్ అని భావిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన ఏ విషయాన్నీ రాజమౌళి బయటకు రానివ్వడం లేదు. ప్రియాంక చోప్రాని ఎంచుకున్న సంగతి కూడా అధికారికంగా ప్రకటించలేదు. మీడియాలో ఎన్ని కథనాలు వచ్చిన రాజమౌళి అండ్ కో నుంచి ఎలాంటి స్పందన లేదు.

# బాలకృష్ణని సత్కరించిన సినీ ప్రముఖులు..

తెలుగు చలనచిత్ర పరిశ్రమకు విశేష సేవలు అందించిన ప్రముఖ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే, బసవతారకం కాన్సర్ హాస్పిటల్ చైర్మన్ నందమూరి బాలకృష్ణకి భారత ప్రభుత్వంచే పద్మ భూషణ్ పురస్కారం ప్రకటించబడిన సందర్భంగా, తెలుగు చిత్ర పరిశ్రమ ప్రముఖులు నందమూరి బాలకృష్ణ నివాసానికి వెళ్లి ఆయనకు అభినందనలు తెలిపారు.తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు పి.భరత్ భూషణ్, తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ అధ్యక్షుడు కెఎల్ దామోదర్ ప్రసాద్, కార్యదర్శి తుమ్మల ప్రసన్న కుమార్, మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మాదాల రవి, తెలంగాణ స్టేట్ ఫిలిం ఛాంబర్ అఫ్ కామర్స్ కార్యదర్శి కె అనుపమ్ రెడ్డి, తెలుగు ఫిలిం ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షుడు వల్లభనేని అనిల్ కుమార్, కార్యదర్శి కె. అమ్మిరాజు, కోశాధికారి వి సురేష్, తెలుగు సినీ రైటర్స్ అసోసియేషన్ కార్యదర్శి ఉమర్జీ అనురాధ తదితర మొత్తం ఇండస్ట్రీ నుండి 10 అసోసియేషన్‌లు, యూనియన్‌లు నందమూరి బాలకృష్ణని కలసి ఆయనకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.వారంతా కలిసి త్వరలో నందమూరి బాలకృష్ణని సన్మానించేందుకు తెలుగు చిత్ర పరిశ్రమ ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలియజేశారు. పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూఈ అవార్డు నాకు, మా కుటుంబానికే కాదు, తెలుగు సినీ పరిశ్రమకు వచ్చిన గౌరవం. ఇది నాకు మరింత బాధ్యతను పెంచింది అని తెలిపారు.



# పీఆర్‌గేమ్‌లోకి నేను ఆలస్యంగా వచ్చా : చైతన్య

'తండేల్' సినిమా ప్రమోషన్‌లో భాగంగా ఓ రేడియోకి ఇచ్చిన ఇంటర్వ్యూలో నాగచైతన్య ఆసక్తికర విషయాలు చెప్పారు. చిత్ర పరిశ్రమలో పీఆర్ యాక్టివిటీని ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఉన్న రోజుల్లో తమ సినిమాని ప్రమోట్ చేసుకోవడానికి ప్రతిఒక్కరూ పీఆర్‌లను నియమించుకుంటున్నారని అన్నారు. సోషల్ మీడియా వేదికగా మనం చేసే ప్రమోషన్స్ వల్లనే సినిమా ఆడియన్స్‌లోకి వెళుందని అన్నారు. "పీఆర్ గేమ్‌లోకి నేను చాలా ఆలస్యంగా వచ్చాను. సోషల్ మీడియా కూడా అరుదుగా వాడుతుంటా. సినిమా కోసం వర్క్ చేశామా.. ఇంటికి వెళ్లామా.. మన జీవితం మనం చూసుకున్నామా అన్నట్లు ఉంటా. అంతేకానీ నాకు ఈ రాజకీయాలు తెలియవు. నువ్వు ఉన్న రంగంలో రాణించడం కోసం కొన్ని పనులు చేయాల్సి ఉంటుంది. అప్పుడు తప్పదు. గత రెండేళ్లలో పీఆర్ అనేది ఎక్కువైంది. ప్రతి నెలా సుమారు రూ.మూడు లక్షలు ఖర్చు పెట్టకపోతే నువ్వు సరైన దారిలో ఉన్నట్లు కాదు. ఏదైనా సినిమా రిలీజ్ అవుతుందంటే తప్పకుండా పీఆర్ కోసం ఖర్చు పెట్టాలి. సినిమా గురించి ప్రేక్షకులు మాట్లాడుకునేలా చేయాలి. అందులో తప్పు లేదు. కానీ కొంతమంది కావాలని అనవసర ప్రచారాలు చేస్తారు. పక్కనోడిని తొక్కేయడానికి రకరకాల ప్రయత్నాలు చేస్తుంటారు. అది నాకు ఏ మాత్రం అర్థం కాదు. అలా చేయడం కూడా తప్పు. పక్కనోళ్లను ఇబ్బందిపెట్టే బదులు.. ఆ సమయాన్ని మన ఎదుగుదల కోసం ఉపయోగించుకోవడం.. ఆ డబ్బుతో ప్రశాంతంగా ఇష్టమైన విహార యాత్రలకు వెళ్లడం చేయొచ్చు కదా" అని నాగచైతన్య అన్నారు. చందూ మొండేటి దర్శకత్వం వహించిన 'తండేల్' సినిమాలో సాయిపల్లవి కథానాయికగా నటించారు. శుక్రవారం ఇది ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. నాగచైతన్య, సాయి పల్లవి నటనకు ప్రేక్షకులు ఫిదా అవుతున్నారు.



Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656